ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

బుధవారము, జూలై 18, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VII నంబరు --3

శక సంవత్సరము - 1929, ఆషాఢం - 27

**WEDNESDAY, THE 18th JULY, 2007**

**12 L.A. XI S. VOL-- VII No. - 3**

**27 - Ashadh, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

---------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పదకొండవ సమావేశము : మూడవ రోజు)

**బుధవారము, జూలై 18, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. ప్రకటన

11వ శాసనసభ ప్యానల్ అధ్యక్షుల నామినేషన్ గురించి

2. సభా కార్యక్రమం (వాయిదా తీర్మానములను గురించి )

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. సంతాప తీర్మానములు

1. ముక్కామసీదు బాంబు పేలుడులో మరణించిన వారి మృతి పట్ల

2. 2007, జూన్ నెలలో సంభవించిన వరదలలో మరణించిన వారి మృతి పట్ల

3. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎం. రామచంద్ర రావు గారి మృతి పట్ల

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ తీర్మానము (కమిటీ మెంబర్ల నియామకము గురించి)

7. ప్రకటన( పిఎసి, పియుసి మరియు ఎస్టిమేట్స్ కమిటీలకు సభ్యుల ఎన్నిక గురించి )

8. సభా కార్యక్రమము( ఇడుపుల పాయలో ముఖ్యమంత్రి గారికి వున్న ఎసైన్డ్ భూములను గురించి )

9. లఘు చర్చ

ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై

-------

MR.SPEAKER: I have an announcement to make.

## ప్రకటన

## ప్యానల్ అధ్యక్షుల నామినేషన్ గురించి

I am to announce to the House that I have nominated the following Members to be on the panel of Chairmen for the 11th Session.

1. Sri Gurunath Reddy
2. Sri B. Veda Vyas
3. Smt.G. Kutuhalamma
4. Sri D. Narendra Kumar
5. Sri Nadendla Manohar
6. Sri A. Govinda Naik

## సభా కార్యక్రమము

## (వాయిదా తీర్మానముల గురించి)

I have received notices of Adjournment Motions today.

1. The Adjournment Motion given notice of by Sri Yanamala Ramakrishnudu Garu and others regarding measures to be taken to control the rising prices of essential commodities including vegetables is disallowed.

2. The Adjournment Motion given notice of by Dr.G.Vijaya Rama Rao Garu and others regarding payment of ex-gratia to the families who died due to electric shock is disallowed.

3. The other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding measures to be taken to control the rising prices of essential commodities is disallowed.

4. The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding measures to be taken to control the rising prices of essential commodities and to supply the essential commodities through the Civil Supplies Department to the common people is disallowed.

5. The other Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the involvement of five Andhra Pradesh police officers, including four IPS Officers, for assisting and providing logistical support to Gujarat police officers charged with abduction and killing of Sohrabuddin in fake encounter and the murder of his wife Kausarbi is disallowed .

6. The other Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding measures to be taken to control the rising prices of essential commodities is also disallowed .

7. The last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding taking up of Metpally Railway Line upto Nizamabad, during this year, via Metpally, Jagityal, Korutla and Kammaripalli is also disallowed.

ఎస్సెన్షియల్ కమాడిటీస్ పైన ఒక నిర్ణయం తీసుకున్నాము. ల్యాండ్స్, సచార్ కమిటీ తరువాత ~~ఈ~~ ఎస్సెన్షియల్ కమాడిటీస్ గురించి 344 క్రింద నోటీసు ఇవ్వండి. We will take it up.

(అంతరాయం )

డా. ఎన్. జనార్థన్ రెడ్డి (నాగర్‌కర్నూల్)ః 344 క్రింద ఇవ్వండి.

MR.SPEAKER: If the notice is there, it will be examined. Rule 344 has got a procedure. Under that procedure, we will take it up and when it will be taken up, I will discuss with you and post it. దీని మీద ఇష్యూ లేదు. మీరు 344లో కావాలని అన్నారు. Now, we will leave it here.

(అంతరాయం )

Please be seated now. విజయ రామారావుగారు ఎలక్ట్రిక్ షాక్ వల్ల చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి కన్‌సర్న్డ్ మినిస్టర్‌తో మాట్లాడి, you can meet me in my Chamber. We will find a way out. దానికి చర్చ కావాలంటే, you give me a notice. Owaisi Sahab even for you, the same thing. If you want discussion, please give me a notice under different rule. It will be examined for consideration.

SRI AKBARUDDIN OWAISI (Chandrayan Gutta): An enquiry should be conducted. A fresh enquiry should be conducted.

మిస్టర్ స్పీకర్ః నన్ను ఆఫీసులో కలిస్తే, I will talk to you and fix up the date. Vijaya Rama Rao Garu, as far as your issue is concerned, I will speak to the concerned Minister and we will sort it out. Owaisi Sahab, if you want a discussion, you give me notice under a diffe rent rule. It will be examined and it will be taken up in this House. Or if there is anything else, you can talk to the Hon'ble Minister for Home and you can sort it out. But if you want a discussion on that, if you want to make a mention of that, you have the other options. Kindly avail them. Either you can take it up in zero hour or you can give me a notice under Rule 344. Whenever your party turn comes, it will be considered. Now, kindly cooperate. We will take up the question hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు -వాగ్రూప సమాధానములు
## మంజీరా నాలుగవ దశ పథకం

ప్రశ్న నెం . 11(7994 )

సర్వశ్రీ/ శ్రీమతి వి. నరేందర్ రెడ్డి (మహబూబాబాద్), ఎస్. మారుతి (చొప్పదండి ), ఎ. ఉమా మాధవ రెడ్డి(భోన్‌గిర్), ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట ), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల)-

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. హైదరాబాదు నగరానికి సింగూరు నుండి త్రాగునీటిని సరఫరా చేయడం కోసం మంజీర 4వ దశ పథకాన్ని అదనంగా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, నిజాంసాగర్ ఆయకట్టుకు ఇది బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా వున్నందున నిజాంసాగర్ ఆయకట్టు దారులతో పాటు సింగూరు ఆయకట్టు దారుల శ్రేయస్సు పరిరక్షణకు ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి?

**మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖామాత్యులు(శ్రీ కోనేరు రంగారావు ):**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చెల్)ః స్పీకర్ సర్, హైదరాబాదు సిటీకి త్రాగునీటి అవసరాల కోసం అదనంగా ఇంకొక పైపులైను వేయాలని ప్రతిపాదన మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు వచ్చింది. తమరు కూడా నిజామాబాదు వాస్తవ్యులే, ఆ ప్రతిపాదన తీసుకొని ఉంటే ఎట్టి పరిస్థితులలో ఆ ప్రాంతంలో నిజాంసాగర్ ఆయకట్టు అంతా పోతుంది. మెదక్ జిల్లాలో ఉన్న ఆయకట్టు కూడా పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. కృష్ణా వాటర్‌ను హైదరాబాదుకు సిటీకి తేవాలని కృష్ణా వాటర్ పనులు చేపట్టడం జరిగింది.

(అంతరాయం )

కృష్ణా రెండు దశల పనులు మాత్రమే అయ్యాయి. మంత్రిగారు సింగూరు నుండి ఇంకొక పైపులైను తెచ్చే ప్రతిపాదన లేదని అంటున్నారు. కాని దానిని పక్కకు పెట్టారా? లేక ఇంకెప్పుడైనా తీసుకుంటారా? కృష్ణా మూడవ ఫేజ్ వర్క్ ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు? సింగూరు నీటిని మెదక్ జిల్లాకు ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, నిజాం సాగర్ ఆయకట్టు నుండి కాని, రిజర్వాయర్ నుండి కాని సింగూరు, మంజూరు ఆయకట్టు, రిజర్వాయర్ల నుండి ఇప్పుడు తీసుకుంటున్న నీటికంటే ఇంకొక బొట్టు నీరు తేవడానికి అవకాశం లేదు. అక్కడి నుండి ఈ మహా నగరానికి మంచినీటి కొరత తీర్చడానికి ఈ ప్రభుత్వానికి ఇంతకంటే లేదు. ఈ వాటర్ తేవడానికి కృష్ణా, గోదావరి నుండి కన్‌సల్టెంట్సును వేయడం జరిగింది. వారి రిపోర్టు రాగానే తప్పకుండా వాటి నుండి తేవడానికి ఆలోచన చేస్తాము. సింగూరు, నిజాంసాగరు, మంజీర ప్రాజెక్టుల నుండి నీళ్లు తేవాలని ఉద్దేశ్యము లేదు. ఇప్పుడు వేసిన పైపు లైను నుండి ఇంకొక బొట్టు రావడానికి లేదు.

శ్రీమతి యం . పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట)ః గౌరవ మంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మెదక్ జిల్లాకు పాదయాత్రకు వచ్చినప్పుడు కృష్ణా వాటర్‌ను హైదరాబాదుకు మంచినీటి కోసం తెస్తామని, సింగూరును మెదక్ జిల్లాకు వదలి పెడతామని మెదక్ జిల్లాకు వచ్చిన ప్రతిసారీ చెప్పడం జరిగింది. గణపవరం ఆయకట్టు 40వేలు స్థిరీకరించినప్పటికి కనీసం పది వేల ఎకరాలకు కూడా నీరు పారని పరిస్థితి ఉంది. హైదరాబాదుకు అఫీషియల్‌గా 4 టిఎమ్‌సిలు, అనఫీషియల్‌గా 4 టిఎమ్‌సిలు వస్తున్నాయి. సింగూరు రిజర్వాయర్ నుండి నీటిని తరలించే నిమిత్తం కొంత నీరు రిజర్వ్ చేసి పెట్టవలసి ఉంది. అందువల్ల నిజాంసాగర్, గణపవరానికి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోతున్నాము.
ఉ.8.40

అధ్యక్షా, అది ఒక్కటి. మాకు ఎందుకంటే సింగూరు జలాలను మెదక్ జిల్లాకు ఒక కటాఫ్ డేట్ పెట్టి, ఆ డేటుకి ఎంతలోపల వదిలిపెడతారు అది ఒకటి. అదే విధంగా ఇప్పుడు సింగూరుకు రెండు టియంసి.,ల నీళ్లకు సంబంధించి కెసిఆర్ గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు కలసి అక్కడ దిగ్విజయ్ సింగ్ గారి సమక్షములో ఢిల్లీలో మాట్లాడినప్పుడు రెండు టియంసి.,ల నీటిని మెదక్ జిల్లాకు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ జీవో విడుదలై వన్ ఇయర్ అవుతుంది. దానికి మనీ రిలీజ్ చేశాము, టెండర్లు అయిపోతున్నాయని అంటున్నారు. ఇంతవరకూ కనీసం ఒక్క ఎకరాకు కూడా అలైన్‌మెంట్ చేసుకోలేదు. ఒక్క కిలోమీటరు కాలువ కూడా తవ్వలేదు. అంటే వన్ ఇయర్ అయినప్పటికీ ఇంతవరకూ ల్యాండ్ ఎక్విజిషన్ చేసుకోలేదు. ఒక్క కిలోమీటరు కాలువ కూడా తవ్వలేదు. అదే విధంగా ఈ సింగూరు కట్టినప్పుడు ఏదైతే ముంపుకు గురైన అర్హై గ్రామాల ప్రజలు వున్నారో, వారికి ఇంతవరకూ కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. ఇవన్నీ గుర్తించకుండా, ఏమీ చేయకుండానే ముఖ్యమంత్రి గారు వాటిని పట్టించుకోకుండానే మెదక్ జిల్లాను వెనుకబడేస్తున్నారు.

MR. SPEAKER : Looking into the larger aspect of the question Madam, you have to limit it.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి ః అధ్యక్షా, కృష్ణా వాటర్‌ను హైదరాబాద్‌కు తరలించారు. ఫేజ్-వైజ్ వస్తుంది. ఆ ఫేజ్-వైజ్ వచ్చినంతమట్టుకైనా సింగూరు నీళ్లను మెదక్ జిల్లాకు వదిలిపెట్టవచ్చుకదా? ఒక ఫేజ్‌లో వచ్చింది, మరొక ఫేజ్‌లో తెస్తామని అంటున్నారు. మరి అట్లాంటప్పుడు సింగూరు నీళ్లను మెదక్ జిల్లాకే వదిలివేయండి. అదే విధంగా కాంపెన్‌సేషన్ కూడా అధ్యక్షా.

MR. SPEAKER: For compensation, he is not the concerned Minister. He is the Minister for Municipal Administration. మినిష్టరు గారు చెబుతారు.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించినటువంటి సమాచారం కాదిది. వారికి ఆ విధమైన సమాచారం రావాలనుకుంటే ఇరిగేషన్ మంత్రిగారు వున్నారు. భారీ, మధ్యతరగతి ఇరిగేషన్ మంత్రిగారు వున్నారు. వారికి ఆ ప్రశ్న పంపించినట్లయితే ఆ గౌరవ సభ్యులకు సమగ్రమైన సమాచారాన్ని అందిస్తాము.

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషం. నేను చెప్పే సూచన కూడా మీరు వినండి. ఈ క్వొశ్చన్‌లో Phase IV, Supply of drinking water to Hyderabad City, అని వుంది. దానిలో compensation and other aspectsను కవర్ చేస్తే అది ఈ మినిష్టరు గారి సబ్జెక్ట్ కాదు. You will be only wasting time.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, సింగూరు నుండి ఫర్‌దర్‌గా ఎటువంటి డ్రాయల్స్ వుండవని మినిష్టరు గారు చెబుతున్నారు. మేము అక్కడి నుండి ఫర్‌దర్‌గా తేదలచుకోలేదు అని చెప్పారు. సంతోషం అధ్యక్షా. అయితే సింగూరు ప్రాజెక్టు మొదలుపెట్టినప్పటి నుండి ఎవరు ప్రభుత్వంలో వున్నా కృష్ణా వాటర్ రాగానే ఖచ్చితంగా సింగూరును గణపురం ఆయకట్టుకు, నిజాంసాగర్‌కు ఇవ్వడం జరుగుతుందనే విషయం చెబుతూ మొదటి నుండీ చెబుతూ వచ్చాము. ఈ రోజు ఫేజ్-2 కూడా స్టార్ట్ అయింది. ఆనాడు ఫోర్త్ లైన్ వేయాలని అనుకున్నప్పుడు, కృష్ణా వాటర్ తీసుకురావడానికి అప్పటి క్యాబినెట్ సబ్ కమిటీకి నేనే అధ్యక్షుడిగా వున్నాను. వన్ ఇయర్ లోపల కృష్ణా వాటర్‌ను హైదరాబాద్ సిటీకి అప్పుడు తీసుకువచ్చాము. సెకండ్ ఫేజ్ స్టార్ట్ అయింది. థర్డ్ ఫేజ్ ఒకవేళ కాస్ట్ బెనిఫిట్స్ రేషియో కూడా చూసినట్లయితే గోదావరి కంటే కృష్ణా వాటర్‌ను హైదరాబాద్ సిటీకి తీసుకురావడం చాలా తక్కువ ధరలో వస్తుంది comparitively with Godavari water. కాబట్టి ఫేజ్-3 వర్క్స్ కూడా చేపట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఫేజ్-3ని కూడా మీరు చేపట్టాలి. హైదరాబాద్ సిటీకి త్రాగడానికి కృష్ణా వాటర్‌ను తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి? కనుక ఖచ్చితంగా అది చేపట్టాలి. గోదావరి పైన ఇప్పటి వరకూ ఎటువంటి స్పష్టత లేదు. అధ్యక్షా, మూడు సార్లు మూడు ప్రకటనలు చేశారు. ఒకసారి ఎల్లంపల్లి అన్నారు. ఎల్లంపల్లిని అసలు పురిట్లోనే చంపే ప్రయత్నం చేశారు. ఎల్లంపల్లి అసలు స్టార్ట్ కాలేదు. ఇప్పుడు సింగూరు కథ ఏదైతే వుందో సేమ్ కథ ఎల్లంపల్లి విషయంలో కూడా జరగబోతుంది రేపు. సింగూరులో ఈ యొక్క హైదరాబాద్ వాటర్ పేరు పైన డెడ్ స్టోరేజ్‌లో అది అంతా నిల్వ చేయవలసిన అవసరం వుంది. సిమిలర్ అప్లికేషన్‌లో రేపు ఎల్లంపల్లిలో నీళ్లు తీసుకువస్తే సేమ్ థింగ్ ఎల్లంపల్లికి కూడా అదే పద్ధతిలో వాళ్లు అక్కడ పెడతారు. అది కూడా ఇరవై టియంసి.,ల కెపాసిటీ వుంది అక్కడ. కనుక దానిని మేము గట్టిగా అపోజ్ చేశాము. మేము ముఖ్యమంత్రి గారికి లెటర్ కూడా రాశాము. తరువాత ఎల్లంపల్లి వద్దు, ప్రాణహిత నుండి నీళ్లు తీసుకువస్తామన్నట్లుగా ప్రకటన చేశారు. సరే, ఆ ప్రాణహిత ప్రాజెక్టు ఎంతవరకు వచ్చిందో అది సమయం వచ్చినప్పుడు మాట్లాడతాను. కాని ఇప్పుడు థర్డ్ ఫేజ్ కంపారిటివ్‌లీ మీరు ఇప్పుడు గోదావరి నుండి మూడు వందల కిలో మీటర్లు తెచ్చేకంటే ఈవెన్ ఇదే మనకు థర్డ్ ఫేజ్ లోపట ల్యాండ్ ఎక్విజిషన్ సమస్య లేదు ఇక్కడ. అదే విధంగా కాస్ట్ కూడా చూసినట్లయితే కంపారిటివ్‌లీ చాలా తక్కువ కాస్ట్‌లో వస్తుంది. కనుక హైదరాబాద్ సిటీకి తక్కువ ధరలో నీళ్లు రావడానికి అవకాశం వున్నటువంటి థర్డ్ ఫేజ్ ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు. అదే విధంగా సింగూరు వాటర్‌ను మెదక్ జిల్లాకు ఎప్పటిలో డెడ్ లైన్ పెట్టి, ఎప్పటిలోగా నీరు వదిలేస్తారనే విషయాన్ని తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, థర్డ్ ఫేజ్ ఎక్కడి నుండి తేవాలనే విషయాన్ని నేను ఇందాక మనవి చేశాను. Consultantsను నిర్ణయించడం జరిగింది. వారి రిపోర్టు రాగానే ఏ ప్రాంతం నుంచి అయితే

శాశ్వితంగా నీటికొరత లేకుండా ఎక్కడి నుండి నీటిని హైదరాబాద్ మహా నగరానికి తీసుకువస్తే బాగుంటుందనేది నిర్ణయించి తప్పకుండా చర్య తీసుకుంటాము. అందుచేత దాని గురించి ఇంకా రిపోర్టు రావలసి వుంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ప్రాణహిత నుండి తేవాలా, లేకపోతే కృష్ణా నుండి తేవాలా ఇవన్నీ కూడా నిర్ణయం చేశాము. ఈ మహా నగరానికి 24 గంటలూ మంచినీళ్లు సరఫరా చేయాలనేటటువంటి ఆలోచన గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి వుంది. దాని కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. గౌరవసభ్యులందరితోబాటు మాకు కూడా ఆ విధమైనటువంటి ఆత్రుత వుంది. నేను వారికి మనవి చేస్తున్నాన ు. ఎప్పుడైతే ఈ మహా నగరానికి సఫీషియంట్‌గా మంచినీరు వస్తుందో, ఇప్పుడు మేము ఎక్కడి నుండి అయితే నీళ్లు తెస్తున్నామో అది అవసరం లేనప్పుడు ఆ నీటిని తప్పకుండా వదలడానికి ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి అభ్యంతరమూ వుండదని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : One one supplementary. Be very specific. No speeches.

جناب سید احمد پاشاہ قادری۔ اس سلسلہ میں میرا ایک مختصر سا سوال ہے۔ کرشنا کے تھرڈ فیز کا اعلان کیا جا چکا ہے۔ وہ لائن کب شروع ہوگی۔ اس کا کب آغاز ہوگا؟ ہوگا یا نہیں؟ اگر نہیں ہوگا تو کیا وجوہات ہیں؟ ہونے والا ہے تو کب ہوگا؟ کیونکہ حیدرآباد میں پانی کی قلت سے ہر شخص واقف ہے۔ تھرڈ فیز کے آغاز میں کیا رکاوٹ ہے؟ کس وجہ سے دیر ہو رہی ہے؟ کب آغاز ہوگا؟

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్) : సర్, నేను ఒక్కటే క్లియర్‌గా అడుగుతాను. థర్డ్ ఫేజ్ కృష్ణాకు సంబంధించి ఆల్‌రెడీ ఎక్స్‌పర్ట్ రిపోర్టుకు సంబంధించినటువంటి సర్వే, ల్యాండ్ ఎక్విజిషన్ అంతా అయిందా, కాలేదా? అవి అయినప్పుడు మరొక రిపోర్టు అవసరమా? మీరు గోదావరి నుండి నీళ్లు తెప్పించడానికి రిపోర్టు తెప్పించండి. దానిని తీసుకురండి. భవిష్యత్తులో మాకు ఏమీ అభ్యంతరము లేదు. ఇమ్మీడియట్‌గా మీరు హైదరాబాద్‌లో 24 గంటలూ వాటర్ ఇస్తామని అంటున్నారు. పదే,పదే ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఇవ్వాలనిఅనుకున్నప్పుడు వెంటనే ఈ రోజు థర్డ్ ఫేజ్‌కి సంబంధించి కృష్ణా వాటర్ హైదరాబాద్‌కు తీసుకురావడం కోసం సర్వే అయింది. ల్యాండ్ ఎక్విజిషన్ అయింది. ఏ రకమైనటువంటి ఎక్స్‌పెండీచర్ లేదు. తక్కువ ఖర్చుతో హైదరాబాద్ నగరానికి కృష్ణా నుండి మంచి నీరు తీసుకురావడానికి అవకాశం వుంది. శాశ్వితంగా పరిష్కారం చేస్తామని మీరంటే ఆ లోపల పుణ్యకాలం అయిపోతుంది. ఆ రిపోర్టు వచ్చేలోపల ఆ పుణ్యకాలం అయిపోతుంది.

MR. SPEAKER : The question primarily pertains to IV Phase of Manjira.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్) : అధ్యక్షా, సబ్జెక్ట్ మాత్రమే మాట్లాడతాను. మంత్రిగారు చెప్పినటువంటి సమాధానం విన్నాను. మా ఆందోళన ఏమంటే సర్ సింగూరు మెదక్ జిల్లాకు ఉపయోగపడకుండా పోయింది. దాని కింద అసలు ఇరిగేటెడ్ ఏరియా లేదు. మంత్రి గారు ఇరిగేటెడ్ ఏరియా క్రింద అయితే చెప్పినట్లుగా లేదు కాని క్వొశ్చన్‌లో వచ్చింది. ఒకటి ఏమిటంటే నల్లగొండలో అక్కంపల్లి రిజర్వాయర్ కూడా మరొక సింగూరు కాబోతుంది. ఇప్పటిదాకా అక్కంపల్లి రిజర్వాయర్ నుండి నల్లగొండ జిల్లాకు సాగునీరు, త్రాగునీరు కోసం ఉద్దేశిస్తే హైదరాబాద్‌కు దానిలో కొంత మేరకు మాత్రమే వుంటే మొత్తం

హైదరాబాద్‌కే వాడి, నల్లగొండ జిల్లాను ఎడారి చేస్తున్నారు. నీళ్లు త్రాగడానికి ఇవ్వడం లేదు. ఎందుకంటే మేము అడిగేది ఏమిటంటే ఎక్కడి నుండి ఇస్తారు మీరు. భాగ్య నగరం మహా నగరం. అది మనందరిదీ. దాని కోసం మీరు చేసే కాంకరెంట్ ప్రతిపాదన ఏమిటి? గోదావరి వాటర్‌ను ఎట్లా తెస్తారు? కృష్ణా వాటర్‌కు వున్నటువంటి, ఇంతకు ముందు వున్నటువంటి దానిని ఏమి చేస్తున్నారు? దానికి వున్నటువంటి యుటిలిటీ కెపాసిటీ వుందా? వుంటే ఈ వివరాలు చెప్పవలసిందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్)ః అధ్యక్షా, కృష్ణా వాటర్ థర్డ్ ఫేజ్ తేవాలని గత ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. మరలా దాని మీద కమిటీ ఎందుకు వేయవలసి వచ్చిందని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే కృష్ణా వాటర్ థర్డ్ ఫేజ్ కూడా వస్తుందని ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు.
ఉ.8.50

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్ కంటోన్మెంట్) ః అధ్యక్షా, హైదరాబాద్ సిటీలో ఇప్పుడు కూడా చాలా ప్రాంతాలలో 4,5 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే ప్రాంతాలు వున్నాయి. 5 రోజులకు నీళ్లు వచ్చే ప్రాంతాలు వున్నాయి. కావాలంటే చూపిస్తాము మినిష్టరు గారికి. రెండు గంటలు ఇస్తే చాలా సంతోషం. 24 గంటలూ ఇస్తామనేది చాలా హాస్యాస్పదం. ఆ థర్డ్ ఫేజ్‌ది కరెక్ట్ లేదు. ఇంకా ఎక్స్‌పర్ట్ కమిటీ అంటున్నారు. గోదావరి, కృష్ణా నదీ జలాలను జాప్యం చేసిన తరువాత 24 గంటలూ ఎక్కడ వస్తుంది? ఇప్పుడు కూడా 4,5 రోజులు రాని ప్రాంతాలను నేను చూపిస్తానని చెప్పి మంత్రిగారికి చెబుతున్నాను. ఎట్లా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః అధ్యక్షా, మంత్రి గారిని వారి ఆఫీసర్లు తప్పుదారి పట్టిస్తున్నారు. సభను తప్పుదారి పట్టిస్తున్నారు. Already there is a complete project report. జైపాల్ రెడ్డి గారు, నేను ఒక ఫంక్షన్‌లో కలిసినప్పుడు అడిగితే మేము ఏమి చెయ్యాలయ్యా, మేము డబ్బులు ఇవ్వడానికి సిద్ధముగా వున్నాము. మీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం కన్‌సెంట్ ఇవ్వడం లేదు ఆ థర్డ్ ఫేజ్‌కి. ప్రాజెక్టు రిపోర్టు ఇమ్మిడియట్‌గా వాళ్లు పంపిస్తే we are ready to give the amount to the State Government అని చెప్పి జైపాల్ రెడ్డి గారు స్వతహాగా చెప్పారు సర్. థర్డ్ ఫేజ్ ఏమయింది అని వాళ్లను అడిగాము సార్. నీళ్లు పంపించుకుంటే రెడీగా వుంది ఇప్పుడు. ఈవెన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా డబ్బు సాయం చేయడానికి వాళ్లు సిద్ధముగా వున్నారు. థర్డ్ ఫేజ్ ఇమ్మిడియట్‌గా స్టార్ట్ చేయడానికి అవకాశం వుంది. మళ్లీ దానిని ఏదో ఒక రకంగా పక్కదారి పట్టించి, దీనిని పోస్ట్‌పోన్ చేయడం అంటే ఇదంతా పోతిరెడ్డిపాడు కోసం జరుగుతున్న వ్యవహారం సార్ ఇది అంతా. రేపు హైదరాబాద్ సిటీకి ప్రాబ్లమ్స్ వస్తాయి. డ్రింకింగ్ వాటర్ లింక్-అప్ అయితే ప్రాబ్లం వస్తుందని చెప్పి ప్రభుత్వం కావాలని థర్డ్ ఫేజ్‌లో డ్రాప్ చేస్తున్నారు. థర్డ్ ఫేజ్‌కి అచ్చటి నుండే తీసుకోవాలి. ఆల్‌రెడీ అక్కడ ప్రాజెక్టు రిపోర్టు వుంది. కనుక దాని ప్రకారంగా ఇమ్మిడియట్‌గా థర్డ్ ఫేజ్ తీసుకోవాలి. గోదావరి, ప్రాణహిత వచ్చేసరికి దానికి it takes lot of time. వాటర్ ఇక్కడిదాకా రావాలంటే చాలా కాస్ట్లీ. కనుక ఇమ్మిడియట్‌గా టేకప్ చేయాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, the reason for everybody demanding for 3rd phase of Krishna water to be brought to Hyderabad city is, the present requirement of water is 270 M.G.D. The Hyderabad city is supplied water from Singur, Manjeera, Himayatsagar, Osmansagar, Krishna Phase I, and Phase II. In spite of supply of water from all these places, the total water which is being supplied is 230 M.G.D. having a shortfall of 40 M.G.D. After the emergence of greater Hyderabad, the total requirement of water for greater Hyderabad is 300 M.G.D. In spite of bringing in 3rd phase Krishna Water, Singur, Manjeera, Himayatsagar, Osmansagar, we are going to

have shortfall. Inspite of getting 3rd phase Krishna water, Godavari water is a must. The Government is not clear They are only saying that consultants were appointed. What is the need for appointing Consultants when already we have the project approved by the previous Government and why the Government is hesitating to bring 3rd phase Krishna water? Why do not the Government come clearly and explain us the reason for not bringing Krishna water? I want a specific answer. Are you bringing the Krishna Water or not? Do not deviate and say that we are appointing consultants. We do not need any consultants because reports are there, the projects are there, estimates are there. The Central Government through JNURM has agreed to release the money. The consent has to be given by the State Government. Why is the Government not giving consent for 3rd phase Krishna water?

మిస్టర్ స్పీకర్ ః మినిష్టరు గారూ, ఈ ప్రశ్న చాలా లార్జర్. If you have information you can pass it on. మంజీరాతో స్టార్ట్ అయ్యి గోదావరి, కృష్ణా అన్నీ వచ్చేశాయి. This is the Question Hour.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే మొన్న కృష్ణా వాటర్ మూడో దశను గత ప్రభుత్వమే చేయాలని నిర్ణయించిన విషయం మాత్రం నాకు మాత్రం తెలియదు. అయితే ఫస్ట్ దశ మేము వచ్చిన తరువాత మాత్రమే పూర్తయింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మాత్రమే దానిని స్పీడ్‌గా పూర్తి చేయడం జరిగింది. రెండో దశ మేము వచ్చిన తరువాత మాత్రమే చాలా తొందరగా పూర్తి చేయడం జరిగింది. తరువాత మూడో దశలో మంజీరా వాటర్ తేవాలని పెద్దలు అంటున్నారు. దానికి ల్యాండ్ ఎక్విజిషన్ జరగాలి. ఇప్పుడు రెండుసార్లు ల్యాండ్ ఎక్విజిషన్ చేశాము. మరలా మూడో దశలో కూడా మొత్తం రోడ్లు వెడల్పు చేశాము. కృష్ణా నుండి వాటర్ తేవడానికి రోడ్లు వెడల్పు చేయాలి. ల్యాండ్ ఎక్విజిషన్ చేయాలి. అనేకమైనటువంటి సమస్యలు రాష్ట్రంలో ఉత్పన్నం అవుతున్నాయి. అది కూడా కృష్ణా మూడో దశ వాటర్ తెచ్చినా ఈ మహా నగరానికి శాశ్వితంగా మంచినీటి సమస్య తొలగదు. అందుచేత గౌరవ ముఖ్యమంత్రి గారు దీనికి శాశ్వితంగా పరిష్కారం కావాలంటే మనం గోదావరి నుండి తెస్తే మంచిగా వుంటుందా, లేకపోతే కృష్ణా నుండి తెస్తేనే బాగా వుంటుందా అనే ఆలోచన చేస్తూ ఒక కమిటీని నిర్ణయించడం జరిగింది. కమిటీ రిపోర్టు చాలా తొందరగా వస్తుంది. అందుచేత కొంతమంది వారి అభిప్రాయాలు చెప్పారు. మన ఒవైసీ గారు చెప్పినట్లుగా శాశ్వితంగా పరిష్కారం కావాలంటే గోదావరి నుండి నీటిని తేగలిగితేనే మనకు ఇక్కడ పుష్కలంగా, ఈ మహా నగరానికి పెరుగుతున్న పరిస్థితులకు అనుకూలంగా మనం మంచినీళ్లు ఇవ్వడానికి అవకాశం వుంటుందనే అభిప్రాయం నాలాంటి వాళ్లకు కూడా వుంది. నిధుల విషయం చెప్పారు. నిధులు తప్పకుండా తెస్తాము. ఏజెన్సీల నుండి గాని ఇది డిసైడ్ అయిన తరువాత తప్పకుండా నిధులు తేవడానికి ఏ విధమైన కొరత లేదు. తప్పకుండా తెస్తాము. మూడో దశను కూడా మేము ప్రారంభిస్తామనే విషయాన్ని నేను తమరందరికీ మనవి చేస్తున్నాను. పెద్దలు, శాసన సభ్యులు ఆయకట్టు విషయాలు అడిగారు. ఆయకట్టు గురించి నర్సింహయ్య గారు అడిగారు. ఆయకట్టు సాగు, ఇరిగేషన్ ఇవన్నీ ఆయనకు తెలియంది కాదు. బహుశా ఈ సభలో నాకంటే సీనియర్, ఇంకొక సభలో నేను సీనియర్‌ని కావచ్చు గాని. అవన్నీ ఇరిగేషన్ మంత్రిగారిని అడగండి, ఆ విషయాలన్నీ చెబుతారు. కాని మూడో దశ తప్పకుండా తేవాలి. తెచ్చేటటువంటి వాటర్ సఫీషియంట్‌గా ఈ మహా నగరానికి సరిపోయేటట్లుగా వుండాలని, మళ్లీ మళ్లీ ఆలోచించకుండా అనేటటువంటి ఒక దృఢమైన ఆలోచన ముఖ్యమంత్రి గారికి వుంది. తొందరలోనే దానిని మెటీరియలైజ్ చేస్తామని చెప్పి గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No.12 (8020)

(Interruptions)

That is enough. Have you read the question. The question relates to 4th phase Manjeera. We will leave it here. If you want elaborate discussion, there are options available, kindly avail. Question Hour cannot be converted into a full-fledged discussion. The Question relates to the 4th phase of Manjeera

(Interruptions)

We will leave it here. We will take it up in a different form, not in the Question Hour

(Interruptions)

We will leave it now. Kindly understand the limitation of the Question Hour. We went much beyond the scope of Question Hour. మీరు ఇంకా చర్చ జరపాలంటే we will take up in some other form but please do not convert this into a discussion.

( interruptions)

డా. జి. విజయరామారావు (ఘన్‌పూర్)ః మంత్రిగారి సమాధానంలో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఇంకా చర్చ జరపాలంటే you come in a different form. విజయరామారావు గారూ, మీకు చెప్పాను కదా. నేను అందుకే మాట్లాడాను. పర్టిక్యులర్‌గా ఏ ప్రశ్న వుందో, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న స్పెసిఫిక్‌గా వుంది. ఆ స్పెసిఫిక్ సమాధానం ఇస్తూ లార్జర్ యాస్పెక్ట్‌లో వెళ్లారు. మళ్లీ ఇదంతా అయితే it will be endless. ఒక ప్రశ్నతో పూర్తి అయిపోతుంది. Kindly understand the limitations of the Question Hour. It has been adequately addressed. If there are apprehensions regarding Krishna and Godavari, you can come under different form. Now we will leave it here.

Question No. 12(8020) has been postponed at the request of the Member.

ఉ. 9.00

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సార్, మినిస్టర్ గారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. మూడు ఫేజులు ద్వారా కృష్ణా వాటర్ తీసుకురావాలని చెప్పి కృష్ణా వాటర్ ప్రాజెక్ట్ మొదలు పెట్టిన రోజే నిర్ణయించారు. ఇవ్వాళ కొత్తగా అప్పటికప్పుడు అనుకున్నది కాదు. మూడు ఫేజులలో కృష్ణా వాటర్‌ను హైదరాబాదుకు తీసుకురావాలని చెప్పి స్పష్టంగా ఉంటే మంత్రి గారేమో మాకు తెలియదని మాట్లాడడం చాలా బాధ్యాతారాహిత్యం, పూర్తిగా తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారు. మూడవ ఫేజ్ కోసం ప్రాజెక్ట్ నీళ్ల దగ్గర ఉంది. మూడవ ఫేజ్‌కు కేంద్రప్రభుత్వం కూడా నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నది. మూడవ ఫేజ్ నీళ్లు తీసుకొస్తే తప్ప హైదరాబాద్‌కు సంబంధించిన నీటి సమస్య తీరదు. మూడవ ఫేజ్ నీళ్లు తీసుకొస్తే గాని సింగూర్ జలాలు మెదక్, నిజామాబాద్ జిల్లాలకు వదిలే అవకాశం లేదు. ఇవన్నీ ప్రభుత్వం పక్కకు పెట్టి, ఎంత చెప్పినా వినకుండా మొండి వైఖరితో మోసపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఖచ్చితంగా ఇది పోతిరెడ్డిపాడుతో లింక్ అయిన సమను. రేపు పోతిరెడ్డిపాడు మూలంగా సాగర్‌లో నీళ్లు తక్కువైన రోజు పెద్ద గొడవ అవుతుందని, దీనిని ఏదో రకంగా గోదావరి వైపు మళ్లించి, థర్డ్ ఫేజ్ చేపట్టకూడదని కుట్రపూరితమైన ఆలోచన తప్ప మరొకటి కాదు. దీనికి మేము ఎంత చెప్పినా వినకుండా ప్రభుత్వం మొండి వైఖరితో, బాధతారాహిత్యంగా ఉన్నందుకు మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : I don't want to force you to protest.

డా.జి. విజయరామారావు: సార్, మంత్రి గారి సమాధానంలో పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలున్నాయి. పరస్పర విరుద్ధమైన జవాబులు వచ్చాయి. అందుకే ఇన్ని అనుమానాలు వస్తున్నాయి. మూడవ ఫేజ్ కంప్లీట్ చేసినా హైదరాబాదుకు నీళ్లు సరిపోవు కాబట్టి గోదావరి నది పైన ఆధారపడవలసిన అవసరం ఉందని, గోదావరి నీళ్లు తీసుకురావాలని అంటున్నారు. ఇక్కడ ఒక అంశాన్ని గుర్తించాలి. ముఖ్యమంత్రి గారు, భారీ నీటిపారుదల శాఖమంత్రి గారు అనేక సందర్భాలలో చెప్పారు. కృష్ణా నదిలో వెయ్యి టి.యం.సిల వరద నీరు ఉండడం వల్ల ఆ నీరు సముద్రానికి ....

MR. SPEAKER : Please complete now. మీరు మాట్లాడండి. What is this? Where are we heading? ఈ హౌస్ నడవాలి. You want to deviate, you want to protest and then you want to convert it into a debate

డా.జి. విజయరామా రావు: కృష్ణా నదిలో వెయ్యి టి.యం.సిల నీళ్లు లభ్యం అవుతున్న సందర్భంగా హైదరాబాదు నగరానికి మూడవ ఫేజ్ ద్వారా నీటిని అందించడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? కృష్ణా నదిలో వెయ్యి టి.యం.సిల వరద నీరు ఉందని నిర్ధారించారు. అనేక సందర్భాలలో ప్రభుత్వం చెప్పింది. హైదరాబాద్ నగరం .

MR. SPEAKER : I want to enlighten all the Members, ఇప్పుడు ఇది క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్ వన్ అవర్ ఉంటుంది. వన్ అవర్‌లో పది ప్రశ్నలకు సమాధానం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అరగంట అయ్యింది. ఈ ప్రశ్న పై ఉప ప్రశ్నలు వేసిన సందర్భంగా మీరు కొంచెం డీవియేట్ అయ్యారు. By going by the spirit of the question, it was allowed. The Minister apart from Manjeera, he has dwelt on other 2 rivers, going by the need. You are not satisfied with the reply. You are entitled for the protest. ప్రొటెస్ట్‌కి వచ్చినప్పుడు you have to be very specific. ప్రొటెస్ట్ పేరుతో if you want to go on like this, it does not serve the purpose.

డా.జి. విజయరామా రావు: ప్రొటెస్ట్‌కు కారణం చెప్పొద్దా నేను. కారణం లేకుండానే ప్రొటెస్ట్ చెయ్యాలా నేను?

MR. SPEAKER: Why are you protesting? because you have raised certain supplementaries. మీరు వినండి. It cannot be exploited like this. It is not right. మీరు నాలుగు సప్లిమెంటరీస్ అడిగారు. దానికి మినిస్టర్ గారు సమాధానం చెప్పారు. You are saying that you are not satisfied with the reply hence, you are registering your protest అటువంటి సమయంలో, the protest should be very specific. You cannot cover the whole thing again and say I am protesting. I am only trying to advise you.

డా.జి. విజయరామా రావు: అధ్యక్షా, కృష్ణా నదిలో వెయ్యి టి.యం.సిల వరద నీరు సముద్రం పాలవుతుందని ప్రభుత్వం అనేక సందర్భాలలో నిర్ధారించింది. జంటనగరాల పరిసరా ప్రాంతాలు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్నందున, కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్న అంశాన్ని సమర్థించారు. ప్రభుత్వం గోదావరి జలాలను హైదరాబాదుకు తరలించి మంచి నీరు తాగిస్తామని నమ్మించారు. కృష్ణా జలాలను

తెలంగాణా ప్రాంతానికి అందించకుండా తరలించుకుపోవడం అనేది మోసం, దగా, కుట్ర తప్ప ఇంకొకటి కాదు. ప్రభుత్వ నిర్ణయానికి మేము తీవ్రంగా నిరసిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. పోనీ, ఉన్నదీ లేనిదీ చెప్పలేదు. హైదరాబాదు పోయి సైబరాబాదు, సైబరాబాదు పోయి గ్రేటర్ హైదరాబాదు వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ అయిన తరువాత కూడా ఇంకా 35 శాతం వాటర్ స్కేర్‌సిటీ ఉంది. ప్రభుత్వం చాలా ఆలస్యం చేస్తుంది. దీనిని ఆలస్యం చెయ్యడం వల్ల హైదరాబాద్ ప్రజలు మంచినీళ్లకు ఇబ్బంది పడుతున్నారు. పేదల బస్తీలకు రోజు విడిచి రోజు నీళ్లు వస్తాయి. అది కూడా కొద్ది సేపు మాత్రమే వస్తుంది. ప్రభుత్వం రకరకాల మాటలతో ఆలస్యం చెయ్యడాన్ని మేము నిరసిస్తూ ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, కృష్ణా ట్రిబునల్ ద్వారా జంట నగరాల ప్రజలకు డ్రింకింగ్ వాటర్ కోసం వాటర్ అలాట్‌మెంట్ అయ్యింది. డి.ఆర్.సి మీటింగ్‌లో కాని సిటీకి సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఇంక్లూడింగ్ కాంగ్రెస్ పార్టీ, ఎక్స్‌పర్ట్స్ అందరూ కూడా కృష్ణా వాటర్‌ను తీసుకరావాలని అన్నారు. కావాలంటే గోదావరి వాటర్‌ను కూడా తీసుకొచ్చినా మాకు అభ్యంతరం లేదు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాలు ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్నారు. కృష్ణా వాటర్ తీసుకొచ్చే దారిలో ఏ ఏ గ్రామాలున్నాయో అన్ని గ్రామాలకు కృష్ణా వాటర్ పంపిణీ చెయ్యాలి. గోదావరి నీళ్లు తెచ్చినా ఆ నీరు వృధా అవ్వదు. థర్డ్ ఫేజ్ వాటర్ గురించి మొన్నటి దాకా పరిశీలిస్తామని చెప్పారు. ఈరోజు మంత్రి గారు మా దగ్గర రిపోర్ట్ లేదు, ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసాము అని చెబుతున్నారు. ఇది హైదరాబాద్ ప్రజల జీవన్ మరణ సమస్య. హైదరాబాద్‌లో రెండు సమస్యలున్నాయి. ఒకటి ట్రాఫిక్స్ సమస్య రెండవది మంచినీటి సమస్య. మంచినీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం దోబూచులాడుతుంది. ఇది అన్యాయం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బి.జె.పి పార్టీకి చెందిన శాసనసభ్యులు సభ నుండి వాకవుట్ చేసారు)

SRI AKBARUDDIN OWAISI : Speaker Sir, all the city M.L.As., and the major Opposition Political parties have demanded that the 3rd phase Krishna Water should be brought to Hyderabad City for the reason that the total requirement of Water for the Greater Hyderabad is 300 M.G.D., and the present water supplied is 200 M.G.D. The Hon'ble Chief Minister has come on record saying that Hyderabad city would be supplied water for 24 hours. For 24 hours supply of water, 500 M.G.D., water is needed. The 3rd phase is a must for Hyderabad city. The Government is not sincere. If we are demanding 3rd phase to be brought to Hyderabad it is the right of Hyderabad. Krishna waters are being diverted to Rayalseema.

Not giving the 3rd phase, clearly shows that the Government is not really sincere towards the people of the Hyderabad city and they are more committed towards the people of Rayalaseema because the water is being diverted to Rayalseema. We want the 3rd phase Krishna Water to be brought to Hyderabad city. Our party is protesting on this.

ఉ.9-10

Our party has already protested. The third phase water has to be brought to Hyderabad City.

MR.SPEAKER: The Minister has already clarified it.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, నేను ఒక విషయాన్ని క్లారిఫై చేయాలి. పోతిరెడ్డిపాడు నుంచి అదనంగా తీసుకెళ్తే నీరు పూర్తిగా మిగులు జలాలు. ఏ ఒక్క చోటనైనా ఒక్క మంచినీటి ప్రాజెక్టు అయినా మిగులు జలాల బేసిస్‌మీద రావడానికి కష్టమవుతుంది. దానివలన ప్రయోజనాలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరా కోసమై తీసుకరావలసిన నీరు నూటికి నూరు పాళ్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కోటాలో, కృష్ణా నది జలాల వాటాలో గాని, గోదావరి నదీ జలాల వాటాలో కానివ్వండి, మనకున్న కోటాలోనే తీసుకరావలసి వస్తుందే తప్ప అదనపు జలాలను బేస్ చేసుకొని మంచినీటి ప్రాజెక్టులు కట్టే కార్యక్రమం జరగకూడదు. సభ్యులు పోతిరెడ్డిపాడు ద్వారా తీసుకవెళ్లే అదనపు జలాలకు హైదరాబాదు నగరానికి కావలసిన మంచినీటికి దయచేసి ముడిపెట్టవలసిన పని లేనే లేదు. ఆ నీరు పూర్తిగా మిగులు జలాలు. కాబట్టి హైదరాబాదు నగరానికి నికర జలాలు ఏవిధంగా, ఎక్కడనుంచి రాగలుగుతుందనే విషయాన్ని కూలంకషంగా పరిశీలన చేయడం జరుగుతుంది. ఆ విధంగా నికర జలాలు ఎక్కడ అందుబాటులో ఉంటే అక్కడనుంచి హైదరాబాదు నగరానికి తీసుకొచ్చే ఏర్పాటు తప్పనిసరిగా చేస్తాం.

(సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి, శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, శ్రీ నాయని నర్సింహారెడ్డిగార్ల నుంచి అంతరాయం)

MR.SPEAKER: : Question nos. 12(8020) and 13(7813) are postponed at the request of the Members.

(గౌరవసభ్యులు శ్రీ పి.జనార్ధనరెడ్డి, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ తమ సీట్ల నుంచి లేచి నిలబడి సమయం కావాలని అడిగారు)

## చట్టవిరుద్ధంగావున్న వ్యవసాయ విద్యుచ్ఛక్తి కనెక్షన్లను క్రమబద్ధీకరించుట

ప్రశ్న నెం.14( 7906 )

Shri S. Udayabhanu (Jaggaiahpet)-Will the Ho ble Minister for Energy and Coal be pleased to state:

a ) Whether it is a fact that the A.P. State Electricity Regulatory Commission has asked discoms to submit information regarding the le illegal agricultural power connections;

b) If so, the steps taken by the discoms in this regard; and

c) Whether the Government will consider regularizing the illegal connections?

**MINISTER FOR ENERGY (SRI MOHD.ALI SHAABBIR):**
:

a) Yes Sir. In the Tariff Order for 2007-08, APERC has issued a directive stating that the Distribution Companies should conduct a census of the unauthorized agricultural connections and submit the information.

b ) DISCOMS are taking steps to conduct the census and regularize the unauthorised agricultural connections. .

c) Yes Sir, Government of Andhra Pradesh has approved that the unauthorised agricultural connections for which demand drafts have been paid are regularised, provided that the farmers install capacitors of adequate rating and frictionless foot valves in case of open wells and to install ISI pumpsets & RPVC/HDPE pipes by March, 2008 on par with the existing agricultural consumers. Further Government of Andhra Pradesh has taken a decision to release 50,000 new

agricultural connections annually under free power category. Over and above this, additional connections will be released under Tatkal scheme.

మిస్టర్ స్పీకర్: ప్రశ్నోత్తరాల సమయంలో ఒకసారి, రెండు సార్లు కాదు నాలుగు సార్లు ప్రశ్నలు, ఉపప్రశ్నలు అడగడం జరిగింది. ఆ సమాధానంతో సంతృప్తి చెందని మీరు నిరసన తెలిపారు. నిరసన తెలిపినప్పుడు ప్రభుత్వం నుంచి వారి వివరణ ఇచ్చే సంప్రదాయం ఉంది. సంప్రదాయం ప్రకారమే జరిగింది. ఆ తరువాత the matter is closed. మీరు ఇంకా ఈ సమస్యపైన ఫర్దర్‌గా మాట్లాడాలంటే you will be given an opportunity.

(సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి, శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, శ్రీ నాయని నర్సింహారెడ్డిగార్ల నుంచి అంతరాయం)

(సభ్యులు శ్రీ పి. జనార్ధనరెడ్డిగారు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు)

MR.SPEAKER: All the Members especially the Floor Leaders are well versed with the practice here. The matter stands closed.

(Interruptions)

You have already registered your protest. మీరు మీ నిరసన తెలిపారు.

(సభ్యులు శ్రీ నాగం జనార్ధనరెడ్డి, శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి, శ్రీ నాయని నర్సింహారెడ్డిగార్ల నుంచి అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: It is not surplus water.

మిస్టర్ స్పీకర్ః మొదట ప్రశ్నపైన డీవియేషన్ అయింది. You are not satisfied. You have given an opportunity

SRI AKBARUDDIN OWAISI: It is not surplus water. It is assured water.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: You have already expressed your opinion. మీరు ఏమి చెప్పాలనుకున్నారో మీరు ఇప్పటికే చెప్పారు. Please sit down. The matter is closed.

డా.జి.విజయరామారావుః అధ్యక్షా, పోతిరెడ్డిపాడు నికర జలాల లెవల్ ఏమిటి? సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

MR.SPEAKER: Please listen what I am saying Vijaya Rama Rao garu, నలభై నిమిషాలు ఒక ప్రశ్నకు ఇచ్చాం. What is this. If you want to discuss this matter in this House, there is a procedure which you have to follow.

(ఎంఐఎం సభ్యులు, శ్రీ జి.సాయన్న, నాయని నర్సింహారెడ్డి, తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ నాయని నర్సింహారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

MR.SPEAKER: You should know the limitations. ఒక ప్రశ్నపైనే 40 నిమిషాలు మాట్లాడారు. The matter is closed. If you are not contended with the answer given by the Hon'ble Minister, you have other options to avail.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌: అధ్యక్షా, కృష్ణా జలాల మూడవ దశ గురించి సమాధానంలో చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్‌: మీరు దాని మీద నిరసన తెలిపారు. The matter is closed. You are not satisfied with the reply.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సమాధానం తరువాత ఇంకా తీవ్రంగా నిరసిస్తున్నాం .

MR.SPEAKER: మీరు మీ నిరసన తెలిపారు. You have to close it. That is enough.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: స్పీకర్ సర్, మీకు కూడా మంచినీరు కావాలి.

మిస్టర్ స్పీకర్‌: ప్రస్తుతం నాకు అజెండా పూర్తి కావాలి. That is important, O.K. I am not disputing, but at the same time, you have to follow the procedure. Whenever the Hon'ble Chief Minister or any other Minister give any statement, it is the view of the Government. If you are not satisfied with the reply given by the Minister concerned, you have other options .You are registering protests. If you want any further discussion over the issue, you please come under a different provision and I will examine it. The House cannot be stalled on one particular issue. Now the issue is closed.

DR.G.VIJAYA RAMA RAO: What is the allocation of Krishna Water ? What about 630 TMCs of water?

MR.SPEAKER : I am sorry, ఈ సభ ఏ విధంగా జరగాలి, సభలో ఉన్న సంప్రదాయాలు, రూల్స్‌ను మీకు వివరిస్తున్నాను. Owaisi sab, Vijaya Rama Rao garu, kindly try to understand the situation.

ఉ.9.20

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దేవేందర్‌గౌడ్‌గారు మీరు 4 సార్లు ప్రశ్నలు అడిగారు. మీ నిరసన తెలిపారు. గవర్నమెంటు, వాళ్ల వర్షన్ తెలిపారు.

మళ్లీ ఆ ఇస్యూ రిఓపెన్ చేయడం అనేది జరగదు. If you want further discussion, you give a notice. I will look into it. You have registered your protest also.

(అంతరాయం)

55 నిముషాలు టైమ్ ఇచ్చాను.

Shri Akbaruddin Owaisi : We have registered our protest. Honble C.M. has also make a statement.

Mr. Speaker : I understand that you have the right to protest. The Government has the right to give a reply. If you are not contended with the reply of the Government, you have the right to protest. You have other options also.

(అంతరాయం)

ఇప్పుడు ప్రశ్న చూడండి, ప్రశ్న ఎక్కడ ప్రారంభమైనది. మళ్లీ ప్రశ్న ఏ వైపు వెళ్లిపోయింది. రాష్ట్ర మొత్తం నదులు అన్ని తిరిగి వచ్చాయి.

(అంతరాయం)

ఇప్పుడు విజయరామారావుగారు మీరు ఏమేమి అడగాలని అనుకున్నారో అడిగారు. ప్రభుత్వం వారు సమాధానం ఇచ్చారు. మీరు ఇంకా ప్రతి నది లో నుంచి ఈ పట్టణానికి నీరు తీసుకొచ్చే దానిపైన చర్చించాలంటే దాని పైన అవకాశం ఇస్తాను. ఇది ప్రశ్నోత్తరాల సమయం అవి అన్ని చర్చిద్దాము అంటే వీలుకాదు. మీరు సంతృప్తి పొందనప్పుడే మీరు నిరసన తెలిపారు. మీరు నిరసన తెలుపుతోనే ఆ ఇష్యూ క్లోజ్ అయిపోయింది. Please try to understand. Kindly cooperate . Let us go on with the agenda or you meet me in my chambers. we will work out.

(అంతరాయం)

నేను నిరసన తెలుపుతూ ఈసభను నడవకుండా చేస్తాను అంటే ఏమిటి ఇది? అసెంబ్లీ రూల్సు ఉన్నాయి, ప్రొవిజన్సు ఉన్నాయి, ప్రాక్టీసెస్ ఉన్నాయి,ఏది లేదని , నేను పట్టిందే జరగాలని అంటే, ఇట్ ఈజ్ నాట్ గుడ్. ఇప్పుడు ఫ్లెక్సిబుల్టీ ఎడాప్టు అయింది.

శ్రీ ఎస్.ఉదయభాను: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడంవల్ల వాడకం గణనీయంగా పెరిగింది. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో200304 లో 11,350 మిలియన్ యూనిట్లు వాడేవారు. ఈ రోజు 13,500 మిలియన్ల యూనిట్లకు పెరిగింది. ఆ నాడు తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో వ్యవసాయ విద్యుత్ కనక్షన్సు కేవలం 21 లక్షలు మాత్రమే ఉన్నాయి. ఈ రోజు 25 వేల మోటార్లు ఉండడం వల్ల 13,500 మిలియన్ యూనిట్లకు పెరిగింది. సుమారు 4 లక్షల మోటార్లకి 2 వేల మిలియన్ యూనిట్లకు పెరిగింది. ఇవాళ 4 డిస్కామ్ కంపెనీ సంస్థలు వుంటే సిపిడిసిఎల్ అంటే హైద్రాబాదు పరిదిలో 8లక్షల12 వేల మోటార్లు పనిచేస్తు న్నాయి. ఇపిడిసిఎల్ విశాఖపట్టణంలో పరిధిలో లక్షా 54 వేల మోటార్లు ఉన్నాయి, ఎండిసిఎల్ వరంగల్ పరిధిలో 7 లక్షల 75 వేల మోటార్లు పనిచేస్తున్నాయి. ఎస్.పిడిసిఎల్ అంటే తిరుపతి ఏరియాలో4 లక్షల 72 వేల మోటార్లు పనిచేస్తున్నాయి. అయితే నిపుణుల అంచనా ప్రకారం 23 శాతం అదనంగా విద్యుత్ వాడకం పెరిగింది. 200708 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని మోటార్లకు అదనంగా అవకాశం కల్పిస్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో 3 లక్షల మోటార్లు అదనంగా ఉన్నాయని చెప్పి అక్రమ విద్యుత్ వాడకం వుందని చెప్పి రైతుల మీద కేసులు పెట్టారు. ఇవాళ రాష్ట్రంలో ఎన్ని మోటార్లు అదనంగా పెడుతున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇప్పటివరకు ఎన్ని కేసులు పెట్టారు? ఇప్పుడు ఉన్న కనక్షన్సు ఎప్పటిలోగా రెగ్యులేట్ చేస్తారు? తత్కాల్ స్కీమ్ ఎప్పటిదాకా అనుమతి ఇచ్చారు? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సమస్యలు లేకున్నా మరింత లోతుగా వారు సమాధానం చెప్పారు. ఏ ఏ కంపెనీలలో ఎన్ని కనక్షన్సు ఉన్నాయో వివరంగా చెప్పారు.
Shri Akbaruddin Owaisi: We have registered our protest. Honble ChiefMinister has made his statement.

Mr. Speaker : We are closing at 9.30 a.m

(interruptions)
It has to be completed. You know the practice. That has to be followed. How can you insist?

Dr. G.Vijayarama Rao : Government should not mislead the House.

Mr. Speaker: You have registered your protest. If you are not satisfied with the answer, please give a notice that will be examined please understand that you have a provision. Please avail that.

(Interruptions)
I am sorry. Kindly understand. If you want further discussion, please meet me in my chambers. Please don't stall the House.
ఉ..9.30

శ్రీ చాడా వెంకటరెడ్డి: అయితే నేను తమరి ద్వారా నాలుగైదు సప్లిమెంటరీస్ అడగదలచుకున్నాను. రాష్ట్రంలో మొత్తం ఎన్ని అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఉన్నాయి? అందులో అక్రమ కనెక్షన్స్ ఎన్ని ఉన్నాయి? ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత ఎన్ని అక్రమ కనెక్షన్లను క్రమబద్ధీకరణ చేశారు? ఈ విధంగా క్రమబద్ధీకరించుకోవడానికి డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించాలని చెప్పారు. కాని ఎంత అమౌంటో చెప్పలేదు. అది కూడా చెప్పితే బాగుంటుంది. అలాగే, ఈ గవర్నమెంట్ వచ్చిన తర్వాత రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పారు. దాని కోసం కెపాసిటర్లు పెట్టుకోవాలని, ఐఎస్ఐ మోటారు పంపులు పెట్టుకోవాలని, ఫ్రిక్షన్‌లెస్ ఫుట్‌వాల్వ్ పెట్టుకోవాలని కొన్ని నిబంధనలు పెట్టారు. అయితే ఈ నిబంధనల వల్ల కొన్ని కంపెనీలు బ్రహ్మాండంగా సంపాదించుకున్నాయి, కాని రైతులు మాత్రం చాలా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు మంత్రిగారు ఆన్సర్ చేస్తూ మరి కొన్ని నిబంధనలు పెడుతున్నారు. ఫ్రిక్షన్‌లెస్ ఫుట్ వాల్వులను ఏర్పాటు చేసుకోవాలని, ఐఎస్ఐ పంపుసెట్లను, ఆర్‌పివిసి/హెచ్‌డిపిఇ పైపులను ఏర్పాటు చేసుకోవాలని కొత్తగా మళ్లీ నిబంధనలు పెడుతున్నారు. ఈ నిబంధనల వల్ల సన్నకారు, చిన్నకారు బడుగు, బలహీన వర్గాల రైతులు డబ్బులు పెట్టుకోలేని పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తోంది. దాని వల్ల చివరకు వ్యవసాయ కనెక్షన్లే వదిలేసుకోవలసిన పరిస్థితిని ప్రభుత్వం కల్పిస్తోంది. ఉచిత కరెంట్ పేరుతో చివరకు రైతుల్ని ఏమి చేయదలచుకున్నారు? ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు మీద ఎన్ని కేసులు పెట్టారు?

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపూర్): అధ్యక్షా, మీ ద్వారా గౌ.మంత్రిగారిని మేము కోరేదేమిటంటే, మంత్రిగారు ఇచ్చిన ఆన్సర్‌లో డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించబడిన అనధీకృత వ్యవసాయ కనెక్షన్లను క్రమబద్ధీకరించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఇప్పుడు మంత్రిగారు ఒక విషయం క్లారిఫై చేయాలి. ఈ రాష్ట్రంలో ఎన్ని అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయి? అనధీకృత వ్యవసాయ కనెక్షన్లను క్రమబద్ధీకరించుకోవడానికి డిమాండ్ డ్రాఫ్టులు చెల్లించబడినవి ఎన్ని ఉన్నాయి? డిడి లు చెల్లించకుండా ఉన్న

అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఎన్ని ఉన్నాయి? డిడిలు చెల్లిస్తే క్రమబద్దీకరించడానికి ఒప్పుకుంటామని చెప్పారు నోట్‌లో. డిడిలు చెల్లించకుండా అనాథరైజ్డ్‌గా ఉన్న సర్వీసుల్ని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాగే ఉంచిందా, లేక రద్దు చేసిందా? ప్రతి సంవత్సరం 50 వేల వ్యవసాయ కనెక్షన్లను ఇస్తామని చెప్పారు. అంతే కాకుండా, తత్కాల్ పథకం కింద కనెక్షన్లు ఇవ్వడానికి ఎపిఇఆర్‌సి ఒప్పుకున్నదన్నారు. ఈ మూడు సంవత్సరాల్లో ఏ సంవత్సరంలో ఎన్ని సర్వీసులు ఇచ్చారు? తత్కాల్ పథకం కింద ఎన్ని కనెక్షన్లు ఇచ్చారో తెలియపరచవలసిందిగా కోరుతున్నాను.......

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. Let the Minister reply.

శ్రీ కె. సుబ్బారాయుడు : కొంచెం టైమ్ ఇవ్వండి సార్. నేను అడిగేదేమిటంటే, ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత మొదటి సంవత్సరంలో 3 లక్షల 50 వేల అనాథరైజ్డ్ సర్వీసుల్ని రద్దు చేసిన మాట వాస్తవమేనా? ఆఖరికి భార్య మెడలోని పుస్తెలు తాకట్టు పెట్టి రైతులు సర్వీసుల్ని క్రమబద్దీకరించుకున్నారు. ఆ విధంగా రైతులే రమారమి రూ.1100 కోట్లు చెల్లించారు. మీరు వచ్చి 3 లక్షల 50 వేల కనెక్షన్లను రద్దు చేయడం వల్ల రమారమి 11 లక్షల ఎకరాల భూమి బీడుపడిన మాట వాస్తవమా కాదా? కాబట్టి తిరిగి ఆ 3 లక్షల 50 వేల కనెక్షన్లు తిరిగి ఈనాడు ఇస్తారా లేదా మీరు ఖచ్చితంగా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : చెపుతారు. కూర్చోండి. Let the Minister reply.

(శ్రీ కె. సుబ్బారాయుడు నుండి అంతరాయం)

చాలా సప్లిమెంటర్సీ వచ్చాయి. కూర్చొండి. వారు చెపుతారు. ఎస్....మినిస్టర్ ఫర్ ఎనర్జీ.

శ్రీ షబ్బీర్‌ఆలీ మహమ్మద్ : అధ్యక్షా, గౌ.సభ్యులు ఉదయ ఎభానుగారు, వెంకటరెడ్డిగారు, మాజీ విద్యుత్ శాఖ మంత్రి సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం అగ్రికల్చరల్ కనెక్షన్స్ ఎన్ని ఉన్నాయి అని అడిగారు. 30 జూన్, 2007 వరకు రాష్ట్రంలో 25 లక్షల 38 వేల మోటార్లు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఈ మూడు సంవత్సరాల్లో 2, 28, 669 కొత్త కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. మా సెన్సెస్ ప్రకారం 1,44,169 అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయి. 57,881 డిడిలు మా దగ్గర ఉన్నాయి. అలాగే ఎన్ని కేసులు పెట్టారని సుబ్బారాయుడుగారు అడిగారు. మనం ఫ్రీ కరెంట్ ఇస్తున్న విషయం మీకు తెలిసిందే. మీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1 లక్షా 57 వేల మంది రైతుల మీద కేసులు పెట్టి వాళ్లను జైలుపాలు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్రీ కరెంట్ ఇవ్వడమేకాకుండా, ఏ ఒక్క రైతు మీద కూడా కేసు బుక్ చేయలేదు. కేసులు బుక్‌చేసినట్లుగా మా దగ్గర దాఖలాలు లేవు. ఒకవేళ కేసులు ఏమైనా ఉంటే, అవి డొమెస్టిక్ కనెక్షన్స్‌కు సంబంధించి ఉండొచ్చు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1 లక్షా 57 వేల మంది రైతుల మీద కేసులు పెట్టి, 66 వేల మంది రైతులు జైలుకు వెళ్లారు. మోటార్ల గురించి ఎప్పటి వరకు చేస్తారు అని చాడా వెంకటరెడ్డిగారు అడిగారు. ఫ్రిక్షన్‌లెస్ ఫుట్ వాల్వులను, ఐఎస్‌ఐ పంపులు పెట్టుకోవాలనేది పాలసీలో ఉన్న మాట వాస్తవం. అయితే గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఆదేశం మేరకు నాలుగు డిస్కామ్స్ పరిధుల్లో పైలట్ ప్రాజక్టు తీసుకున్నాము. ఈ ప్రాజక్టు కింద 100 మోటార్ల మీద మేము ఎక్సపరిమెంట్ చేస్తున్నాము. ఐఎస్‌ఐ మోటార్స్, కెపాసిటర్లు పెట్టుకున్న తర్వాత విద్యుత్ వాడకంలో ఎంత తేడా వస్తుందనే విషయాన్ని ఇంకా

ఎగ్జామిన్ చేస్తున్నాము. దానికి సంబంధించిన రిపోర్టు వచ్చిన తర్వాత, దాన్ని మేము ఎపిఇఆర్‌సికి ఇవ్వడం జరుగుతుంది. ఈ సభ ద్వారా వ్యవసాయదార్లకు అస్యూరెన్స్ ఇస్తున్నాను-- కేవలం పైలట్ ప్రాజక్టు తీసుకున్నాము. రిపోర్టు వచ్చి, ఎగ్జామిన్ చేసిన తర్వాత, ఫర్దర్‌గా ఏమి తీసుకోవాలో అనే విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

## నల్గొండ జిల్లా, నకరేకల్ నుండి చార్‌కోల్ రవాణా

ప్రశ్న నెం. 15 ( 8078)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), టి. వీరభద్రం(ఖమ్మం), ఎం.ఏ.గఫూర్(కర్నూల్), కె. వెంకట నర్సయ్య (మధిర), సున్నం రాజయ్య(భద్రాచలం), పాటూరు రామయ్య(నిడుమోలు), ఎం. నరసింహ్, కె. లక్ష్మణ మూర్తి – గౌ.అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) కలప నుండి చార్‌కోల్‌ను తయారుచేసి, ప్రభుత్వ అనుమతితో దానిని ప్రక్క రాష్ట్రాలకు రవాణా చేయడం వల్ల, భూమి ఉపరితలం పొర లేకుండా చేయడం మాత్రమే కాకుండా, పర్యావరణ సమస్యలను కూడా సృష్టిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అయితే అందుకు సంబంధించిన వివరాలేమిటి?

(ఆ) అట్టి భారీ స్థాయిలో చార్‌కోల్, నల్గొండ జిల్లా, నకరేకల్ నియోజకవర్గం నుండి రవాణా చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

(ఇ) అయితే, పర్యావరణాన్ని కాపాడటానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు):**

(అ) లేదండీ. రిజర్వ్‌డ్ అడవులలో చార్‌కోల్ కాల్చడాన్ని అనుమతించలేదు.

(ఆ) అవునండీ. రిజర్వ్‌డ్ అడవుల వెలుపల జరుగుతున్నది. దానిని, 1992 ఆంధ్రప్రదేశ్ చార్‌కోల్ (ఉత్పత్తి, రవాణ) నియమావళి ప్రకారం క్రమబద్ధీకరించడమయింది.

(ఇ) చార్‌కోల్ తయారీని ప్రధానంగా ప్రసోపిస్ జాతి చెట్లకు మాత్రమే (సర్కారు తుమ్మ) పరిమితం చేయడమయింది. ఇవి మంచి గుబురుగా పెరుగుతాయి. అందువల్ల ఈ చెట్లు తిరిగి వేగంగా పెరుగుతాయి. కనుక, పర్యా వరణానికి జరిగే నష్టం దాదాపుగా లేనట్లే. చార్‌కోల్ తయారీని 1992, ఆంధ్రప్రదేశ్ చార్‌కోల్ (ఉత్పత్తి, రవాణా) నియమావళి ప్రకారం క్రమబద్ధీకరించడమవుతున్నది.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం ఎట్లా ఉందంటే, నోటితో మాట్లాడి, నొసటితో వెక్కిరించినట్లుగా ఉంది. ఎందుకంటే ఎ ప్రశ్నకు సమాధానంగా లేదండీ అంటూ రిజర్వ్‌డ్ అడవుల్లో చార్‌కోల్ కాల్చడాన్ని అనుమతించలేదన్నారు. కాని నేను నా ప్రశ్నలో అసలు రిజర్వ్‌డ్ ఫారెస్టు గురించే అడగలేదు. ప్రశ్నలోనే ఉంది. అందులో రిజర్వ్‌డ్ ఫారెస్టు సమస్య గురించి మాట్లాడలేదు. కాబట్టి లేదండీ అని చెప్పనవసరం లేదు. సి ప్రశ్నకు సమాధానంగా గుబురుగా పెరిగే సర్కారు తుమ్మ చెట్లకు మాత్రమే పరిమితం చేయడమయింది అని చెప్పారు. బాగుంది.

ఉ.9.40

ఒక సంవత్సరం నుంచి ఉపాధి హామీ వచ్చేక సర్కారు కట్టె కొట్టే లేబరు తీసుకునే దానికంటే ఉపాధి హామీలో ఎక్కువ డబ్బు వస్తోంది. ఒక సంవత్సర కాలం నుంచి కొడుతున్న చెట్లు సర్కారు చెట్లు కాదు. మొత్తానికి మొత్తం వేప చెట్టు గాని, ఇతర సర్కారు చెట్లు గాని కానివి పర్యావరణాన్ని రక్షించే చెట్లు నాశనం అవుతున్నాయి. నల్గొండ జిల్లా నుంచి సుమారుగా 10 – 15 లారీలు ఒరిస్సా, ఇతర రాష్ట్రాలకు బొగ్గు వెడుతోంది. గనిలో వచ్చే బొగ్గు కంటే చీపుగా వస్తోందని దాని వెంట పోతున్నారు. మీరు అంటున్నారు, సమాధానంలో, రిజర్వ్ అడవులు 92 ఆంధ్రప్రదేశ్ చార్‌కోల్ చట్టం ప్రకారం క్రమబద్ధీకరిస్తామని. ఎన్నో లారీలు బైటకు పోతున్నాయి. క్రమబద్ధీకరిస్తే కొన్ని లారీలు బయటకు పోవడానికి అనుమతించారా? క్రమబద్ధీకరించడం అంటే పంపడమా ఆపడమా? నేనేది, ప్రభుత్వానికి ఏ మాత్రమైనా విజిలెంట్‌గా పని చేస్తే, విజిలెంట్‌గా ఉంటే ఇన్ని చోట్ల నాశ నం అయ్యేది కాదు. సుమారుగా వంద లారీలు నల్గొండ జిల్లా నుంచి ఒరిస్సాకు ఇతర రాష్ట్రాలకు బొగ్గు పోతోంది. ఇది మీ నోటీసులో ఉందా? మీ అధికారుల కళ్లు కప్పి, మత్తు జల్లి పక్క రాష్ట్రాలకు వెడుతున్నాయి. ఇది సర్కారు చెట్టు కాదు. సర్కారు చెట్లు ఒక్కటే కాకుండా మొత్తం నాశనం అవుతోంది. ప్రధానంగా నా నక్రేకల్ నియోజకవర్గం. నేను అడిగేది, వన మహోత్సవం అంటున్నారు. నర్సరీలు పెంచుతున్నారు. వనమహోత్సవం, నర్సరీ అంటే చెట్లు నరికి పంపించడమా? మీరు చేసేది, బ్రాయిలర్ కోళ్ల పెంపకం వంటిదా? మీరు చేస్తున్నది అన్ని రకాలుగా చెట్లు నరకడానికి ఉపయోగపడుతోంది. మీరు ఇస్తున్న అలుసు వల్లనే ఈ రకంగా జరుగుతోంది. ప్రభుత్వానికి స్పృహ లేకపోవడం వల్ల మొత్తం పర్యావరణాన్ని రక్షించే చెట్లు నాశనం అవుతున్నాయి. కనీసం వారిని పట్టుకోవాలనే ఆలోచన కూడా లేదు ప్రభుత్వానికి. లారీల కొద్దీ బొగ్గు పోతోంది. కావాలంటే కొంతమందిని విజిలెన్సు పెట్టండి. పది, పదిహేను లారీల కంటే తక్కువ వుంటాయేమో ఛాలెంజ్ చేసి చెబుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, బొగ్గు రవాణా అవ్వడం లేదని అనడం లేదు. కేవలం రిజర్వ్ ఫారెస్టు అవతల జరిగినవి కొన్ని ఫీచర్సు. నల్ల తుమ్మ వంటి వాటికి, వేప వంటి వాటికి only reserve forest ఎవరైనా జిలాయితీ ల్యాండ్స్ ఉంటే, వాళ్లకు అనుమతి ఇస్తే మేమూ ఇస్తున్నాము. గత సంవత్సరం కూడా కొన్ని కేసులు బుక్ చేశాము. గత సంవత్సరం నల్గొండ జిల్లా నుంచి 6,300 పర్మిట్సు ఇవ్వడం జరిగింది. 40 వేల టన్నుల చార్‌కోల్ అక్కడ నుంచి రవాణా చేయడం జరిగింది. కేవలం నల్లతుమ్మే అవుతోందని మిగతావి కావడం లేదని అనలేదు. మిగతా పర్యావరణం చెట్లు కూడా నరుకుతున్నారు. నేను త్వరలోనే నల్గొండ జిల్లా సర్‌ప్రైజ్ విజిట్ చేస్తాను. వారు ఏమైనా ప్రదేశాలుంటే చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : సర్‌ప్రైజ్ విజిట్ మీరు ఇప్పుడే అనౌన్సు చేసేశారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మినిస్టరు గారు చెబుతున్నారు, సర్‌ప్రైజ్ విజిట్ అక్కర్లేదు. అందరికీ చెప్పే పోదాము. నా వద్ద 10 బొగ్గు బట్టీలు చెక్ చేద్దాం. అక్కడ ఏ కట్టె ఉందో చెక్ చేయండి. నల్ల తుమ్మ అయితే మీరు ఏది చెబితే అది విని తల వంచుకు వెళ్లిపోతాను. అందుకే, దయచేసి లేని అంశాలను చెప్పవద్దు. నల్ల తుమ్మ కొట్టడానికి కూలీలు సిద్ధంగా లేరు. కాంట్రాక్టర్సుకు వెసులుబాటు అవుతోంది. వాళ్లు కావాలని చెట్లను నాశనం చేసి, డబ్బు పెట్టి కట్ చేయిస్తున్నారు. ఇది ప్రివెంట్ చేయకపోతే మిగిలేది అన్ని రకాల పర్యావరణం నాశనమే తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి తక్షణమే విజిలెన్సు వాళ్లకు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన దానికి మినిస్టరు గారు చెప్పారు. He has said he will visit personally. That is a good move. Minister Garu, anything more you want to add?

శ్రీ ఎస్. విజయరామరాజు : I am sorry Sir. నేను నల్ల తుమ్మ అన్నాను పొరబాటుగా. సర్కారు తుమ్మ. తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేది, 2004 నుంచి 2007 వరకూ ఒక్క నల్గొండ జిల్లాలోనే 4,846 హెక్టార్లలో ఫారెస్టు అభివృద్ధి చేశాము. There is a clear evidence. అడవిని నరికేస్తున్నామంటే అందులో వాస్తవం లేదు. We increased the forest in 4,846 hectares. సర్కారు తుమ్మ మాత్రమే.

MR.SPEAKER: Question No.16(8032) has been postponed at the request of the Member.

## జంట నగరాలలోగల బహుళ అంతస్తుల భవనాలలో పార్కింగు నియమాల అమలు

ప్రశ్న నెం. 17 (8085)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), మహ్మద్ ముక్తాదా ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి(చార్మినార్), మహ్మద్ మొజాం ఖాన్(ఆసిఫ్‌నగర్), – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, హైదరాబాదు –సికిందరాబాదు జంట నగరాలలోని బహు అంతస్థుల భవనాలన్నింటి సెల్లార్‌లలో పార్కింగ్ ఏరియా ఏర్పాటు కోసం నియమాలను కఠినంగా అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ. మునిసిపలు అధికారులు బహు అంతస్థుల భవన సముదాయాలలో వాహనాలకు పార్కింగ్ స్పేస్ ఏర్పాటు చేసే విధంగా వర్తక ప్రయోజనాల కోసం వినియోగిస్తున్న సెల్లార్‌లను డిమాలిష్ చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ. అయితే, హైదరాబాదు – సికిందరాబాదు జంట నగరాలలో సెల్లార్ పార్కింగ్ సదుపాయం గల భవనాలు ఎన్ని; అట్టి సదుపాయం లేనట్టి భవనాలు ఎన్ని;

ఈ . నాంపల్లిలో ఖాన్ లతీఫ్‌ఖాన్ ఎస్టేట్ భవనంలో అవసరమైనంత వాహన పార్కింగ్ సదుపాయం ఉందా; లేనట్లయితే ఈ విషయంలో తీసుకున్న చర్య లేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు) :**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగును దుర్వినియోగ పర్చినట్టి 645 భవనాలను గుర్తించింది. వాటిలోని 613 భవనాలలో పార్కింగు సదుపాయాన్ని పునరుద్ధరించడం జరిగింది. 32 భవనాల విషయంలో కోర్టు స్టే వుంది.

ఈ . మంజూరు చేసిన ప్లాను ప్రకారం, సెల్లార్ ఫ్లోర్‌ను పార్కింగుకు ఇవ్వడమయింది. కొద్దిపాటి స్థలాన్ని సాధారణ సేవలకు ఇవ్వడమయింది. గ్రౌండుఫ్లోరు సాధారణ సేవల కోసం కేటాయించిన స్థలాన్ని ప్రింటింగు ప్రెస్ కోసం వినియోగించడమవుతున్నది. సెల్లార్‌లోని పార్కింగ్ స్థలంలో కొంత భాగాన్ని ఎలక్ట్రికల్ సామగ్రి కోసం

ఉపయోగించడమవుతున్నది. ప్రింటింగు ప్రెస్‌ను అనుమతించనందున, దానిని తొలగించవలసిందిగా గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషన్ ఇది వరకే నోటీసును జారీ చేసింది.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, regarding the reply given by the Minister to question No.'c', I do not know whether the figure given in this reply is right because I have a very strong opinion and if I am wrong, I may be corrected. With a request of being corrected, I would like to know from the Hon'ble Minister that has the traffic police done any survey to find out as to how many commercial or residential buildings do not have a parking space or how many are using the cellars meant for the parking for their business purpose? According to a Report which I have, the traffic police had done a survey and they have done a survey for only 8 main roads and only in 8 main roads, they have informed the MCH that 1,300 buildings in the city had no parking area. They are using the cellars for business purposes. If I am wrong, I may be corrected. The traffic police, just on 8 main roads had identified 1,300 buildings. However, the Hon'ble Minister in his reply stated that 645 buildings were identified out of which 613 buildings cellars have been cleared. This shows that the answer is not right. Sir, when any question is put up in this House, a reply that has been given should be proper. The sanctity of the House should be maintained. This shows the real unseriousness of the concerned department as well as the Minister.

Regarding to question 'b'; part of the area allotted for the general services is being used by Khan Lateef Khan Estate for a printing press and other electrical equipment. This gives a very clear message that a rich and an influential man can survive in this country in spite of violating the norms, laws and rules and regulations. Well, in the case of poor man, Sir, the MCH gave a notice to small hotels. You will be surprised that 3,000 small hotel owners were issued notices saying that they do not have a parking space. Number of hotels is more than 3,000. And in the reply the Hon'ble Minister says that commercial buildings are only 645. Why a rich man, an influential man is being protected by law? The law is same for a rich man and also a poor man. If a hawker is doing business on the footpath, the traffic police comes, the MCH comes. They are kicking them away they are taking away their small small items. They are harassing them . They are arresting them also. But why not notices are not being issued to these big people? It is not being done in the case of Khan Lateef Khan Estate. The entire area has been leased out, it has been rented and lakhs and lakhs of rupees are being collected as monthly rent.

MR.SPEAKER: Let the Minister reply.

SRI AKBARUDDIN OWAISI: There are more things which I need to ask.

MR.SPEAKER: You would be given that option after the reply. Well I think he would not give you that option.
ಪ.9.50

**SRI AKBARUDDIN OWAISI :** Sir, reply also says that part of the area was utilized by the Khan Latif Khan Estate for storing electrical equipment. Sir, this is also a false information. Sir, this clearly gives us a message that a rich man, an influential man can successfully survive in this country, violating even the norms and guidelines framed by the Government.

Sir, the Municipal Corporation of Hyderabad, on the other hand, gave notices to small hotel people. One would be surprised to know that notices were issued to 3000 small hotels stating that they do not have required parking space. But, ironically, the reply says that the number of commercial buildings were only 645. Sir, why is that a rich man, an influential man is conveniently escaping from the law whereas a hacker, a small vendor and small hotel persons are facing the wrath o f municipal law.

Sir, in Khan Latif Khan Estate, the entire Cellar has been leased out and lakhs and lakhs of rupees are being collected every month as rent. What the Municipal Corporation was doing with regard to such blatant violation of law. Let the Minister for Municipal Administration answer on that.

MR. SPEAKER : Owaisi Saab, any thing specific do you like to offer.

SRI AKBARUDDIN OWAISI : Yes Sir. Now, I am coming to the point. Sir, we all know that the city of Hyderabad is facing a serious problem of traffic congestion. In order to ease the traffic congestion, the Muncipal Corporation of Hyderabad, nowdays, has been taking up road widening at many places. At Panjagutta we are seeing this and at Masab tank road, there is also road widening being taken up. I would like to even quote Go No.86, dt. 3-3-2006, issued in this

connection, which says that 60% of the area in multiplexes should be allotted to parking. My question is, are these rules being implemented in their true letter and spirit? But, notices were issued to 3000 small hotel people on the pretext of lack of parking place. Sir, through you, I would request the Minister to kindly answer to my question.

Sir, it was also mentioned by the Hon'ble Minister in his reply that 80% of the area in Kahn Latif Khan Estate was being utilized for parking. This is totally a misleading information. Now itself, I would request you to kindly constitute a House Committee to inquire into this aspect. Let the House Committee, consisting of all the Party Members inspect that building to prove as to whether the statement given by the Minister on the floor of the House was correct or not. The space was being utilized for commercial purpose and rented out for huge sums of money. I have with me even the list of shops.

Sir, lastly, I would like to say when rules and regulations are being flouted in this manner, by a rich and influential man, why not the MCH will initiate action against him even after a lapse of one year. There is hardly any reason for that. Lack of enough parking space at Khan Latif Khan Estate is causing great inconvenience to traffic and in fact contributing to traffic congestion. Therefore, through you, I would like to request the Government to take up demolition as early as possible. There is no need to serve further notices on this. I would also request the Minister to inform the House as to when such action should be initiated.

**ఉ. 10.00**

శ్రీ కోనేరురంగారావు: పోతే ఖాన్ లతీఫ్ ఖాన్ ఎస్టేట్ విషయంలో న్యూస్ పేపర్ ప్రింటింగ్ ప్రెస్‌ను ఇమ్మీడియట్‌గా తొ లగించమని చెప్పాం. దానికి వారు కొంత టైం అడిగారు. ఆ టైం దాటిన తరువాత మేం మళ్లీ నోటీసులిస్తున్నాం. సాధ్యమైనంత తొందరలో తప్పకుండా ఆ ప్రెస్‌ను ఆ స్థలం నుంచి మార్చుకోమని చెప్పాం. అధికారులు ఆ విషయమై తగిన చర్యలు తీసుకొని ఆ ప్రెస్‌ను అక్కడి నుంచి మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(Interruptions from MIM benches)

MR. SPEAKER : Enough . Now, question No.8045. Minister for Revenue.

SRI DHARMANA PRASADA RAO : Sir, answer to A....

( అంతరాయం)

( At this jucture, Sri Akbaruddin Owaisi, who was on his legs started pleading with the Chair, to allow him to speak further on the issue)

MR. SPEAKER : Minister garu, wait for a minute. Mr. Owaisi tell me, what more do you want to tell on this issue ?

శ్రీ కోనేరురంగారావు: మా నోటీసుకు వచ్చిన వెంటనే మేము తగిన చర్యలు తీసుకోవటం జరిగింది. వారికి మేం నోటీసులిచ్చాం.

SRI AKBARUDDIN OWAISI : Sir, there is no need to issue further notices. Demolition should take place immediately.

MR. SPEAKER : Mr. Owaisi, you have made some suggestions and all these have been noted down by the Government. The Minister had assured on the Floor of the House. Now, you will leave it to the Government. Just wait and watch.

SRI AKBARUDDIN OWAISI : Sir, let the Government tell as to when they are going to take action.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, మీరు ఎంత త్వరలో పూర్తి చేస్తారో చెప్పమని అడుగుతున్నారు.

శ్రీ కోనేరు రంగారావు: మాకు ఆ ఖాన్ లతీఫ్ ఖాన్ ఎస్టేట్‌పై ఏ విధమైన ఫేవర్ లేదు. నిబంధనల ప్రకారమే ఆ ప్రెస్‌ను తొలగించాలని నోటీసులివ్వటమే కాకుండా అధికారులు వెళ్లి నిబంధనల మేరకు ఆ ప్రెస్ అక్కడ వుండటానికి వీలు లేదని, తొందరలో ఆ ప్రెస్‌ను అక్కడి నుంచి తొలగించాలని కూడా చాలా గట్టిగా చెప్పటం జరిగింది. అందువల్ల దానిని తొలగించటానికి మా అధికారులు తప్పకుండా ప్రయత్నం చేస్తారని మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు మనవి జేస్తున్నాను.

ఉ.10.10

SRI AKBARUDDIN OWAISI: It is a very simple question. When did they receive the requisition and when did they serve the notice to them? Cann't the Hon'ble Minister answer to this? How much time does the Minister want to take action against the violators?

MR.SPEAKER: The Hon'ble Minister said that he would give necessary instructions to the officials concerned to initiate necessary action into the matter.

(Interruptions)

Going by the complexities, as it is a Printing Press pertaining to a Daily newspaper, the Hon'ble Minister has very categorically assured that he would issue necessary instructions to the officials concerned to shift their press at the earliest.

SRI AKBARUDDIN OWISI: The Government has issued G.O.Ms.No. 86 a year back.

MR.SPEAKER: While appreciating and acknowledging your concern, the Minister has assured to take action as early as possible. When there is a solution from the Government side, I hope that there cannot be any confusion for you.

(Interruptions)

The Hon'ble Minister said that he would give necessary instructions to the officials concerned to initiate necessary action into the matter.

(Interruptions)

The Government has acknowledged your concern and necessary action into the matter would be initiated as soon as possible.

(Interruptions)

The Hon'ble Minister has said that he would expedite the process.

(Interruptions)

I am only trying to bring in some clarity as to what the Hon'ble Minister has said just now while appreciating your concern. You will be rest assured that the assurance given by the Minister would be implemented. What more you do you want from the Government?

(Interruptions)

Now, we will leave the matter here. The Minister has said that the Government would not spare anybody. You are a very senior Legislator with a lot of experience. You should understand the limitations. Please cooperate with the Chair.

(Interruptions)

The Hon'ble Minister has said that he would initiate action into the matter and if there is any problem, you please come back to the House. There is a Committee on Government Assurances wherein you can monitor this issue.

SRI AKBARUDDIN OWAISI: We don't know as to when he will do. Earlier the Government has assured so many things, but none has been fulfilled.

(Interruptions)

We have almost lost half an hour time. Let the Minister examine the issue and come back. He said that he would look into the matter and take necessary action as early as possible.

SRI KONERU RANGA RAO: Mr. Speaker, Sir, I am once again assuring the Hon'ble Member that I will instruct my officers to expedite the action to be taken against the Newspaper Printing Press for violating the building norms. We have to give some time to the persons to shift their press. It is the common practice, which you knew it very well. Earlier there were so many recommendations while we used to take action against the shifting of premises of various shops and establishments in Twin Cities. It is not a pan shop to shift overnight. It is a newspaper printing press. However, the Government cannot tolerate the negligence of the management of the Printing Press. I will direct my officers to expedite the issue and take necessary immediate action again the concerned people.

MR.SPEAKER: After meeting with your officers, you please come back to me. The Minister would convene a meeting with his officials today itself to discuss this issue.

Question No. 7910 (18) postponed at the request of the member.

18-7-07

ni/bvr (A)
10 .20 a.m.
18.7.07

సర్వశ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డి, సిహెచ్.అయ్యన్నపాత్రుడు, సిహెచ్.రాజేశ్వరరావు, డి. రమేష్, సిహెచ్. వెంకటరావు, సిహెచ్. బాబు రమేష్ ~~ఎం.ఎల్.ఏలు~~

గౌరవనీయులైన రెవిన్యూ , సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. ఇడుపుల పాయలో పేదలకు పంపిణీ చేసిన వ్యవసాయ భూములను ఏ విధంగా అభివృద్ధి చేయనున్నారు?

ఆ. ఎంత విస్తీర్ణం గల భూమిని పంపిణీ చేశారు? కావున లబ్ధిదారుల సంఖ్య ఎంత?

ఇ. ప్రభుత్వం ఇటీవల స్వాధీన పరచుకున్న అసైండ్ భూములకు సంబంధించిన వారిలో ఎంతమందికి భూమిని పంపిణీ చేశారు?

ఉ. ఆభూములను ఆ లబ్ధి దారులకు అప్పగించారా?

ఊ. ఆ భూములలో అభివృద్ధి పనులను చేపట్టారా?

రెవిన్యూ , సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

అ టు ఊ: ఆ భూములు అసైండ్ భూములని తెలుసుకున్న స్వాధీనదారులు స్వచ్ఛందంగా 305.77 ఎకరాల భూమిని ప్రభుత్వానికి సరండర్ చేశారు. వాస్తవంగా కేటాయింపు పొందిన వారికి ఆ భూములను అప్పగించేందుకు తహశీల్దారు ఆర్.సి. నెం . ఎ/371/06 లో చర్యను చేపట్టారు. కేటాయింపు పొందిన వారెవరూ ఈ భూములను స్వాధీనపరచుకోడానికి ఆసక్తి చూపనందున ప్రభుత్వం ఈ భూములను తిరిగి తీసుకుంది..

8/2007 చట్టం క్రింద ప్రభుత్వ ప్రకటన ప్రకారం పై భూములన్నింటిని ప్రజా ప్రయోజనాల కోసం ప్రత్యేకించడమైంది. వివిధ కార్య కలాపాలను చేపట్టడానికి ఈ భూములను కేటాయించమని క్రింద పేర్కొన్న సంస్థలు కోరుతున్నందున క్రింద పేర్కొన్న ప్రజా ప్రయోజనాల కోసం ఈ భూములను ఉపయోగించడానికి చర్య తీసుకోవడం అవుతుంది.

| | |
|---|---|
| శ్రీ యోగి వేమన విశ్వ విద్యాలయం<br>పశ్చిమ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి<br>21వ శతాబ్దపు గురుకులాన్ని నిర్మించడానికి | 186.57 ఎకరాలు |
| ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ | 23.99 ఎకరాలు |
| పపపటి | 67.08 ఎకరాలు |

పై భూములను పైన పేర్కొన్న సంస్థలకు అన్యాక్రాంతం చేయడానికి /కేటాయించడానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయి. 186.57 ఎకరాల భూమిని శ్రీ యోగి వేమన విశ్వ విద్యాలయానికి స్వాధీనపరచడమయింది.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా సమాధానం పూర్తి అసంబద్ధంగా ఉంది. అసైండ్ భూములను స్వాధీన పరచుకున్న వారెవరు? వారికి ఊరు, పేరు లేదా? ఎవరు స్వాధీనపరచుకున్నారో చెప్పాలి. ఈ భూములను సరండర్ చేశారని అంటున్నారు. ఏ తారీఖునాడు, ఎవరు ఎవరికి సరెండర్ చేశారు? తహశీల్దారుకా, కలెక్టరుకా అనేది తెలపాలి. తహశీల్దారు ఆర్‌సి నెం . ఎ/371/06లో చర్యను చేపట్టారని అన్నారు. ఏ రోజు ఏమి చర్యలు తీసుకున్నారు? ఈ ప్రాజెక్టు తప్పు అని చెప్పి 8/2007 చట్టం ప్రకారం ప్రత్యేకించడమైందని అన్నారు. అంటే జింకల పార్కు కోసం, నెమళ్ల పార్కు కోసం, పక్షుల పార్కు కోసం, ఎగువ ప్రాజెక్టు కోసం అంటే ఎవరి ప్రయోజనం కోసం అనేది విశదీకరించాలని కోరుతున్నాను. ఇదే మంత్రిగారు ఈ భూముల గురించి 14 డిసెంబర్, 2006నాడు 310 ఎకరాల 57 సెంట్లు అని చెప్పారు. అది ఇప్పుడు 305 ఎకరాలకు తగ్గిపోయింది. భారతదేశంలో అసైండ్ ల్యాండ్ ఇంత పెద్ద యెత్తున ఆక్రమించుకున్నవారు ఎవరైనా ఉన్నారా? ఆంధ్రరాష్ట్రంలో ఇంతకంటే పెద్దయెత్తున అసైండ్ ల్యాండ్‌ను కొన్న వారు ఎవరనేది తెలియచెప్పాలి. 305 ఎకరాలను ఒకేసారి కొనలేదు కదా.. కాబట్టి దానిని ఎవరెవరు, ఎన్ని ఎకరాలు కొన్నారనే వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కొన్న భూములున్నాయా? ఈరోజు దాని చుట్టూ కాంపౌండ్ ఉంది. శాటిలైట్ పిక్చర్స్ కూడా కాంపౌండ్ వాల్ చూపిస్తున్నాయి. గతంలో ఈ భూములు ఎవరెవరికి గతంలో ఇచ్చారో వివరాలు దొరకడం లేదని అంటున్నారు. కొన్నప్పుడు ఎవరి దగ్గర కొన్నారు? ఇప్పుడు వారు ఎక్కడికి వెళ్లారు? వారి అడ్రస్ ఏమిటి? వారు భూమి మీద ఉన్నారా? ఎవరూ లేరు కాబట్టి స్వాధీనం చేసుకుంటుందా? పేరు లేని వారి మీద అసైండ్ చేసి వీళ్లు ఆక్రమించుకున్నారా? మొత్తం పేర్లు కూడా వ్రాసి సభకు విశదీకరించాలని కోరుతున్నాము. I will put some more questions.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గడచిన కాలంలో దీనిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వారడిన ప్రశ్నలకు దీనికి ఏమి సంబంధం ఉందో గమనించండి. దానికి దీనికి ఏమిటి సంబంధం? ఇది సెపరేట్ క్వశ్చన్. లేదంటే డిస్కషన్ పెట్టండి. మాకు అభ్యంతరం లేదు. ఊరికే క్వశ్చన్ వేసి బురద చల్లే కార్యక్రమం కాదు. ఈ రాష్ట్రంలో ఒక చట్టం ప్రకారం అసైండ్ చేయబడ్డ భూమి అది చట్టపరంగా చెల్లదన్నప్పుడు అది ప్రభుత్వానికి అప్పచెప్పినప్పుడు మీరు అప్రిషియేట్ చేయాలి. దానిని తప్పు కింద భావిస్తున్నారు. ఇలాంటి పనులు చేసిన వారిని అప్రిషియేట్ చేసే సాంప్రదాయం ఉండాలి. ప్రధాన ప్రతిపక్షంగా ఉండి ఇటువంటి సిగ్నల్స్ బయటకు పంపించే కార్యక్రమం కరెక్ట్ కాదు. ప్రభుత్వానికి సంబంధించిన 644.58 ఎకరాల భూమి ఉంది. రిజర్వ్డ్ ఫారెస్ట్‌లో ఉన్న బ్లాక్ పట్టాభూమి 140 .64 ఎకరాలు, ఇతరులది 20 .85 ఎకరాలు, ప్రభుత్వానికి తిరిగి ఇచ్చింది 305.77 ఎకరాలు, ప్రభుత్వం ప్రస్తుతానికి అంచనా వేసిన బంజరు భూమి 74.56 ఎకరాలు, నీటి వనరులు భూమి 47.67 ఎకరాలు, రహదారులు 7.73 ఎకరాలు, దేవాదాయానికి 6.9 ఎకరాలు మొత్తం 644 ఎకరాలు ఉంది. ఇంకా ఏమిటి? ఇంకా మేము రాజకీయం చేస్తామంటే ఎలా? విశ్వవిద్యాలయానికి, ట్రిపుల్ ఐటికి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్‌కు భూమి ఇవ్వడం తప్పంటారా? ఇతర వివరాలు కావాలంటే డిస్కషన్ పెడితే అభ్యంతరం లేదు. ఇది రాష్ట్రంలో ఆదర్శంగా ఉన్నాము. ఇంకోకసారి శాసనసభలో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

MR.SPEAKER: One suggestion from the Chair. Immediately after this, there will be a Short Discussion on the Government Land. Therefore, I request the Hon'ble Members to be more specific over this issue.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి: సర్ , మంత్రిగారు చాలా ఎదురుదాడి చేస్తున్నారు. నేను సూటిగా అడుగుతున్నాను. Prohibition of Transfer of Assigned Land Act, 1977 ఎందుకు వేశాము?

ఉ.10-30

ఇది మనకు వర్తించదా సర్ ?ఇప్పుడు నేనొకటి చెప్పదలచుకున్నాను. నేనిప్పుడే కొత్తగా రాజకీయాలలోకి రాలేదు. వారు కూడా 1978లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు, మంత్రిగా పనిచేశారు. తరువాత ఎంపీగా ఎన్నికయ్యారు. ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షునిగా కూడా ఉన్నారు. ఆనాడు మంత్రిగా ఉన్నారు, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు. వారికి ఈ చట్టం గురించి తెలియదా? సార్, అందుకోసమే నేను సూటిగా అడుగుతున్నాను. అమలులో ఉన్న చట్టాలను గౌరవించవలసిన బాధ్యత.........

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్‌: జనార్థనరెడ్డిగారూ, మినిస్టర్‌గారూ, ఒక్క నిమిషమాగండి. దీనిపైన ఇప్పుడే చెప్పాను. Similar issue is coming up for short discussion. Short discussion is coming up. దీనిపైన ఏలోనిక్యూ గురించి టైం అయింది కాబట్టి if there is anything specific, one or two questions you may ask. దానిమీద ఎలాబరేట్‌గా డిస్కషన్ పూర్తవగానే తరువాత పదకొండు గంటలకు మనం చర్చ ప్రారంభిద్దాం . Then you take up the matter.

శ్రీ నాగం జనార్థనరెడ్డి: సర్, ఇప్పుడు దొంగతనం చేసి నేను వాపసు ఇచ్చాను కాబట్టి తప్పు అంటే ఎట్లా అని వారంటే ఎలా సర్. వాపసు చేసినా తప్పంటే ఎట్లా అని వారు అంటున్నారు.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: You yourself have stated that you are a senior Member. సీనియర్ మెంబర్‌గా అనేక సందర్భాలలో ఈ విషయంపై చర్చ జరిగింది. Why don't you listen?

శ్రీ నాగం జనార్థనరెడ్డి: సర్, నేను ఇంకొకటి మనవిచేస్తున్నాను. గత ప్రశ్నపై 45 నిమిషాల చర్చ జరిగింది. ఈ ప్రశ్న ముఖ్యమంత్రికి సంబంధించింది. చట్టాన్ని ఉల్లంఘించిన సంఘటన ఉన్నప్పుడు..................

మిస్టర్ స్పీకర్‌: జనార్థనరెడ్డిగారూ, ఒక్క నిమిషం వినండి. గత ప్రశ్నమీద 45 నిమిషాల సమయం వృథా అయ్యిందని మీరంటున్నారు. Will you please listen to me? ఈ ప్రశ్న ముఖ్యమైనది. ప్రభుత్వానికి సంబంధించిన భూములమీద డిస్కషన్‌కు ఉంది. All the Floor Leaders have come together. అన్ని పార్టీలకు అవకాశముంటుందని ఈ విషయాన్ని చర్చకు నిర్ణయించాం . It is a short discussion. I will allow all the parties to speak. Since the short discussion is coming up, kindly bear that in mind.

DR.N. JANARDHAN REDDY: I can understand Sir. This is a specific question about Idupulapaya. వారు ఆ భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టుకొన్నారు ఆ భూమి మూడువందల పది ఎకరాలని గతంలో చెప్పారు. ఇప్పుడు మూడు వందల ఐదు ఎకరాలని చెబుతున్నారు. అప్పుడు చెప్పిన దానికి 5 ఎకరాలు తక్కువ చెప్పారు. స్వాధీనపరుదారులని చెబుతున్నారు కానీ ఆ స్వాధీనపరుదారులెవరో చెప్పమని అడిగితే దీనిని రాజకీయం చేయవద్దని అంటున్నారు. నేనిపుడు ఒకటి స్పష్టంగా అడుగుతున్నాను. గతంలోనే కాదు ఎప్పుడూ కూడా ఇంత పెద్దఎత్తున అనగా 305 ఎకరాల అసైన్డ్ ల్యాండ్‌ను కొన్న సంఘటన ఈ భారతదేశ చరిత్రలో లేదు. ఇంతవరకు భారతదేశ చరిత్రలో ఇంత పెద్ద సంఘటన జరగనప్పుడు, ఇప్పుడు మన రాష్ట్రంలో ఇంత పెద్ద ఉల్లంఘన జరిగినపుడు ఇంక చట్టాలు ఎందుకు సర్?

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: It is not one single individual there.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః సర్, మంత్రిగారిని ఇంకొకటి అడుగుతున్నాను. ఈ భూములను తహశీల్దారు ఎవరికైతే ఇచ్చారో, ఇంతకు ముందు ఎమ్మార్వోలు అన్నాం. ఆ భూములను అంతకు ముందే సరెండర్ చేశారా? అలా సరెండర్ చేసినపుడు చట్టపరంగా వారిమీద కేసులు పెట్టవలసి ఉంటుంది. మరి ముఖ్యమంత్రిగారి మీద ఎందుకు కేసులు పెట్టరు? ఇక రెండోది, నేను మంత్రిగారిని స్పష్టంగా అడుగుతున్నాను. ఈ అమెండ్‌మెంట్‌ను హైకోర్టు ఏమైనా వాలంటరీ డిస్క్లోజర్‌ను సస్పెండ్ చేసిందా? సస్పెండ్ చేసినపుడు అస్సైన్డ్ చట్టం అమలులో ఉన్నట్లా? లేనట్టా? అటువంటప్పుడు ఈ చట్ట ప్రకారంగా ఎవరెంత పెద్దవారైనా చట్టానికి అతీతులు కారని చెప్పి మంత్రిగారు ముఖ్యమంత్రిగారి మీద చర్య తీసుకోరా అని అడుగుతున్నాను.

( మైక్ కట్ చేయబడింది)

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఎల్ఏక్యూలో ఒక ప్రశ్న అనుమతించారు. స్పెసిఫికల్లీ ఇడుపులపాయ భూములకు సంబంధించి వాటి అభివృద్ధికి సంబంధించిన చర్యల గురించి ప్రధానమైన ప్రశ్న వేశారు. అక్కడ ఉన్న భూమి ఎంత? ఏఏ సంస్థలకు కేటాయించడం జరిగిందనే వివరాలు చెప్పడం జరిగింది. గౌరవసభ్యులు ఇంకా ఇతరత్రా అంశాలు అడుగుతున్నారు. చెప్పడానికి మాకేమీ అభ్యంతరం లేదు కానీ ఎల్ఏక్యూలోనే సమాచారమంతా కావాలంటే చాలా కష్టం. కావాలంటే ఈ అంశం చర్చించిన తర్వాత ల్యాండ్ మీద డిస్కషన్ వస్తుంది. తెలుగుదేశం పార్టీకి మాట్లాడే అవకాశం వస్తుంది కావున అప్పుడు మాట్లాడమనండి. అప్పుడు తప్పకుండా మేం సమాధానం చెబుతాం. ఈ చట్టం గురించి గతంలో ఈ సభలో కూలంకషంగా చర్చించడం జరిగింది. కేవలం 9/77వ చట్టం ఈ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అతిక్రమించినవారిని శిక్షించడానికి తెచ్చిన చట్టం కాదని చాలాసార్లు చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో భూముల్ని వెనక్కు తీసుకున్న ప్రక్రియ చాలా వేగవంతంగా సాగుతోంది. దానిని మీరు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈ కార్యక్రమం సజావుగా సాగుతోంది. ఎవరికీ ఆపాదించడానికి ఇందులో ఏమీ గొప్ప విశేషాలు లేవు. ఆదర్శంగా తీసుకొన్న అంశంగా ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యాన్ని ప్రజలంతా హర్షిస్తున్నారు. దీనిని రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూడవద్దని మనవిచేస్తున్నాను.

MR.SPEAKER: We will take it up in short discussion. జనార్ధనరెడ్డిగారూ, మీరు ఒక నిమిషం వినండి.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, నేను అడిగినదానికి సమాధానం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ః జనార్ధనరెడ్డిగారూ, మీరు ఒక్క నిమిషం ఆగి వినండి. You can ask. But you kindly listen to me. When the question has been admitted, ఈ అంశం అనేక సందర్భాలలో చర్చకు వచ్చింది. It has been discussed here. Now what you ask is only in what form it is being developed? మీరు ఇప్పుడు అడిగిందేమంటే, in what form the area has been developed? ఏవిధంగా చేస్తారనే ప్రశ్న అంతకు ముందు ఈ సభలో చర్చకు రాలేదు. మీరు వేసిన ప్రశ్నలో కూడా అదే ఉంది. The Minister has tried to reply to that. The other issues connected to that have already been discussed in this House many a time. You cannot continue like that. If there is anything specific with regard to development of that area, you please ask.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఒకసారి నా ప్రశ్న వినండి. ఇడుపులపాయలో పేదలకు పంపిణీ చేసిన వ్యవసాయ భూములను ఏవిధంగా అభివృద్ధి చేయనున్నారు? పేదల భూములను అభివృద్ధి చేస్తున్నారా, పెద్దల భూములను అభివృద్ధి చేస్తున్నారా? మేం అడిగింది పేదల గురించి, వారి భూములనెలా అభివృద్ధి చేస్తున్నారు? ఇందిరమ్మ ప్రాజెక్టులు కట్టాలనే ఉద్దేశంతో మీరున్నారు. ఆ భూమిలో ఐఐఐటీలు, ఇండస్ట్రియల్ పార్క్‌లు పెడుతున్నామంటున్నారు. తరువాత ప్రశ్న ఎంత విస్తీర్ణం గల భూమిని పంపిణీ చేశారు? అధ్యక్షా, నేను మాట్లాడిన దానికంటె మీరు మాట్లాడినది ఎక్కువ వస్తుంది.

MR.SPEAKER: Again you are trying to deviate. మీరు మాట్లాడిన ప్రతి అంశం మీద, I am not intervening. I am only trying to facilitate and enlighten you.

(శ్రీ నాగం జనార్ధనరెడ్డినుంచి అంతరాయం)

జనార్ధనరెడ్డిగారూ, మీరు దయచేసి వినండి. ఈ ప్రశ్న, ఈ ఇస్యూ అనేక సందర్భాలలో ఈ సభలో చర్చకు వచ్చింది. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయం తరువాత మరలా భూముల మీద చర్చ ఉంది. Inspite of that, this question has been admitted. It is a fact. మీరు ఏ ఉద్దేశంతో అడిగారంటే ఆ ల్యాండ్‌ను అభివృద్ధి చేసే దాని గురించి అడిగారు. That is the reason as to why it has been admitted. అంటే ఒకసారి క్వొశ్చన్ అవర్‌లో వచ్చిన ప్రశ్న మరోసారి చర్చకు రాదనే విషయం మీకు తెలుసు. ఒకసారి వచ్చిన ప్రశ్న మరలా ఇంకొకసారి రాదని మీకు బాగా తెలుసు. But inspite of that, it has been accepted. You have to understand that.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, దీని విషయమై ఏడాది క్రితం నేను అడిగాను గానీ, ఐఐఐటీ లేకపోతే ఎకో పార్క్ గురించి నేను అడగలేదు. ఆ విషయాన్ని నేను ప్రశ్నలో అడిగిన పాపాన పోలేదు. మంత్రిగారు అదే విధంగా తప్పుపడుతున్నారు. నేను అడిగిన ప్రశ్నలో 'బి' ఏమంటే ఎంత విస్తీర్ణంగల భూమిని పంపిణీ చేశారు; లబ్ధిదారుల సంఖ్య ఎంత? ఆ సంఖ్య మంత్రిగారు చెప్పారా? వారి లిఖిత సమాధానంలో కూడా రాలేదు. ఇక 'సి' ప్రభుత్వం ఇటీవల స్వాధీనపరచుకున్న అసైన్డ్ భూములకు సంబంధించిన వారిలో ఎంతమందికి భూమిని పంపిణీ చేశారు? ఇక 'డి' ఆ భూములను లబ్ధిదారులకు అప్పగించారా? ఇ. ఆ భూములలో అభివృద్ధి పనులను చేపట్టారా? ఆ భూమి పేదలకు సంబంధించింది. ఇప్పుడు టైమ్స్ ఆఫ్ ఇండియాలో పెద్ద ఆర్టికల్ వచ్చింది. అక్కడున్న షెడ్యూలు జాతులవారినందరిని డిస్‌లొకేట్ చేసి తరిమివేసినట్లు వచ్చింది కావున ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టుకోవద్దా సార్.

మిస్టర్ స్పీకర్ః సమాధానం చెబుతారు.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వంనుంచి సమాధానం రాబట్టుకోనివ్వండి. హైకోర్టు వాలంటరీ డిస్‌క్లోజర్‌కు సంబంధించి ఏమైనా సస్పెండ్ చేసిందా? దానికి కూడా సమాధానం చెప్పాలి. స్వాధీనంచేసినవారు ఎవరని అడిగినా ఆ పేర్లు మంత్రిగారి వద్ద లేవు. ముఖ్యమంత్రిగారి పేర్లు ఉంటే ఈ సభలో చదవకూడదా?

MR.SPEAKER: Again, it is only a repetition. Minister garu, do you want to add anything more?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, అమెండ్ చేసిన విషయంమీద హైకోర్టులో వ్యాజ్యం ఉన్న మాట వాస్తవమే. దానిలో ఎలాంటి స్టే హైకోర్టు ఇవ్వలేదు. దానిగురించి హైకోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. ఆయా భూములను ఏ ఏ సంస్థలకు కేటాయించామో చెప్పాం . చెప్పినపుడు ఇతర లబ్ధిదారులకు ఇచ్చే అవకాశం లేదు. ఆ సమాధానం ప్రశ్నలోనే ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతం అయిన భూములను పెద్దఎత్తున రెజ్యూమ్ చేసి, పంపిణీచేసే కార్యాక్రమం ఇప్పుడు పెద్దఎత్తున సాగుతుంది. ఆ వివరాలు కావాలంటే డే టు డే ప్రోగ్రెస్ కూడా వారికి అందజేయడానికి నాకు అభ్యంతరమేమీ లేదు. ల్యాండ్స్ రెజ్యూమ్ చేసుకున్న విషయంలో ఆ వివరాలన్నీ తెలుగుదేశం పార్టీతో సహా అన్ని పార్టీలకు ఏ ఏ జిల్లాలో ఎంతెంత భూమి పంపిణీ చేశామో సర్వే నంబర్లతో సహా వారి ముందు ఉంచడానికి నాకు ఇబ్బంది ఏమీ లేదని మనవిచేస్తున్నాను.

ఉ.10.40

(అంతరాయం)

## సచివాలయ భవనాలలో నాసిరకంగావున్న డి, హెచ్ బ్లాకుల నిర్మాణం

ప్రశ్న నెం .20(7794)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2004 సంవత్సరంలో నిర్మితమైన సచివాలయం డి, హెచ్ బ్లాకులలోని పై అంతస్థుల నుండి నీరు లీకేజి అవతున్నందువల్ల కొన్ని విభాగాలలోని రికార్డులు పాడైపోతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ బ్లాకుల నిర్మాణంలో నాణ్యత, ప్రమణాలను పాటించనట్టి కనస్ట్రక్షన్ కంపెనీలపై తీసుకున్న చర్య ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి.జీవన్‌రెడ్డి):**

అ మరియు ఆ) అధ్యక్షా, లేదండి, సచివాలయంలోని డి, హెచ్ బ్లాకులలో పై అంతస్థుల నుండి నీరు లీకేజి అవడం వల్ల ఆ విభాగాలలోని రికార్డులు పాడవలేదు. టాయిలెట్స్ నుండి తరచుగా పైపు జాయింట్లు చోక్ అవడం, పైపు లైన్ల దైనందిన నిర్వహణ సమస్యలవల్ల అంతేగాక, జాయింట్లు వ్యాకోచించడం వల్ల కొన్ని లీకేజిలను/చెమ్మగిల్లడం గమనించడమయింది హెచ్.బ్లాకులోని లోపాలను సరిచేయడమయింది డి.బ్లాకులోని లోపాలను సరిచేయడమవుతున్నది. కాంట్రాక్టర్లకు నోటీసు ఇవ్వడమయింది.

మిస్టర్ స్పీకర్: దేవినేని రాజశేఖర్,

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా,,.................

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: 10 నిమిషాల లోపు ల్యాండ్స్ మీద చర్చ ప్రారంభం కాబోతుంది, 10 నిమిషాలు ఓపిక పట్టండి, మీరే స్టార్టు చేస్తారు, అరగంట టైము ఇస్తాను. Ample opportunities have been given. That is enough. ప్రతి ప్రశ్న దగ్గర గంట లు,గంటలు చేస్తే ఎజండా ఎట్లా పూర్తి అవుతుంది. Immediately, after question hour, we will take up short discussion on lands. మీరు అన్ని చాలా వివరంగా మాట్లాడడానికి 15 నిమిషాలు లోపల ఈ అంశం చర్చకు రాబోతుంది. మళ్లీ పట్టింపు ఎందుకు? Immediately after this, the next item is only on lands. ఎట్లా ఏమిటి? నేను చెప్పాను కదా మార్గం, 15 నిమిషాలలో ల్యాండ్స్ మీద స్టార్టు కాబోతుంది. That is enough. మీరు ఈ రోజు చూడండి ప్రతిప్రశ్న దగ్గర ఒక అంశాన్ని లేవనెత్తడానికి మాట్లాడడానికి స్కోపు వున్న సమయంలో మళ్లీ దీనిపైన వెళ్లడం అన్నది, it is not good. You can speak in the short discussion. ఇప్పుడు దీనివలన వారి ప్రశ్న పోతుంది. Question hour will be finished in another ten minutes. 10 నిమిషాలలోక్లోజ్ చేయాలి, అవకాశం ఉన్న సమయం లోపల మళ్లీ పట్టింపు ఎందుకు. Now, we will leave it here. Janardhana Reddy Garu, immediately, after tea break, you will be given opportunity. You have an option. In the short discussion, you can talk on issues related to lands. You will be given opportunity. It is with great difficulty that we have the House in order now. Let us continue for a while. Please let us leave it here now. Yes, Devnineni Rajasekhar garu,

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TDP)

DR.N. JANARDHANA REDDY: It is my question.

MR.SPEAKER: I am not disputing. I am only trying to tell you that you will have ample opportunity from 11.00 a.m. You can speak elaborately. You will be given 1/2 hour time. All issues related to lands could be raised. Otherwise, it would be merely a repetition. When I have already said that today you have an option of raising the issue while speaking in the short discussion, you should understand. We will take it up in the short discussion. Yes, Devineni Rajasekhar Garu.

(INTERRUPTIONS)

It is only a matter of ten minutes. You will have ample opportunity to take it up. Please understand now. Let the House proceed and take up its business. There is one more question. After that, immediately, we will take up the issue on lands. You will be the first speaker. That is enough now. If we got stuck at every question for hours together, how can we complete the agenda? I am not stopping you Janardhana Reddy Garu. You will be given opportunity. The discussion is coming up.

(INTERRUPTIONS CONTINUED)

When I have provided you with the provision, why do you insist on this? I am sorry. If nobody wants to listen to the Chair, then how can we function? We will take up the issue on lands in 15 minutes. No, I am sorry. Unless all of you cooperate, how can we function? You will be given ample time. Whoever raises from your party, they will take it up. Now, kindly cooperate. If you do not want to listen, I have to stop here now. I have to close the question hour here. Kindly cooperate.

(INTERRUPTIONS FURTHER CONTINUED)

DR.N. JANARDHANA REDDY: It is my question sir.

MR. SPEAKER: I am not at all disputing with that. The Minister has answered about the issue pending in the courts and also about the programmes being taken up. If you want to still raise any other issue, you can raise it in the short discussion.

As far as the development of land is concerned, he has spelt out. The court issue, he has spelt out. That is what you wanted and you got it. You leave it here.

DR.N. JANARDHAN REDDY: He is misleading the House Sir.

MR.SPEAKER: Unnecessarily, the Member is losing his question. It is already 10.45 a.m. In another fifteen minutes, we will take up the short discussion. Please cooperate.

(INTERRUPTIONS)

Devineni Rajasekhar Garu, your question is deemed to have been answered. Now, tea break for ten minutes.

(Then the House adjourned at 10.46 a.m.)

(The House re-assembled at 11.15 a.m. after the Break, with Hon'ble Speaker in the Chair)

(The Members belonging to Telugu Desam Party were on their legs)

MR.SPEAKER: I have to complete Condolence Motion. I will just go through that. We are on the Condolence Motion. I request all the members to please be seated.

جناب سید احمد پاشاہ قادری۔ آپ کے زیز لوشن میں ایک امینڈ منٹ ہے۔ پولیس فائرنگ میں جو لوگ مرے ہیں انکو بھی انکلوڈ کر لیا جائے۔

## సంతాప తీర్మానములు

**2. మక్కామసీదు బాంబు పేలుడులో మరణించిన వారి స్మృతి పట్ల**

"This House places on record its deep sense of sorrow for the persons killed in the Mecca Masjid Bomb blast and conveys its deep sense of sympathy to the members of the bereaved families and also to the members who passed away in that connection on that day",

**2. 2007, జూన్ నెలలో సంభవించిన వరదలలో మరణించిన వారి స్మృతి పట్ల**

"This House places on record its deep sense of sorrow for the persons killed in the recent floods occurred in June, 2007 and conveys its deep sense of sympathy to the members of the bereaved families"

**3. ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎం. రామచంద్ర రావు గారి స్మృతి పట్ల**

"This House places on record its deep sense of sorrow at the demise of Sri M.Ramachandra Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri M.Ramachandra Rao was representing as M.L.A. from Khairatabad Assembly Constituency, Hyderabad District during 1983-85. He served as Sarpanch and Chairman of Kukatpally Municipality. He served as Labour Minister in Sri N.T.Rama Rao's Cabinet. He has tried for the development of his Constituency. He passed away on 11th July, 2007 at the age of 74 years.

Let us observe silence for two minutes as a mark of respect to the departed souls.

(The House observed silence nem con for two minutes)

Mr. Speaker: All the papers are deemed to have been laid on the Table. All Government motions are deemed to have been moved.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Report and Accounts of the Andhra Pradesh State Minorities Finance Corporation Limited for the year 2001, in compliance with Section 619-A of the Companies Act, 1956 along with reasons for delay, and

2. A copy of the 43rd Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2004, in compliance with Section 619(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ తీర్మానము
## (కమిటీ మెంబర్ల నియామకము గురించి)

DR. Y.S.RAJASEKHARA REDDY, LEADER OF THE HOUSE: Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be members of the Committee on Public Accounts for the year 2007-2008",

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate 5 members from Legislative Council to be on the Committee on Public Accounts of this House for the year 2007-2008",

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be members of the Committee on Estimates for the year 2007-2008",

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate 5 members from Legislative Council to be on the Committee on Estimates of this House for the year 2007-2008",

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be members of the Committee on Public Undertakings for the year 2007-2008", and

"That this House recommends to the Andhra Pradesh Legislative Council that they do agree to nominate 5 members from Legislative Council to be on the Committee on Public Undertakings of this House for the year 2007-2008".

MR.SPEAKER: Motions moved.

I have an announcement to make.

**ప్రకటన** (పిఎసి, పియుసి మరియు ఎస్టిమేట్స్ కమిటీలకు సభ్యుల ఎన్నిక గురించి)

MR.SPEAKER: In accordance with the regulations made by me for the conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and the Committee on Public Undertakings for the year 2007-2008.

Last date for filing of nominations : 3.00 p.m. on 21.7.2007 (Saturday)

Date of Scrutiny of Nominations : At 11.00 a.m. on 23.7.2007 (Monday)

| | | |
|---|---|---|
| Last date for withdrawal of candidatures | : | 3.00 p.m. on 24.7.2007 (Tuesday) |
| Date on which a poll shall, if necessary, be held | : | 9.00 a.m. to 2.00 p.m. on 26.7.2007 (Thursday) |

MR.SPEAKER: Now we will be taking up Short Discussion on Government Lands and related issues, including recommendations of Sri Koneru Ranga Rao Committee.

جناب اکبرالدین اویسی۔ Zero Hour دیتے ہوئے۔

جناب اسپیکر۔ لنچ کیلئے سوچا تھا لیٹ ہوگیا۔

**సభా కార్యక్రమము** (ఇడుపులపాయలోని ముఖ్యమంత్రిగారి ఎసైన్డ్ భూములను గురించి)

MR.SPEAKER: We will take up because we are supposed to take it up. We will take up Zero Hour from tomorrow. Kindly cooperate. Who is speaking on the Land issue?

DR. N.JANARDHAN REDDY: I did not get any answer.

MR.SPEAKER: On that aspect I made it very clear.

DR.N.JANARDHAN REDY: This is a general issue. Protest Sir.

ఉ.11.20

MR.SPEAKER: Please bear one thing in mind. The question of protest comes when you are not satisfied with the answer or when you have not been given answer to your satisfaction. But in this particular case there are two issues. One issue was has been discussed in the House many a time.

DR.N.JANARDHAN REDDY: No Sir.

MR.SPEAKER: It was. But your question was very specific. As far as the development of the area was concerned...Please listen to me. మీరు డెవలప్‌మెంట్ గురించి అడిగారు. Otherwise the matter has been discussed. ఒక అంశాన్ని ప్రతి సారి మాట్లాడడం అంటే, స్కోప్ ఉండదు. Since you wanted development, that question has been taken up because development issue was related.జనార్ధనరెడ్డిగారు దయచేసి వినండి. మీరు అడిగినది డెవలప్‌మెంట్. ప్రభుత్వం ఏ విధంగా డెవలప్ చేస్తారో వారు చెబుతారు. You are not happy with that type of development. I also made it clear that if there is any further suggestion or advice on the development to be taken, on that please. ఇప్పుడు 11 గంటలకు భూములకు సంబంధించిన అంశాన్ని టేకప్ చేస్తాము. అందులో అడగడానికి సమయాన్ని వినియోగించుకోండి. You avail that

opportunity. Instead of protest you can elaborate it. You have an option on that. Why should the matter end up in protest when you have opportunity to speak?

DR. N.JANARDHAN REDDY: That is a different issue.

( అంతరాయం )

MR.SPEAKER: Where are we heading? Where is the House heading? When I am giving an opportunity, where is the need to protest? You will be given half an hour to speak. I asked you to speak on it. Nobody is stopping you from speaking. You have an opportunity to speak. Avail yourself of that opportunity. You have to split the time. Whatever time is there, you kindly split it. That will be given. You know the time begins now.

DR.N.JANARDHAN REDDY: This is protest.

MR.SPEAKER: Well, you avail the opportunity to speak in whatever way. I leave it to your discretion. Short Discussion will begin now.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః షార్ట్ డిస్కషన్ కాదు. నేను ఒక ప్రశ్న అడిగాను. ' ఇడుపులపాయ ' ఎస్టేట్ గురించి, దానిలో అసైన్‌మెంట్ ల్యాండ్ గురించి అడిగాను.

MR.SPEAKER: I told you very clearly. How will we continue? It is not a question of one minute or ten minutes. You have to appreciate that you got scope to speak. మాట్లాడే స్కోప్ ఉంది. Telugu Desam Party will be given. అప్పుడు సమయాన్ని వినియోగించుకోండి. తెలుగుదేశం పార్టీకి ఇవ్వడం జరిగింది. మీరు 5,10 నిమిషాలు మాట్లాడిన తరువాత దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడతారు. Devender Goud Garu will speak if there are other issues.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః దానిలో ఒకటే క్లియర్‌గా మంత్రిగారిని సమాధానం అడిగాను. లబ్దిదారులు ఎవరు? ఎవరు సరెండర్ చేశారు? సెక్షన్‌లోని ఏ రూల్ ప్రకారంగా సరెండర్ చేశారు? ఏ విధంగా సరెండర్ చేశారు? 1977 పి.ఓ.టి. యాక్ట్‌ని అమెండ్‌మెంట్‌కన్నా ముందు సరెండర్ చేసినప్పుడు ఆ చట్టం వారికి ఎందుకు వర్తింపచేయలేదు. ఒరిజినల్ అసైనీ ఎవరూ దొరకలేదని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. అందులోని వారందరూ ట్రైబల్స్, ఎస్.సిలు ఉన్నారు. చుట్టూ కాంపౌండ్‌వాల్ కట్టారు. దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేని పరిస్థితి ఉంది. తమ ద్వారా ఒకటే అడుగుతున్నాను. రాష్ట్రాన్ని ఏలే ఒక ముఖ్యమంత్రి ఈ రోజు ఇంత పెద్ద ఎత్తున 305 ఎకరాల అసైన్డ్ ల్యాండ్‌ని ఏ చట్ట ప్రకారంగా కొనుగోలు చేశారు.

MR.SPEAKER: You just want to create some disorder. Nothing more than that. The reply was very specifically given.

డా.ఎన్. జనార్ధనరెడ్డిః ఆ వివరాలు ఏవీ కూడా అందించనందుకు చట్టాన్ని ఉల్లంఘన చేసినందుకు, ఏ చట్టాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయనందుకు, ఈ పేదవారికి అన్యాయం జరుగుతున్నందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు )

SRI N.RAGHUVEERA REDDY: It is very unethical. ఏమీ బాగా లేదు. క్వశ్చన్ అవర్ అయిన తరువాత మీరు పదే పదే చెప్పారు. భూములకు సంబంధించి తెలుగుదేశం పార్టీ వారు ఇప్పుడు మాట్లాడాలి. అలా తెలిసినా నీరు బురద చల్లారు. ప్రశ్న వేసింది ఏమి? మంత్రిగారు లేరు. ఈ రోజు వారు 'ఏ' గ్రూప్‌లో ఉన్నారు. వారు కౌన్సిల్‌లో ఉండవలసిన అవసరం ఉంది. కాబట్టి అక్కడ ఉన్నారు. కేవలం రాజకీయ లబ్ధి పొందాలని, టి.విలో, పేపర్లో గొప్పగా ప్రొటెస్ట్ చేసేటట్లు చెప్పాలని తప్ప మరొకటి కాదు. తమ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, మీ అధికారాన్ని ప్రశ్నించే అధికారం లేదు. మిమ్ములను ప్రశ్నించే అధికారం లేదు. ఈ ప్లాట్‌ఫార్మ్‌ని, అసెంబ్లీని వారి రాజకీయలబ్ధి కోసం ఉపయోగించుకోవడానికి అనుమతి ఇవ్వడం ఏ మాత్రమూ మంచిది కాదు. ఈ విధంగా చాలా సందర్భాలలో కూడా మాట్లాడడం జరిగింది. మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ పర్టికులర్ ఇష్యూ సెపరేట్‌గా డిస్కషన్‌కి పెట్టినా మాకు అభ్యంతరం లేదని చెప్పారు. ఈ పద్ధతిలో ఈ విధంగా వారికి అనుమతి ఇవ్వడం కరెక్ట్ కాదని మా భావన.

MR.SPEAKER: Short Discussion has commenced on Government lands and related issues including recommendations of Sri Koneru Ranga Rao Committee.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః అధ్యక్షా, కొత్త మంత్రివర్గ సభ్యులు వచ్చారు. మంత్రివర్గ విస్తరణ తరువాత మొదటి సభ జరుగుతోంది. కొత్త మంత్రులను సభకు పరిచయం చేయవలసిన సాంప్రదాయం ఉంది.

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు సభలోకి ప్రవేశించారు )

MR.SPEAKER: Well, it is a suggestion made. It is good. But Condolence Motion was taken up on the first day. There was pandemonium on the second day. Today is third day. As we are almost half way through and most of the members are known, and if you still insist

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః గౌరవసభ్యులు చెప్పింది కరెక్ట్. కొంత మంది మంత్రులు కౌన్సిల్‌లో ఉన్నారు. కొంత మంది ఇప్పుడు ఇక్కడ ఉన్నారు. తమరు అనుమతి ఇస్తే రేపు ఉదయం కొత్త మంత్రులందరిని ఇక్కడకు రావలసిందిగా రిక్వెస్ట్ చేస్తాము. రేపు వారందరిని పరిచయం చేస్తే సరిపోతుంది.

MR.SPEAKER: You have to complete it by half an hour, as suggested by you.

## లఘు చర్చ
## ప్రభుత్వ భూములు, కోనేరు రంగారావు కమిటీ సిఫారసులతో సహా తత్సంబంధిత అంశాలపై

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఒక ప్రధానమైన సమస్య. ముఖ్యంగా శాసనసభలో దీని మీద బహుశా, భూ సమస్యల మీద జరిగిన చర్చలు, ఇంక ఏ సమస్య మీదా ఈ 12వ శాసనసభలో జరిగి ఉండదు. చాలా సమస్యలు చాలా సందర్భాలలో చర్చకు వచ్చాయి. ఈ మధ్య కాలంలో తమరు కూడా చూస్తున్నారు. రాజకీయపార్టీలుగా మేము, ప్రత్యేకంగా వామ పక్షాలు ఈసారి భూ సమస్యల మీద అనేక ఉద్యమాలు చేపడుతున్న సందర్భంలో ఈ రోజు చర్చకు వచ్చింది. చర్చ కొంత ఫలప్రదంగా ఉండాలని కోరుతున్నాను. ఎందుకంటే, అత్యంత పేద వర్గాలకు ముఖ్యంగా ఉండడానికి ఇల్లు లేకుండా ఉంటె, ఏదో కొద్ది భూమి

దొరుకుతుందనే ఆశతో చూస్తున్న సందర్భంలో ప్రభుత్వం నుండి కొంత పాజిటివ్‌గా ఒక పాలసీగా వారికి అనుకూలంగా ఉండే పద్ధతిలో ఒక జవాబు రావాలని కోరుతున్నాను. లక్షలాది మందికి సంబంధించిన అతి ప్రధానమైన సమస్యగా ఈ శాసనసభలో చర్చ తరువాత మాకు ఎంతో కొంతయినా పరిష్కారం దొరుగుతుందని ఆశిస్తున్నాము. మా సమస్యకు తగు విధంగా చర్చా సరళి ఉంటుందనీ, అదే విధంగా ప్రభుత్వ స్పందన కూడా ఉంటుందని నేను ఆశిస్తున్నాను.

ఉ.11.30

అధ్యక్షా, ఈ రోజు ముఖ్యంగా మీకు తెలియనిది కాదు. మొత్తం భారత దేశంలోనే బహుశా ఈ భూ సమస్యలపైన పోరాటం చేసిన చరిత్ర మన ప్రజానీకానికి వున్నది. మన యొక్క స్వాతంత్ర్య పోరాటం నుంచి కూడా భూసమస్యల కోసం చాలామంది అనేక రకాలైన ఉద్యమాలు తీసుకున్నారు. దానిలో ప్రధానంగా హైదరాబాదు స్టేట్‌లో ఆరోజు తీసుకున్న భూపోరాటం అనేది మొత్తం యావద్భారత దేశ దృష్టిని ఆకర్శించిన సందర్భాన్ని మనం చూశాము. ఆ రోజు కమ్యూనిస్టులు సంస్థానాల విముక్తి కోసం ఒకవైపు, పేద వారికి భూమి తీసుకురావాలని మరోవైపు వారు చేపట్టిన పోరాటాల ఫలితంగా కొంతవరకు భూ సమస్యలకు ఆ రోజే పెద్దలు బూర్గుల రామకృష్ణా రావు గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడగానే ఈ భూసంస్కరణ చట్టాలను మొట్టమొదట మొత్తం భారత దేశంలోనే తీసుకువచ్చిన ఘనత కూడా మన రాష్ట్రానికే దక్కింది. ఆ విధంగా కమ్యూనిస్టులు నాలుగువేల పైన ఆపోరాటంలో చనిపోయారు ఆ పోరాటంలో. అంత పెద్దయెత్తున పోరాటం జరిగింది. దానిలో ఒకసారి చూస్తే ఆ టైంలో ఒక్కొక్క భూస్వామి దగ్గర వేలాది ఎకరాల భూములుండేవి. ముట్నూరు రామచంద్రా రెడ్డి గారు కానివ్వండి, ప్రతాప్‌రెడ్డి గారు కానివ్వండి, రామచంద్ర రావు గారు కానివ్వండి వేల ఎకరాల పొలాలు పెట్టుకొని ప్రజలను హింసిస్తూ అనేకరకాలైన బాధలకు గురి చేస్తూన్న సందర్భంలో ఆనాడు కమ్యూనిస్టులు చేపట్టిన సాయుధ పోరాట ఫలితంగా ఆ రోజు పది లక్షల ఎకరాల భూములు పంచడంజరిగింది. ఆతరువాత వచ్చిన ప్రభుత్వాలు వాటన్నింటినీ గుర్తించి ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఆ రోజులలో టెనెన్సీ యాక్ట్ తీసుకొచ్చారు. అది నేను రెవిన్యూ మినిస్టర్‌గా వున్నప్పుడు చూశాను. దానిపై సుప్రీం కోర్టు ఫుల్ బెంచ్ చేసిన అబ్జర్వేషన్ కూడా చూశాను. They told this is one of the progressive acts done by a State. అని చెప్పి పేదలకు చాలా అనుకూలంగా దానిని ఒక ప్రముఖమైన చట్టంగా మేం గుర్తిస్తున్నామని వారు చేసిన కామెంట్ కూడా చూశాను. ఆ విధంగా ల్యాండ్‌కు సంబంధించినంతవరకు మన శాసనసభలోనే ఎవరు తెచ్చారన్నది అప్రధానం. ఇక్కడ మనం తీసుకొచ్చిన ప్రతి సందర్భంలో పేదలకు అనుకూలంగా వుండాలని తేబడ్డాయి. ఆ తరువాత 1975లో తీసుకొచ్చిన ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను చాలా ఎఫెక్టివ్‌గా తీసుకొచ్చారు. దాని ఫలితాలు చాలా దక్కుతాయనుకున్నాను. అల్టిమేట్‌గా ఏచట్టం తీసుకొచ్చినా నియర్లీ నాకు తెలిసినంతవరకు పేదవారికి భూములు చెందాలనే వుద్దేశంతో ప్రోగ్రెసివ్‌గా తయారు చేసిన చట్టాలు ఒక పది వరకు మన శాసన సభలోనే చేసిన చట్టాలున్నాయి. కాని అమలులో మాత్రం అవకతవకల మూలంగా అనుకున్నంతగా భూములు పేదల చేతుల్లోకి పోలేకపోయాయి. అడ్మినిస్ట్రేటివ్ హర్డిల్స్, లీగల్ హర్డిల్స్ కారణంగా ఎంతైతే వారికి చేరాలో అంత చేరలేదని నేను చెప్పదలచుకున్నాను. ఆ విధంగా ఈ రోజు జరుగుతున్న కార్యక్రమాలు కూడా చాలా ఇంపార్టెంట్. మనిషి ఏదైనా ప్రొడ్యూస్ చేయగలడు . కాని భూమిని మాత్రం ప్రొడ్యూస్ చేయలేడు. అందువల్ల వున్న భూమిని చాలా ఎఫెక్టివ్‌గా ఉపయోగించుకోవాలి. ఎందుకంటే ఈ రోజు మనకు భూమే జీవనాధారం. రైతులకు, రైతు కూలీలకు జీవనాధారంగా వున్నది. ఈ నాడు భూమి 70 శాతం మంది ప్రజానీకానికి జీవనాధారంగా వున్న సందర్భాన్ని మనం చూస్తున్నాము. What is your policy with regard

to poor people? ఎంతోమంది భూమిపై ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగించడం జరుగుతున్నందున నేడు భూమికి ఎంతో ప్రాముఖ్యత వున్నది. దానిని అందరికీ సమానంగా పంచిపెట్టే పద్ధతిలో పేదలకు అనుకూలంగా శాసన సభలు చట్టాలు చేయాలని రాజ్యాంగపరంగా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎప్పుడైతే భూమిని పెద్దయెత్తున పేద వర్గాలకు వ్యవసాయానికి, ఇళ్లస్థలాల కోసం ఇచ్చే ఆలోచన చేయనంత కాలం పేద ప్రజల వలసలు చాలా పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలనుంచి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరుగుతున్నాయి. ఒక ఎస్టిమేషన్ ప్రకారం వచ్చే 15 సంవత్సరాలలో రాష్ట్రంలో 50 శాతం ప్రజలు పట్టణ ప్రాంతాలకు చేరిపోతారు. కనుక పట్టణ ప్రాంతాలలో ని 50 శాతం ప్రజల అవసరాలకు అనుకూలంగా, అనుగుణంగా ఏ ప్రభుత్వాలున్నా వాటిని వాడంకలోకి తీసుకురావడానికి అవసరమైన పాలసీలు, విధానాలు పెట్టుకోవాలి. ఆ విధంగా నిరుపేదలకు కనీసం గూడు కట్టుకునే విధంగా వారికి అనుకూలమైన పాలసీలు వుండాలని ఎవరైనా కోరుకుంటాము. కాని జరుగుతున్న వ్యవహారం ఒకసారి చూసినట్లయితే ఈ నాడు పట్టణ ప్రాంతాలలో చాలా ఇండస్ట్రీస్ వస్తున్నాయి. ముఖ్యంగా ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతున్నది. మనం ఇండస్ట్రీస్ పెట్టుకున్నప్పుడు ఖచ్చితంగా దానికి వచ్చే వర్కర్స్, ఉద్యోగస్తులు వస్తారు. ఆ విధంగా సర్వీస్ సెక్టార్ కూడా విపరీతంగా పెరుగుతుంది. ఆ సర్వీస్ సెక్టార్‌కు కావలసిన మ్యాన్‌పవర్ రావడంతో కామన్ యుటిలిటీ పర్పస్‌కు కావలసిన ల్యాండ్స్ అన్నీ ప్రిజర్వ్ చేసుకోవాల్సిన అవసరముంటుంది. వాటిని ఐడెంటిఫై చేసుకోవాల్సి వుంటుంది. కాని దానికి సమగ్రమైన విధానమంటూ మన రాష్ట్రంలో లేకపోవడం చాలా దురదృష్టం. ఆ విధంగా సమగ్రంగా అవసరాలను గుర్తించుకొని దానికి కావలసిన విధానాన్ని మనం రూపకల్పన చేయలేకపోతున్నాము. మా జిల్లానే ఒకసారి చూసినట్లయితే చాలా ఇండస్ట్రీస్ పెట్టారు. నా ఓన్ కాన్‌స్టిట్యుయన్సీలోనే ఆసియాలోనే అతి పెద్ద స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్లాన్ చేసినప్పుడు అందులో పనిచేసే వర్కర్స్ కాని అక్కడ పని చేసే ఉద్యోగస్తులకు కాని ప్రొవిజన్స్ లేవు. దానితో వారు ఎక్కడికి పోవాలి? అందువల్ల గవర్నమెంట్ ల్యాండ్ ఎక్కడ ఖాళీ వుంటే అక్కడికి పోయి ఒక గుడిసెనో, ఒక చిన్న రూమో కట్టుకున్నారు. అధికారులు దానిపై సరిగా స్పందించక వారిని నానా ఇబ్బందులు పెట్టడం అనేది కంటిన్యూగా జరుగుతున్న వ్యవహారం. వాటిని రెగ్యులరైజ్ చేయడానికి కాను ఒక లక్షా 36 వేల మందికి మరియు కొత్తగా కొంతమందికి పట్టాలిచ్చే కార్యక్రమం చాలా మటుకు మా టైంలో చేసుకుంటూ వచ్చాము. వలసలు ఇక్కడే కాకుండా రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. అలాంటప్పుడు ప్రభుత్వంలో ఎవరున్నా వాటి కోసం కంటిన్యువస్ ప్రాసెస్‌గా ఆలోచన చేసి పేద ప్రజానీకానికి పట్టాలిచ్చే కార్యక్రమాలు తీసుకోవాలి. ఈనాడు మేం చేపట్టిన ఉద్యమం, అదేవిధంగా లెఫ్టిస్టులు పెద్దయెత్తున ఉద్యమాలు చేపడుతున్నారు. వాటికి ప్రజల్లో మంచి స్పందన వస్తోంది. ఎందుకు? ఆ ఉద్యమంలోకి ప్రజలు ఎందుకు గుమికూడి పాలుపంచుకుంటున్నారన్నది ప్రభుత్వం ఆలోచన చేయకుండా ఏ విధంగా ఆ ఉద్యమాన్ని అణచాలని, ఏ విధంగా ప్రజలు అందులో పాల్గొనకుండా చూడాలని ఆలోచిస్తూ అగ్రెసివ్‌గా దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా నిలుపుదల చేయాలనే కార్యక్రమం చేపట్టడం చాలా దురదృ ష్టం. ఏకంగా ఒక రాజకీయ పార్టీకి చెందిన ముఖ్య నాయకుణ్ణి తీసుకొళ్లి రాజద్రోహం క్రింద జైల్లో పెట్టే ఆలోచనఈ ప్రభుత్వం ఏ కోణంలో చేస్తున్నదో అర్థం కావడం లేదు. కనుక ఈ ప్రభుత్వం దీనినిఏ విధంగానైనా అణచివేయాలనే వుద్దేశంతో ఎందుకు ముందుకుపోతున్నదో పేదలకు భూ పంపిణీకి చేయవలసిన విధానాలు, పాలసీలు మీరు ఎందుకు చేయడం లేదని నేను అడగదలచుకున్నాను. కనుక మీరు దయచేసి ఆ యాంగిల్‌లో ఆలోచన చేయండి. ఆ విధంగా పేద ప్రజానీకానికి కావలసిన భూపంపిణీకి చర్యలు తీసుకోండి. ఇక కోనేరు రంగారావు గారి నివేదిక గురించి తరువాత మాట్లాడతాను. ముఖ్యంగా ఇళ్ల పట్టాలకు సంబంధించి అర్బనైజేషన్‌కి సంబంధించి ఈ రోజు మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అందులో మేం ఆశించిన సమాచారం లేదు. మొత్తం పేదలకు ల్యాండ్ ఇష్యూ మీద ఏ పద్ధతి అడాప్ట్ చేయబోతున్నారో దానికి

సంబంధించిన సమాచారం లేదు. అందులో చూస్తే బూట్ యాక్ట్ వంటి వాటికి సంబంధించి ఒట్టి ఉపోద్ఘాతాలున్నాయి తప్ప అసలు ఈ మూడేళ్లలో మీరు డిస్ట్రిబ్యూషన్ చేసిన భూములు ఏయే జిల్లాలో ఎన్ని వున్నాయో చెప్పలేదు. ఆ విధంగా మేము అడిగిన వివరాలు ఇవ్వకుండా మేం పేదలకుబ్రహ్మాండంగా భూములు పంపిణీ చేస్తుంటే అపోజిషన్ పార్టీల వారు ఏదో అనవసర రాజకీయం చేస్తున్నామని మాట్లాడుతున్నారు. మీరు పెద్దపెద్ద హోర్డింగులు, బోర్డులు పెట్టుకుంటున్నారు కదా? మీరు ఏయే జిల్లాలో ఎంత మేరకు పేదలకు భూములు పంపిణీ చేశారో మరి ఈ శాసన సభలో చెప్పవచ్చు కదా? ఏయే జిల్లాలో ఎంతమేరకు పట్టాలివ్వడం జరిగింది?

ఉ. 11.40

ఆ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావచ్చు కదా. అసైన్డ్ ల్యాండ్స్ గురించి యాక్ట్ తీసుకొచ్చారు. అది తీసుకొచ్చిన తరువాత ట్రాన్స్‌ఫర్ అఫ్ అసైన్‌మెంట్స్ బ్యాన్ చేసి రిజంప్షన్ పెట్టారు. ఎంత మందికి రిజంప్షన్ పెట్టారు. ఎంత మందికి నోటీసులు ఇచ్చారు. ఇవి చెప్పలేదు. ఇవేవి చెప్పకుండా ఊరికే ఉపోద్ఘాతం ఇచ్చి ఇది అయ్యింది అన్నట్లు మొక్కుబడిగా చెయ్యడానికి వారు చేస్తున్న ప్రయత్నంగా కపబడుతుంది తప్ప ప్రభుత్వానికి సీరియస్‌నెస్ కనిపించ లేదు. ల్యాండ్ ఇష్యూ మీన్స్ ఓవరాల్‌గా అన్నింటికీ సంబంధించిన సమస్య. దీనికి సంబంధించి ఇండస్ట్రీస్, ఎస్.ఇ.జెడ్స్, ఇళ్ల పట్టాలు, అగ్రికల్చర్ ల్యాండ్స్ ఇవన్నీ ఉన్నాయి. కావలసిన అలాట్‌మెంట్స్ ఉన్నాయి, హౌసింగ్ ప్రోగ్రామ్ గురించి, పెద్ద పెద్ద టౌన్‌షిప్స్ గురించి మాట్లాడుతున్నారు. వాటికి ల్యాండ్ అలాట్ చేస్తున్నారు. దీనికి సమగ్రమైన విధానాన్ని చర్చిస్తున్నప్పుడు మీ సమాచారం ఏది? మాకున్న సమాచారాన్ని ఆధారం చెసుకొని మాట్లాడితే ఎట్లా? ఏదో అయిపోయిందని అనిపించుకోవడానికి మీరు చేస్తున్నట్లుగా మీ సమాచారం బట్టి మాకు అర్థం అవుతుంది. దీని పైన సీరియస్‌నెస్ లేదని చెప్పదలచుకున్నాను. మీ పాలసీలు ఏ విధంగా ఉన్నాయో చెప్పాలని నేను అనుకుంటున్నాను. ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక కొత్త విధానానికి అంకురార్పణ చేసారు. గతంలో మేము కూడా ఎక్కడైతే ఇబ్బందికర పరిస్థితులు వచ్చాయో అక్కడ మేము కూడా ఆక్షన్ పెట్టడానికి ప్రయత్నం చేసాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బడ్జెట్‌ను పూడ్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏకంగా తొమ్మిది వేల కోట్ల రూపాయలను గవర్నమెంట్ యొక్క ల్యాండ్స్‌ను ఆక్షన్ చేసి, అది తీసుకొచ్చి బడ్జెట్‌లో పెట్టాలనే సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

ఎటు చూసినా ఆక్షన్ పెడుతున్నారు. పేద వాడికి మాత్రం ఒక్క గజం కూడా ఇవ్వడం లేదు. ఆక్షన్ పెట్టడం, తీసుకెళ్లడం చేస్తున్నారు. జలయజ్ఞం పేరుతో దానిని తీసుకెళ్తున్నారు. యజ్ఞం ఫలితాలు ఏ విధంగా ఉంటాయంటే, యజ్ఞం చేసిన తరువాత అందులోనుండి బూడిద తీసి అయ్యవారు మనకు బొట్టు పెడతారు. ఆ పద్ధతిలో వీళ్ల యొక్క పద్ధతి ఉంది. ఫలితాలు ఏ విధంగా ఉంటాయో తెలియదు. మూడు సంవత్సరాలు అయ్యింది. ప్రతి రూపాయి తీసుకెళ్లి అక్కడ పెట్టారు. మొన్న చూసాము. పొన్నాల లక్ష్మయ్య గారు శ్రీశైలంలో, నాగార్జున సాగర్ కి వెళ్లి గేట్లు ఎత్తడం, పూజలు చెయ్యడం చేసి నా జీవితం ధన్యం అయిపోయిందని ఆయన ప్రకటించుకున్నారు. ముఖ్యమంత్రి గారు నాగార్జున సాగర్ బొమ్మ పెట్టి ఆయన ఫోటో తో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చుకున్నారు. ఇది చూస్తే నాకు ఒక సామెత గుర్తు వస్తుంది. ఎవరికో పెద్ద మనిషికి ఒక ఆలోచన వచ్చింది. తన మొక్కు తీర్చుకోడానికి మిఠాయి షాపు వద్దకు వెళ్లి, దేవుడా! ఈ షాపులో ఉన్నవన్నీ నీకు సంతర్పించుకుంటున్నాను అని చెప్పాడంట. ఆ విధంగా ఉంది. ఈరోజు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, వాతావరణ పరిస్థితులన్నీ అనుకూలంగా మారడంతో ఎటు చూసినా వర్షాలు వస్తున్నాయి. ఆ వర్షాల మూలంగా

జలపాతం నిండితే దానికి ఈయన పూజలు చేసి మా జలయజ్ఞం ఫలితాలు ఈ విధంగా ఉన్నాయంటే మిఠాయి షాపు దగ్గరకు వెళ్లి సంతర్పణ చేసినట్లు ఉంది. జలయజ్ఞం ఫలితాలు సెపరేట్‌గా మనం మాట్లాడుదాము. ఎంత ఖర్చు చేసారు, ఏ విధంగా చేసారు, ఫలితాలు ఏ విధంగా ఉన్నాయి అదంతా మనం డిబేట్ చెయ్యవచ్చు.

ముఖ్యంగా, పేద వర్గాల వారికి ఇవ్వవలసిన స్థలాలు కూడా వాటిని కూడా ఆక్షన్ పెట్టారు. ఆ డబ్బును కూడా తీసుకెళ్లి ఈ జలయజ్ఞంలో పోస్తున్నారు. ఈరోజు మీదగ్గరున్న పాలసీ ఏమిటి? What is the policy with regard to the poor people? హౌస్ సైట్స్ పట్టాల గురించి మీరు ఏమి చెయ్యదలచుకున్నారు? ఎన్ని ఇచ్చారు, ఎన్ని ఇవ్వదలచుకున్నారు, ఏ పద్ధతిలో ఇవ్వదలచుకున్నారో స్పష్టంగా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. హైదరాబాద్ సరౌండింగ్స్‌లో గాని, రంగారెడ్డిలో గాని ఎక్కువ పరిశ్రమలు రావడానికి కారం మన దగ్గర ఉన్నటువంటి గవర్నమెంట్ ల్యాండే. BHEL, IDPL, DRDL లాంటి పెద్ద పెద్ద సంస్థలు వచ్చాయంటే దానికి కారణం గవర్నమెంట్ ల్యాండ్. గవర్నమెంట్ ల్యాండ్ అందుబాటులో ఉంది. ఏ పరిశ్రమ వచ్చినా ఏది వచ్చినా ఇమ్మీడియేట్‌గా మనం అలాట్ చెయ్యగలిగాము కాబట్టి అవన్నీ వచ్చాయి. ఎకనమిక్ యాక్టివిటీకి మన చేతిలో గవర్నమెంట్ ల్యాండ్స్ ఉన్నాయి. ఏదైనా ప్రైమ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ఒక పద్ధతి ప్రకారం కేటాయింపులు చెయ్యడం చాలా అవసరం. ఆ పద్ధతిని మనం అవలంభిస్తున్నామా, మనం ఈనాడు ఏ పద్ధతిలో పోతున్నాము? ఎవరికి అనుకూలంగా ఉంటే ఆ ప్రకారం ల్యాండ్ అలాట్ చేస్తున్నారు. మీకు ఒక క్రైటీరియా ఉందా? యుటిలైజేషన్ అఫ్ ల్యాండ్‌కి ప్రాపర్‌గా పెట్టుకోవడానికి స్పష్టమైన విధానం ప్రభుత్వంలో లేదని తెలియజేస్తున్నాను. ఎస్.ఇ.జెడ్లు ఇస్తున్నారు. ఇది ఒక కొత్త విధానం. జమిందారి సిస్టమ్‌ను మనం అబాలిష్ చేసాము. వాటి మూలంగా వాటి పైన ఆక్యుపెన్సీ లో ఉన్న పేద వాళ్లకు ఆక్యుపెన్సీ రైట్స్ ఇచ్చాము. ఈ కొత్త జమిందారి వ్యవస్థను రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారు. ఒకొక్క దగ్గర టౌన్‌షిప్స్ అని కొన్ని వందల ఎకరాలు మీరు కేటాయింపు చేసుకుంటే, వాళ్లు within the townshipsలో ఇష్టానుసారంగా అలాట్‌మెంట్ చేస్తున్నారు. This is nothing but encouraging real estate. ఒక సమగ్రమైన పాలసీతో మీరు పోవడం లేదని చెప్పదలచుకున్నాను.

గత మూడు సంవత్సరాలుగా ఎవరెవరికి, ఏ విధమైన అలాట్‌మెంట్స్ ఇచ్చారు అనేది. You must give it. ల్యాండ్ పాలసీ మీద డిబేట్ జరిగుతుంది. అలాట్‌మెంట్స్ జరిగాయి. What is the criteria? ఏ క్రైటీరియా ద్వారా ఎవరెవరికి అలాట్‌మెంట్స్ ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాము. అదే పద్ధతిలో ఇచ్చిన ల్యాండ్ యొక్క యుటిలైజేషన్ ఏమిటి? ల్యాండ్ అసైన్ చేసేటప్పుడు కండిషన్స్ ఉంటాయి. క్లియర్ కట్‌గా స్పెసిఫిక్ పర్పస్ ఉంటుంది. ఆ పర్పస్‌తో ఉపయోగించారా లేక డీవియేట్ అయ్యారా? డీవియేట్ అయితే ఏ విధమైన యాక్షన్ తీసుకున్నారు? ఎన్ని డీవియేషన్స్ జరిగాయి? ఎంత వరకు మీరు దాని పై స్పందించారో సమాధానం చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా యాక్టివిటీ ఒకటి చెప్పి ఇంకొక రకంగా చేస్తున్నారు. హైదరాబాద్ సరౌండింగ్స్‌లో, వైజాగ్‌లో గవర్నమెంట్ ల్యాండ్స్ అలాట్ చేసారు. అవసరానికి మించి అలాట్‌మెంట్స్ చేశారు. మన దగ్గర ఉన్న భూమి చాలా విలువైనది. పద్ధతి ప్రకారం వాడుకోవాలి. ప్రపంచంలో ఏ దేశమైన, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా చాలా పకడ్బందీగా ఇస్తున్నారు. ఈనాడు ఇండస్ట్రియలైజేషన్‌లో అత్యంత వేగంగా చైనా ముందుకు వెళ్తుంది. అక్కడ ల్యాండ్ పాలసీ బ్యూటిఫుల్ పాలసీ. 33 సంవత్సరాలకంటే ఎక్కువ వాళ్లు ల్యాండ్ ఇవ్వరూ. ఎందుకంటే, నెక్స్ట్ జనరేషన్‌కి ఉపయోగపడుతుంది. మనం యాభై సంవత్సరాలో, అరవై సంవత్సరాలో లేక వంద సంవత్సరాలో బ్రతుకుతాము. కాని తరతరాలు

ఉండవలసిన సంపద. ఇది రాష్ట్రం చేతిలో ఉండాలి. మన రాజ్యాంగం చాలా స్పష్టంగా చెబుతుంది. మనకున్న సంపద సమానంగా పంచుతామని చెబుతుంది. ఈ దేశంలో ఉన్న సంపద అందరికీ సమానంగా పంచుతామని రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కూర్చున్నాము. ఎక్స్ప్లాయిటేషన్ లేని సొసైటీ నిర్మిస్తామని అన్నాము. కాని, ఈనాడు ఉన్నదంతా ప్రైవేట్ వారి చేతుల్లోకి వెళ్లిపోయిన తరువాత, మనకు స్టేట్ చేతిలో ఏమి లేకుండా పోతుంది. ఆ విధంగా అయితే రేపు ఏదైనా యాక్టివిటికి అలకేషన్ చేసినట్లయితే ...

We don't know. ఎలాంటి యాక్టివిటీస్ వస్తాయో మనకు తెలియదు. ఇనఫర్మేషన్ టెక్నాలజీకి ఈ షేప్ వస్తుందని మనం ఇరవై, ఇరవై అయిదు సంవత్సరాల ముందు అనుకున్నామా? నేచర్ అఫ్ యుటిలిటీ పెరగడానికి అవకాశం ఉంటుంది. దానికి తగినట్లు ల్యాండ్స్ ఉండాలి. మనం రెన్యువల్ చేసుకొని మన చేతికి వచ్చేటట్లుగా పాలసీలను మనం చేసుకోవాలి. ఆ ప్రకారం ప్రభుత్వం చెయ్యడం లేదు. ఇష్టానుసారంగా అతి తక్కువ ధరకు వందలాది ఎకరాలు ఇస్తున్నారు కనుక దాని పైన వివరణ ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా రాష్ట్రంలో ఒక వైపు చూస్తే, ఇండస్ట్రీస్ అన్నీ ప్రైవేటైజేషన్ అవుతుంది. ప్రైవేట్ సెక్టార్లో ఇండస్ట్రీస్ వస్తుంది. ప్రమోషన్ అఫ్ ఇండస్ట్రీస్‌కి మనం APIIC ని ఏర్పాటు చేసుకున్నాము. దాని బాధ్యత ఏమిటి? ఒక వైపు గతంలో మనం స్వతాహాగా పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ని పెట్టేవాళ్లం. కొత్తగా ఈనాడు మనం ఎవరమూ పెట్టడం లేదు. అటువంటి పాలసీస్ లిబరలైజేషన్ తరువాత రావడం లేదు.

ఉ.11.50

నాడు ఒక ఫెసిలిటేట్ రోల్ క్రింద మనకు మనం ఏదైనా మౌలిక సదుపాయలు ఏర్పాటు చేసుకొని కావలసిన వారికి కొన్ని ల్యాండ్స్ ఎలాట్‌మెంటు చేసి వన్‌థర్డు ఇండస్ట్రీస్ ప్రవైడ్ చేయడం కోసమని చెప్పి మనం బేసిక్ ఇన్‌ఫ్రాష్ట్రక్చరల్ క్రియేట్ చేసుకోడానికి ఎపిఐసిసి పెట్టాము. ఈ ప్రభుత్వం ఎపిఐఐసికి ఏమి పనిపెట్టింది అంటే ఇండస్ట్రీస్ కోసం ఎపిఐఐసి ఎలాట్ చేసిన ల్యాండ్స్‌ను అమ్మి ఆ ల్యాండ్స్ ద్వారా వచ్చిన డబ్బు తీసుకొచ్చి బడ్జెటు కేటాయింపులకు మాకు కావాలని కనుక మీరు అమ్మి మాకు పెట్టమని చెబుతున్నారు. అంటే ప్రమోట్‌చేయవలసిన ఏజన్సీ పూర్తిగా డిప్రోమోట్ చేసి, ఈనాడు వాళ్లు అంతా ఎపిఐఐసి ఏమి పనిచేస్తున్నారు. ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ గురించి పనిచేయకుండా ఏ ల్యాండ్ అమ్మాలి, ఏది ఖరీదు అయిన భూమి ఉన్నది, దానిని ఏవిధంగా అమ్మాలి, ఎట్లా సొమ్ము చేయాలి. రోజు ఫైనాన్సు సెక్రటరీ బాధపడలేక మేము ఏదో రకంగా అమ్మి బడ్జెటు కేటాయింపులో చేయాలి అనే పద్దతిలో ఎపిఐఐసి పద్దతి ఇవాళ అవలంబిస్తున్నారు. అంటే ఈ యొక్క విధానం ఎక్కడికి పోతుందో ఒకసారి ఆలోచన చేయాలి. అదే విధంగా ఎపిఐఐసికి ఇంతవరకు మీరు ఇచ్చింది ఎంత? మొత్తం ఎపిఐఐసి ఆక్షన్ చేసిన ల్యాండ్ ఎంత ఆ ల్యాండ్ మూలంగా ఎంత డబ్బులు వచ్చాయి? ఎంత ప్రొపోజ్ చేయదల్చుకున్నారు. బికాజ్ ల్యాండ్ మొత్తం మనది, ఏజన్సీకి ఎలాట్ చేసి వుండవచ్చు తప్ప దాని మీద కంట్రోల్ మాత్రం పూర్తిగా ప్రభుత్వానికి వుంటుంది ఆసంగతి మర్చి పోవద్దు. దాని ప్రకారంగా మంత్రిగారు సమాచారం ఇవ్వాలని చెప్పి కోరదల్చుకున్నాను. ముఖ్యంగా కమ్యునిటి యుటిలైజేషన్ చాలామంది శాసన సభ్యులు ఉన్నారు ఇక్కడ మున్సిపాల్టీలలో అన్‌ఫార్చ్యునేట్ సిట్యువేషన్ ఎవరు ప్రభుత్వంలో ఉన్న మీ ప్రభుత్వం ఒక్క దానినే తప్పుపట్టడం లేదు. మా దగ్గర టౌన్ ప్లానింగ్ చాలా అత్యంత హీనమైన టౌన్ ప్లానింగ్ విభాగాలు ఉన్నాయి. అసలు టౌన్ ప్లానింగ్ వాడికి టౌన్ ప్లానింగ్ తెలియదు. ఒక్కటే తెలుసు సంతకం పెట్టి డబ్బులు తినడం తప్ప. వాళ్లకి టౌన్ ప్లానింగ్ లేనే లేదు. There is no proper town planning. చాలా సార్లు పూర్తిగా దానిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి కొన్ని ప్రయత్నాలు చేశాము. ఇప్పుడు ఏమి జరుగుతుందో మాకు తెలియడం లేదు. ఎట్లా అయినా టౌన్ ప్లానింగ్ లేదు. కామన్ యుటిలిటి ఒకసారి

గవర్నమెంటు స్కూల్ మంజూరు అయినట్టు వుంది ఈవెన్ స్కూలు కట్టుకోడానికి వీలులేదు. డిపెప్ అయిన స్కూల్సు కూడా కట్టజాలక అవి అన్ని  కూడా రిటర్న్ అయిపోయిన సందర్భాలు ఉన్నాయి. శాసన సభ్యులకు తెలుసు. కనుక దీనికి కారణం ఏమిటి? కామన్ యుటిలిటికి  ల్యాండ్స్‌ని ప్రిజర్వు చేయాలి ఎక్కడ చేయడం లేదు.  ఈవెన్ పార్కులలో ఇళ్లు కట్టుకున్న సందర్భాలు మనం చూస్తున్నాము. కామన్ యుటిలిటికి మీదగ్గర సమగ్రంగా ప్లాన్ తయారు చేసినారా? ముఖ్యంగా సరౌండింగ్ మున్సిపాలిటిలలో కామన్ యుటిలిటి కాని స్కూల్సు కాని  కాలేజస్ కాని బస్సు స్టాండ్సు కాని, గ్రేవ్‌యార్డ్సు, చస్తే మాదగ్గర సమస్య. కొన్ని మున్సిపాలిటిలలో మనిషి చస్తే గొడవలు అవుతాయి ఎందుకు అంటే ఎక్కడ పెట్టాలో తెలియదు. వీళ్లు చస్తే మా స్మశానం అని వాళ్లు గొడవ పడతారు., వాళ్లు చస్తే మా స్మశానం అని వీళ్లు గొడవపెడతారు. కనుక అలాంటి పరిస్థితి కూడా మన దగ్గర ఉన్నప్పుడు కామన్ యుటిలిటికి కావలసిన ల్యాండ్‌ను ఐడింటిఫై చేసి ప్రిజర్వు చేసుకోవలసిన అవసరం  వున్నది.  అది కూడా చేయకుండా ఉన్న వాటిని అన్నిటిని కూడా ప్రక్కన పట్టే పరిస్థికి వచ్చారు. మా వాళ్లు అంతా కూడా నిన్న మా దగ్గరకు వచ్చారు. మేము వాంబే స్కీమ్ లోపల ల్యాండ్ తీసుకున్నాము. పేద వాళ్లను వాంబే స్కీమ్‌లో పెట్టడానికి మేము దానిని ఎలాట్ చేసినాము. దానికి కొంత డిలే అయినది.  వీళ్లు కూలీలను, డబ్బును సమకూర్చుకోవాలి స్టార్టు చేయాలి అంతవరకు మనం ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వము.  అంత లోపల నిన్న మొన్న పోయి ఇంకొక ప్రయివేటు ఫ్యాక్టరీకి ఇచ్చి వేస్తున్నాము మీరు వెళ్లి పొండని చెప్పినారు. ప్రతి రోజు సరౌండింగ్ ఏరియాస్‌లో ఇది జరుగుతావున్నది. రావడం ల్యాండ్ తీసుకోవడం ఆ తరువాత ఎలాట్‌మెంటు చేస్తున్నారు. దానిని నోటిఫై చేస్తున్నారు. మీరు పేదప్రజలకు ఇచ్చిన పట్టాలు నా దగ్గర మొత్తం సమాచారం వున్నది. ఎందుకంటే మంత్రిగారు ఇప్పుడు చెబుతారు. మొత్తం ఫైల్ కూడా తీసుకొని వచ్చినాను. ఎలాంగ్ విత్ విలేజస్, ఏ విలేజిలో ఒక సభ్యునికి పట్టా ఇవ్వబడ్డాయో, రోజు వాళ్లు పోయి ఎట్లా డిస్టర్బ్ చేస్తున్నారు.  ఈ రోజు ఇంత పెద్ద రెస్పాన్సు వస్తుంది అంటే వాళ్లకి పనిలేదా? తిండి ఎక్కువ  అయివస్తున్నారా? పోలీసులతో దెబ్బలు తినాలని అటువంటి కోరిక వాళ్లకి ఉన్నదా? ఎందుకు వస్తున్నారు?  ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయడం లేదు. అయ్యా , మీరు ఎన్ని విధాలు మాట్లాడుతున్నా వాస్తవంగా గ్రౌండ్‌లో ఎన్నో రకాలుగా ఉన్నాయి. పట్టాలు ఇవ్వడం లేదు బ్యాన్ చేశారు. ఇచ్చిన పట్టాలు క్యాన్సిల్ చేస్తున్నారు. ఈ నాడు ఎవరికైనా పట్టాలు ఇచ్చి వాళ్లు ఏదైనా గుడిసె కట్టుకొని ఆ తరువాత అది మార్చి చిన్న రూమ్ ఏదో వేసుకోడానికి ప్రయత్నం చేస్తేఇంతవరకు  పక్కా ఇళ్లు కట్టలేదా అని చెప్పి క్యాన్సిల్ అవుతుంది.   నోటీస్ ఇచ్చి అది వారు రిటర్ను తీసుకుంటున్నారు.ఈ విధమైన కార్యక్రమాలు  చేయడం మూలంగా ఈ నాడు విపరీతమైన వ్యతిరేకత వస్తావుంది. పేద ప్రజానీకమ్ మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెట్టి కొన్ని  వేల మందిని జైల్లో పెడుతున్నారు. ఆ విధంగా వాళ్లు ఇబ్బంది పడుతున్నారు మీకు తెలియచేస్తున్నాను. సరౌండింగ్ ఏరియాస్‌లో మా దగ్గర ఇళ్ల పట్టాలు ప్రధానమైన సమస్య. మేము ఇచ్చిన పట్టాలు అన్ని క్యాన్సిలేషన్‌కు పెట్టినారు. కొత్తగా మీరు ఎలాట్‌మెంటు ఇవ్వడం లేదు. కొంతమందికి ఎన్నికలు రావడం మూలంగా పొసిషన్ ఇవ్వలేకపోయాము. వారికి ల్యాండ్ ఐడింటిఫై అయినది. సర్వే అయినది. ఏజన్సీ పర్మిషన్ తీసుకున్నాము. కాని వాటిని మాత్రం పొసిషన్ ఇవ్వకుంటే వాటిని కూడా రెజ్యూమ్   చేసుకొని అక్షన్ పెట్టడం మొదలు పెడతావున్నారు. ఈవిధమైన కార్యక్రమాలు అన్ని కూడా పేద వర్గాలకు వ్యతిరేకమైనటువంటి పద్ధతిలో ఈ ప్రభుత్వ విధానలు ఉన్నాయి చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.  నేను కోనేరు రంగారావుగారి కమిటి రిపోర్టును చూశాను చాలా చక్కగా వున్నది.  ఆ రిపోర్టు అంతా కూడా చదివాను.  ఆఫీసర్సు కాని వారి కాని చాలా చక్కగా అంతా రిపోర్టు ప్రిపేర్ చేశారు. మొత్తం ఇస్యూస్ అన్ని డిస్‌కస్ చేశారు. ప్రతిసారి మనం ఉపన్యాసాలు ఇస్తూనే వుంటాము . కాని పరిష్కార మార్గాలు చెప్పారు. కాని అక్కడ మాత్రం స్పష్టంగా ఏ ఏ ఇష్యూస్ వున్నది అండర్ వాట్ యాక్ట్ ప్రొవిజన్ వున్నది, యాక్ట్‌కు  వచ్చిన హర్డిల్సి ఏమిటి, దానిని ఎట్లా  పరిష్కారం చేయాలనేది కూడా దానియొక

రెమిడిస్ కూడా రిపోర్టులు ఇచ్చారు. ఆ రెమిడిస్ అన్ని కూడా మీరు ఏమి చేయదల్చుకున్నారు. వాళ్లు ఇచ్చిన రిపోర్టులో నాకు తెలిసి 4,5 ఇష్యూస్ మాత్రం కాంట్రవర్షియల్‌గా ఉన్నాయి, అవి కొద్దిగా డిబేట్ చేయవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఎలాట్‌మెంటు ల్యాండ్ మీరు క్రమాలను తగ్గించి వేశారు. ఒక ఎకరం వుంటే చాలు అనే పద్ధతిలో వారు మాట్లాడినారు. లంక భూములు లీజ్ గురించి మాట్లాడినారు. ఇలాంటివి కొని విషయాలు మీద తప్ప చాలా మటుకు మాత్రం పేద వర్గాలకు అనుకూలమైన పద్ధతిలో ఆ రిపోర్టు వున్నది. ఆఫీసర్సు చాలా చక్కగా రిపోర్టు ప్రెపేర్ చేశారు. కనుక రిపోర్టును మీరు ఏమి చేయదల్చుకున్నారు. ఆ రిపోర్టు ఇంతవరకు అసెంబ్లీలో కూడా పెట్టలేదు. ఎంత విచిత్రంగా వున్నది అంటే సీనియర్ క్యాబినెట్ మినిస్టర్‌గారిని చైర్మన్‌గా వేసి చాలా ముఖ్యమైనటువంటి చాలా సిన్సియర్‌లాంటి ఆఫీసర్సును మెంబర్సుగా కోఆర్డినేట్ చేయమని పెట్టారు. వాళ్లు బాగా కష్ట పడ్డారు. ఫీల్డు విజిట్ చేసినారు. ప్రాక్టికల్ డిఫికల్టీస్ డిస్కస్ చేసినారు. దానికి సొల్యూషన్ కూడా చెప్పారు. ఆ రిపోర్టు మళ్లీ సిసిఎల్ఆర్‌కు పంపినారు. ఒక మినిష్టర్‌గారి నాయకత్వంలో కమిటి వేసి అందులో సిసిఎల్ఆర్‌ను మెంబరుగా ఆయన సంతకం కూడా పెడతారు. మంత్రిగారు పెడతారు, క్యాబినెట్‌కు ఇస్తారు. క్యాబినెట్‌కు ఇస్తే రిమార్సు కు ఆ రిపోర్టును సిసిఎల్ఆర్‌కు పంపించి దీనిని ఎంతవరకు అమలు చేస్తాము మీయొక్క రిపోర్ట్సులో మీ కామెంట్సు ఏమిటి దీనిపైన అని చెప్పి సిసిఎల్ఆర్‌కు పంపించారు. ఆయన ఆల్‌రెడీ మెంబరు, ఆల్‌రెడీ ఆయన చూసినారు, ఆయనే రిపోర్టు ఇచ్చినారు. ఆయనకే మళ్లీ వీళ్లు పంపుతారు. తరువాత దాంట్లో కొన్ని అసాధ్యమైనవి ఇది సాధ్యము కాదని ఆయన మళ్లీ 6 నెలలు తరువాత వీళ్లకి రిపోర్టు పంపుతారు. ఈ విధంగా డిలేట్యాక్టీస్ చేసుకుంటూ నవ్వులాట కాకపోతే ఇది అపహాస్యం చేయడం కాకపోతే మీ యొక్క సిన్సియారిటి ఏమిటి దీని మూలంగా స్పష్టంగా అర్థం అవుతుంది. అదే మెంబరుకు ఇవ్వడం ఆయన రిమార్క్సు తెప్పించే ప్రయత్నం చేయడం , దీనికి ఆయన ఇచ్చిన రికమెండేషన్సు మళ్లీ ఆయన నెగటివ్ చేయడం, ఎంత విచిత్రం ఒక వండర్‌కాకపోతే ఏమిటి? ఆ విధంగా చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఆ విషయాన్ని ఈ నాడు మంత్రిగారు చెప్పవలసినదిగా తెలియజేయదల్చుకున్నాను.

మ.12.00

ఈనాడు మీరిచ్చిన సమాధానం సంతృప్తికరంగా ఇవ్వకుండా ఏదో డిబేట్ చేసేసి, ఎదురుదాడి చేయడం ప్రభుత్వానికి అలవాటు. ఏదైనా ఇష్యూ వచ్చేసరికి ఎదురు దాడి చేసి, గావుకేకలు పెట్టి, కాంట్రవర్సీ క్రియేట్ చేసుకుని, హౌసును కంప్లీట్ చేసుకుని వెళ్లడం అలవాటు. కాబట్టి స్పెసిఫిక్‌గా కొన్ని పాయింట్సు వారి జవాబు కోసం కోరుతున్నాను. స్పెసిఫిక్‌గా వాటికి జవాబు ఇవ్వాలి. అంతకు ముందు నాలుగైదు పాయింట్సు చెప్పాను. అదే విధంగా ఈ రోజు కూడా ఎసైన్‌మెంటు ల్యాండుకు యాక్టు తెచ్చాము. బిల్ నెం.35 పాస్ చేశాము. ఆ బిల్లులో స్పెషల్‌గా కొన్ని ఎమెండుమెంట్సు తీసుకువచ్చాము. వాటి ప్రకారం మనం ఇచ్చిన అసైన్‌మెంటు ల్యాండ్సు రమారమి 40 లక్షల నుంచి 50 లక్షలు ఉంటుందని ప్రభుత్వ అంచనా. 42 లక్షలు, something like that, మనం అసైన్ చేశామని. సీలింగ్ ల్యాండ్ అయితే, సర్‌ప్లస్ 1975లో తెచ్చిన యాక్టు ద్వారా కొన్ని లక్షల ఎకరాలు వస్తాయని అనుకున్నాము. దురదృష్ట వశాత్తు 6 లక్షలు కంటే ఎక్కువ తేలేకపోయాము. ఆ 6 లక్షల ఎకరాలు తీసుకురావడానికి యంత్రాంగం పైన ప్రభుత్వం ఎంత డబ్బు వెచ్చించిందో, వాటి విలువ కన్నా ఎక్కువ పెట్టిన సందర్భం. ఆ రకంగా యాక్టుకి తూట్లు పొడిచి, పేదలకు దక్కకుండా చేసిన సందర్భం చారిత్రక సత్యం. యాక్టు వచ్చేక, మినిస్టరు గారి స్టేట్‌మెంటు న్యూస్‌పేపర్లో చూశాను, కనీసం ఆ 42 లక్షలలో 5 లక్షలకు పైగా అన్యాక్రాంతం అయినట్లు రిపోర్టు వచ్చిందని మీరన్నారు.

ఎంత అయింది? మీ నోటీసులో ఎంత ల్యాండు చేతులు మారాయి? ఆ వివరాలు ఇవ్వాలి. స్టేట్‌మెంటులో అది లేదు.

ఇచ్చిన ల్యాండు రీఎసైన్ చేయడానికి ఒరిజినల్ ఓనర్‌కు ఇవ్వవచ్చును. లేదా ఎలిజిబుల్ పర్సన్‌కు ఇవ్వవచ్చును. ఆ విధంగా ఓనర్సు ఎంతమందికి ఇచ్చారు? లేకపోతే, ఒరిజినల్‌గా ఎవరూ లేకపోతే, ఈనాడు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన భూములు చూశారు. ఓనర్సు లేరు. ఇంతకు ముందు జవాబు చెప్పిన దానిలో ఒరిజినల్ ఓనర్సు దొరకడం లేదన్నారు. ఒరిజినల్ ఓనర్సు దగ్గర తీసుకుంటే కదా! వీళ్లే కాగితాలు రాసుకుని, తీసుకున్నారు. వీళ్లే అనుభవించారు. ఓనర్ అంటూ వుంటే కదా. అటువంటి కేసులు ఎన్ని వచ్చాయి మీ దగ్గర? ఒరిజినల్ ఓనర్సు ఎంతమందికి ఇచ్చారు? లేక ఎలిజిబుల్ పర్సన్సుకు ఎంతమంది కిచ్చారు?

చట్టంలో ఒక క్లాజు పెట్టుకున్నారు. ప్రభుత్వం నోటిఫై చేయవచ్చు. నోటిఫై చేసిన ఏరియాలో మళ్లీ ఒరిజినల్ ఓనర్‌కు ఇవ్వరు. ఎలిజిబుల్ పర్సన్‌కు కూడా ఇవ్వరు. అటువంటి ల్యాండును పబ్లిక్ పర్పస్‌కు ప్రిజర్వ్ చేసుకుంటామని క్లాజు పెట్టారు. ఆ విధంగా క్లాజు ప్రకారం ఎన్ని ఏరియాస్‌ను నోటిఫై చేశారు? ఒక న్యూస్ రిపోర్టు చూశాను. 26 మండలాలు కేవలం ఒక్క కడప జిల్లాలోనే చేశారని. అంటే ఎంత మిస్‌యూజ్ చేశారో ఈ ప్రావిజన్‌ని. ఒకసారి నోటిఫై చేసి వుంటే ఆ ప్రాంతంలో పేదల వద్ద ఉన్న భూములన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు. అవునా కాదా? ఎందుకు ఈ విధంగా నోటిఫై చేస్తున్నారు? దాని పర్పస్ ఏమిటి? ఏదైనా ఒక అర్బన్ ఏరియాలో వ్యవసాయ యోగ్యం కాని పొలాలు లేని చోట్ల అలాంటివి నోటిఫై చేయకుండా వదలిపెట్టి, మొత్తం రాష్ట్రంలో ఇష్టం వచ్చినట్లు మండలాలు నోటిఫై చేయడం. ఆ నోటిఫికేషన్ మూలంగా పేద ప్రజలకు ఉపయోగం లేకపోతే what is the purpose? టోటల్‌గా మీరు ఏదనుకుంటే అదే. పబ్లిక్ పర్పస్ అని ఒక క్లాజ్ పెట్టారు. ఇండస్ట్రీస్ కూడా పబ్లిక్ పర్పస్ అన్నారు. అంటే పేద వాడికి దక్కకపోవడం, ఇండస్ట్రీస్‌కు ఎలాట్ చేయడం. టౌన్‌షిప్‌ని కూడా పబ్లిక్ పర్పస్ అన్నారు మహానుభావులు. రేపు ఎక్కడైనా పేదవాడి భూమి లాక్కోవచ్చు. పబ్లిక్ పర్పస్ కోసం నోటిఫైడ్ ఏరియాస్‌లో ఎప్పుడో 20-30-40 సంవత్సరాల క్రితం ఇచ్చిన పొలాలు కూడా లాక్కుని తీసుకుంటారు. అది ఎంతవరకూ సమంజసం? ఎన్ని ఏరియాస్ నోటిఫై చేశారు? ఆ ఏరియాస్‌లో ఎన్ని లక్షల ఎకరాలు తీసుకున్నారు?

అదే విధంగా, నోటీసు లిచ్చామన్నారు. ఈ విధంగా ఇల్లీగల్‌గా ట్రాన్స్‌ఫర్స్ అయిన చోట్ల నోటీసులు ఇచ్చామన్నారు. ఎన్ని రెస్యూమ్ అయినాయి? వాలంట రీ స్కీం పెట్టారు. 23 వేలో, 25 వేలో వచ్చాయని జవాబులో ఏదో ఇచ్చారు. మిగతా వాటి సంగతి ఏమిటి? 5 లక్షల పైన ఉందని అన్నారు. ఆ విషయాలు కూడా చెప్పాలి.

పెద్దలు రంగారావు గారి కమిటీ రిపోర్టులో కొన్ని రికమెండేషన్సు ఫైనల్ ప్రావిజన్‌గా మెన్షన్ చేయడం జరిగింది. ఒకవేళ ఎవరైనా ఎసైన్‌మెంటు ల్యాండ్స్ కొనుక్కున్నా, ట్రాన్స్‌ఫర్ అయినా, వేరియస్ రీజన్స్ వల్ల వాళ్ల +హక్కులను మార్చుకుని తీసుకుంటే, that is totally prohibited under 1977 Act. ఆ చట్టం తీసుకువచ్చాము. మొన్న కొంత ఎమెండుమెంటు తీసుకువచ్చారు. ఆ పద్ధతిలో ఎవరైనా తీసుకుంటే, అనుభవదార్లు ఎన్ని సంవత్సరాల నుంచి అయితే, అనుభవంలో ఉందో దానికి రేటు కట్టి, ఫలప్రదం ఎంత వచ్చిందో, దానికి రెండు రెట్లు వాళ్ల వద్ద రికవరీ చేయాలని స్పష్టంగా ఉంది దానిలో. అయితే ఈనాడు 305 ఎకరాలు ముఖ్యమంత్రి గారు సరెండర్ చేశారని చెప్పారు. మోర్నింగ్ చాలా చర్చ జరిగింది. మీరు చెప్పారు,

మేము మాట్లాడేటప్పుడు మాకు అవకాశం ఇస్తామని. ఈ 305 ఎకరాలు సరెండర్ చేసేటప్పుడు మీరిచ్చిన రికమెండేషన్స్ ప్రకారం, యాక్టు ప్రకారం, ఒకటి – This is totally illegal. రెండవది, Recovery of the entire cost అలా రికవరీ చేయడానికి మీరు పెట్టుకున్నారు. ఎంత రికవరీ చేశారు ముఖ్యమంత్రి గారి వద్ద? మాకు తెలిసిన సమాచారం కొంతవరకూ ఉంది. వారు ఇన్‌కంటాక్సు రిటర్న్ కూడా ఫైల్ చేశారు. నాకు అగ్రికల్చర్‌లో 300 ఎకరాల పైన ఇంత ఇన్‌కం వచ్చిందని. మిగతాది, ఇన్ని సంవత్సరాలు ఇల్లీగల్‌గా అనుభవంలో ఉందో అన్ని సంవత్సరాలకు లెక్క కట్టి, మీరు ఇమీడియెట్‌గా కట్టాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా ఎందుకు రికవరీ పెట్టలేదో, ఎప్పుడు పెడతారో చెప్పాలి. ఇది ఒక ఎగ్జాంపుల్. ఒక ముఖ్యమంత్రిగా ఎగ్జాంపుల్‌గా ఉండవలసిన వ్యక్తి. జవాబులో చూశారు, ల్యాండ్ ఎసైన్ చేయడానికి ఒరిజినల్ ఓనర్సు లేరు కనక దానికి ' ఎకోపార్కు' పెట్టుకోవడం, లేకపోతే ఐఐఐటి పెట్టడం. ఇడుపులపాయలో పెట్టడం. కడప వ్యవహారం చూస్తే, విచిత్రంగా ఉంది. అక్కడ ట్రిబుల్ ఐటి కావాలి. ఒక యూనివర్సిటీ కావాలి. మొత్తం పులివెందుల చుట్టూ రింగు రోడ్డు కావాలి. 300 ఎకరాలకు రకరకాలుగా పబ్లిక్ పర్పస్ కోసం ఎలాట్ చేశామని మీరు మాట్లాడుతున్నారు. పబ్లిక్ పర్పస్ అని చేయడం ఎంతవరకూ సమంజసం? అక్కడ పేదవాళ్లు లేరా? కడప జిల్లాలో పేదవాళ్లు లేరా? ఎలిజిబుల్ పర్సన్స్ లేరా? ఎవరూ భూమి కావాలని అడిగిన వారు లేరా? అందరూ మీలాగా బ్రహ్మాండంగానే ఉన్నారా? ఎందుకు మీరు పేద వర్గాలకు ఇవ్వకుండా పబ్లిక్ పర్పస్ కోసం ఆ ముసుగుతో మీ చేతులలో పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు? దానికి స్పెసిఫిక్‌గా ఆన్సర్ ఇవ్వాలి. మొత్తం ఓవరాల్‌గా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అనుకోవడానికి ఇనీషియేట్ చేసిన కార్యక్రమాలు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

మినిస్టరు గారు మాట్లాడేక మళ్లీ నాకు అవకాశం ఇవ్వాలి. ఇప్పుడు వారు కామ్‌గా ఉండి, తర్వాత రకరకాలుగా కండెమ్ చేయవచ్చును. We have certain information with us. మేము కూడా చెప్పడానికి అవకాశం ఇవ్వాలి. నేను స్పెసిఫిక్‌గా వారిని కోరేది, ఈనాటికి ముఖ్యంగా అవుట్‌సైడ్ పట్టాలు డిమాండు మొత్తం 40 లక్షలమంది అప్లయ్ చేసుకున్నట్టు మా వద్ద సమాచారం ఉంది. ఎంతమంది అప్లయి చేసుకున్నారు? ఆ సమాచారం ఇవ్వండి. ఎప్పటిలోగా వాళ్లకు పట్టాలిస్తారు? ఇనెలిజిబుల్ పర్సన్స్‌కు ఇవ్వమని కోరడం లేదు. కావాలంటే ' ఇరిష్ పద్ధతి' ఉంది. ఐడెంటిఫై చేయడానికి టెక్నాలజీ ఉంది. రెండవసారి పట్టాలు తీసుకోకుండా చూడొచ్చు. అందరకూ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. ఎప్పటిలోగా ఇస్తారు? మా వద్ద మీటింగ్సు జరిగినపుడు దీని మీద గొడవ జరుగుతోంది. ఇక్కడ మినిస్టరు గారున్నారు. మా వద్ద జవహర్‌నగర్ మిగతా ప్రాం తాలున్నాయి. అక్కడ పట్టాలిచ్చాము. అక్కడకు వలసలు వస్తున్నారంటే, 8 సంవత్సరాల లోపల జవహర్‌నగర్ గ్రామంలో గతంలో ఒక్క మనిషి కూడా ఉండేవాడు కాదు. ఇప్పుడు 50 వేల మంది జనాభా వచ్చారు. అంతా పేదలు, రిక్షా కార్మికులు, ఇళ్ల నిర్మాణం చేసే పనివాళ్లు, కన్‌స్ట్రక్షన్ వర్కర్సు. వారు పొద్దంతా కష్టపడాలి.

మ.12.10

ఎక్కడో ఒక చోట వారు పడుకోవాలి. వారికేమో అందరికి సంపద ఉండాలి. వారికైతే రోడ్డు వేయాలి, ఇల్లు కట్టాలి. అన్నీ చేయాలి. సంపద సృష్టించాలి. ఇక్కడ మాత్రం పేదలకు కనీసం సాయంత్రం వరకూ పోయి పడుకోవడానికి 50 గజాల స్థలం కూడా ఇవ్వకుండా ఉన్నారు. పక్కన 6,000 ఎకరాలు ఉంది. మేము 300 ఎకరాలు గ్రామ కంఠం క్రింద నోటిఫై చేసి ఇచ్చాము. ఈ రోజు ఇంకా కొన్ని వలసలు పెరిగి 7,000, 8000 మందికి ఇవ్వకపోతే అది మేము తయారు చేసి ఇచ్చిన తరువాత ప్రభుత్వం మారింది. వారికి ఇవ్వడానికి ఏమీ

చేయలేదు.  ఎంత కఠోర పద్ధతిలో పోతున్నారంటే, కరెంటు లేకుండా చేస్తున్నారు.  నీరు లేకుండా చేస్తున్నారు. ఈ విధంగా ఇంత రాక్షసత్వంగా పని చేస్తే, పేద ప్రజలు ఈ విధంగా ఇబ్బంది పడితే ఇక్కడున్న శాసనసభులను కోరేదేమంటే, I am residing in that area.

( అంతరాయం )

ఎవరైతే అరుస్తున్నారో, వారు ఎవరయినా ఫరవాలేదు.  మనం అక్కడకి అరగంటలో వెళ్లి రావచ్చు.  ఈ డిబేట్ అయ్యే లోపల  పోయి రావచ్చు.  ఒక కమిటిని వేయమనండి.  అక్కడి పరిస్థితిని చూడవలసిందిగా కోరుతున్నాను. ఒకరిద్దరితో కమిటి వేయమనండి. ఈ రోజు అక్కడ వర్షం పడుతోంది.  అక్కడ రాత్రంతా పిల్లలు గుడిసె బయట కూర్చుని ఉంటే కళ్ల నుండి నీరు వస్తుంది.

( అంతరాయం )

ఆ విధంగా వారిని ఇబ్బందులు పెడుతూ ఉంటే, ప్రొద్దున్నే బుల్ డోజర్స్‌తో వెళ్లి మొత్తం కూలగొట్టి బయట వేసి నానా ఇబ్బందులు పెడుతున్నారు.  ఒక్కసారి కమిటిని వేయమనండి, అటు వైపు నుండి అరవడం కాదు.  రేపు అక్కడ తెలుస్తుంది.  మొత్తం సరౌండింగ్ ఏరియా అంతా ఇదే పద్ధతిలో ఉంది.  పేద ప్రజలు ఈనాడు భూముల కోసం ఏ పార్టీవారు పిలిచినా వస్తున్నారు.  ఈ రోజు కమ్యూనిస్ట్ పార్టీలు పిలుస్తున్నారు.  తెలుగుదేశం పార్టీ పిలిపించినా వారు వస్తున్నారు.  వారి అవసరాలు ఆ విధంగా ఉన్నాయి.  పొద్దంతా కష్టపడితే నెలకు రు.2,000 కూడా రావు.  సోషల్ ఎకనామిక్ స్టడీ చేయించాను.  ఒక్కొక్కరి పరిస్థితి ఆ బస్తీలలో చూస్తూ ఉంటే, తెలుస్తోంది.  ఒక్కో రూమ్‌కి కిరాయి రు.800 అవుతోంది.  వారు ఎలా బ్రతుకుతారు?  ఎలా ఉంటారు? కనీసం స్థలం ఇస్తే ఇంత గుడిసె వేసుకుంటామని చెబితే అది కూడా ఇవ్వకుండా నానా ఇబ్బంది పెడుతున్నారు. 40 లక్షల మంది ఉన్నారు.  ఆ విధమయిన ప్రక్రియ ఈ ప్రభుత్వంలో ఉంది.  ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది.  అదే విధంగా, తన వారికి, తన బంధువర్గాలకూ కావలసిన వారికి మాత్రమే వందలాది ఎకరాల పొలాలను ధారాదత్తం రాత్రికి రాత్రే చేస్తున్నారు.  ఆ విధంగా ఇష్టానుసారంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక రియల్ ఎస్టేట్ ప్రభుత్వంగా తయారయింది.  భూములను ఆక్షన్ వేయడం, ఉన్న పేద ప్రజలను ఆ భూముల నుండి తొలగించడం, వాటిని  అమ్ముకొని ఈ విధంగా ప్రభుత్వం దుర్మార్గంగా ప్రవర్తిస్తోంది.  పేద ప్రజల విషయంలో వ్యతిరేకంగా, ఈ ప్రభుత్వ ప్రవర్తన  ఉంది.  వారి సొంత క్యాబినెట్ కొలీగ్ ఇచ్చిన రెకమెండేషన్ పక్కకు పెట్టి అవి అమలుచేయకుండా చేస్తున్నారు.  ఈ రోజు డిమాండ్ చేసేదేమంటే, You appoint a Land Commission. ఒక మంచి వ్యక్తిని పెడదాము.  శంకరన్‌లాంటి ఎంతో నిజాయితీపరులైన అధికారులు ఉన్నారు.  వారి ఆధ్వర్యంలరో కమీషన్ పెట్టి ఎక్కడెక్కడ అవకతవకలు ఉన్నాయో, వాటిని బయటకు తీస్తారు. అవసరమైన పేద ప్రజలను ఐడెంటిఫై  చేస్తారు. ఇల్లీగల్ ఆక్యుపెన్సీలు ఉంటే, వాటిని ఖచ్చితంగా తీస్తారు.  జిల్లాలవారీగా ల్యాండ్ కమీషన్ ఏర్పాటు చేసి దాని బ్రాంచీలు జిల్లాల వారీగా పెట్టి  ఈ భూ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సదరు  రెకమెండరేషన్స్‌లో కూడా ఈ ల్యాండ్ కమీషన్ ఉంది. దానిని ఖచ్చితంగా ఎప్పటిలోగా కాన్స్టిట్యూట్ చేస్తారు.  దానికి  స్టాట్యుటరి  పవర్స్ ఇవ్వాలి, చూడాలి. లేకుంటే, ఇది జరగదు.  యంత్రాంగం చేస్తుందని అనుకోవడం చాలా పొరపాటు. మన అనుభవం చెబుతుంది. యంత్రాంగంతో అయ్యే పని కాదు.  వారికి సర్వాధికారాలు ఇచ్చి అక్కడిక్కడే డిసీషన్ తీసుకునే విధంగా, లాండ్ కమీషన్ ఏర్పాటు చేయాలనీ, అదే విధంగా,  రంగారావుగారు ఇచ్చిని కమిటి రిపోర్ట్ చర్చకు పెట్టి అందులో అమలుకు యోగ్యమయిన పేద ప్రజలకు అనుకూలమైన పనులన్నింటికి  వెంటనే చర్యలు చేపట్టాలని ఆ విధంగా పేద ప్రజానీకానికి అగ్రికల్చర్ ల్యాండ్ కాకుండా, ఇళ్ల స్థలాలకు సంబంధించి కమ్యూనిటి పర్పస్ అంటే,

కమ్యూనిటి ల్యాండ్ అలాట్మెంట్ ఇవ్వడం, వీటన్నింటిని ఏ విధంగా చేపడతారో సమగ్రంగా చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ ఆక్షన్స్ వెంటనే ఆపాలని, ఖచ్చితంగా పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను ఇచ్చినా, పర్పస్ఫుల్గా కమ్యూనిటి పర్పస్కి అలాట్మెంట్ చేసిన తరువాత అవన్నీ వాటి పాలసీ వచ్చేవరకూ ఎటువంటి ల్యాండ్ ఆక్షన్స్ పెట్టరాదని డిమాండ్ చేస్తూ, ఈరోజు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన దాని మీద వారు జవాబు చెప్పాలని కోరుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః పాటూరు రామయ్యగారూ, 15 నిమిషాల్లో పూర్తి చేయండి.

శ్రీ పాటూరు రామయ్యః సాధ్యం కాదు. పెద్ద సమస్య.

మిస్టర్ స్పీకర్ః సమస్య ఉంది, సమయం కూడా పాటించాలి. దానిని బట్టి రెగ్యులేట్ చేయాలి.

శ్రీ పాటూరు రామయ్యః ప్రభుత్వం ఈ సమస్య మీద అసలు చర్చ సమగ్రంగా ప్రయోజనకరంగా ఉండాలనే ప్రతిపాదన పెట్టిందా అనేది నాకు అర్థం కావడం లేదు. వారు ఇచ్చిన దానిలో ఏమైనా నిర్దిష్టమైన ప్రతిపాదనలు ఉన్నాయా? లేవు. ఇప్పుడు కోనేరు రంగారావుగారి కమిటి రిపోర్ట్ని సి.సి.ఎల్.ఏకి పంపించారు. వారు రెకమెండేషన్స్ చేశారు. వాటి మీద రెవెన్యూవారు కొన్ని రెకమెండేషన్స్ చేశారు. ఇవన్నీ కలిపి నివేదిక తయారు చేశారు. ప్రభుత్వానికి ఇచ్చారు. వారి వద్ద పెట్టుకున్నారు. మమ్ములను చర్చకు రమ్మంటారు. ఇది ఎక్కడ పద్ధతి? ఆ నివేదికని ఇక్కడ పెడితే సమగ్రంగా చర్చ జరుగుతుంది. ప్రభుత్వం ఏమి చేయదలచుకుంటే అది చెప్పడానికి వీలుంటుంది. ఆ రకంగా, కాకుండా ఇదివరకు చెప్పిందే మంత్రిగారు ఇప్పుడు చెప్పారు. శాసనసభలో ఇంతకుముందు చెప్పిన విషయాలను ఇప్పుడు నివేదిక క్రింద మంత్రిగారు ఇక్కడ మమ్ములను చర్చించమంటే, అది ఏమి ప్రయోజనకరంగా ఉంటుంది. నేను మొదట మంత్రిగారి దృష్టికీ, ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. అయినా మనం చర్చించాలి. కాబట్టి కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. గత రెండు మాసాలకు పైన రాష్ట్రంలో పెద్ద ఉద్యమం ఉధృతంగా జరుగుతోంది. అది ప్రభుత్వం దృ ష్టికి వస్తోంది. వాటిని అందరూ పరిష్కారం చేసే మార్గం కాకుండా, వేరే వేరే మార్గాలు ఆలోచిస్తున్నారు. అందువల్ల ఈ రోజు లక్షలాది మంది ఈ ఉద్యమాలకు వస్తున్నారు. ఎవరయినా ఊహించవచ్చు. మొదట ప్రభుత్వం అనుకొన్నది ఏమంటే, ఇదేదో మొదట సిపిఐ., లేక సిపిఐఎం., వామపక్షాల కార్యకర్తలు నలుగురు అక్కడకు వెళ్లి జండాలు పాతి వచ్చే మామూలు కార్యక్రమం అనుకోవచ్చు. అనుకున్నారు, కానీ అలా కాదు, అలా లేదు. వేలాది మంది ఎక్కడ పిలిపించినా, ఇదిగో బాబూ, అంటే జండాలు పట్టుకొని ఎవరు చెప్పినా వారు వస్తారా? రారు. ప్రజలలో ఉండే కోర్కె ఎంత లోతుగా ఉందో ప్రభుత్వం గమనించాలి. వారు స్వచ్ఛందంగా వస్తున్నారు. స్వచ్ఛందంగా వస్తున్నారు. మొత్తం మీద గ్రామసీమలలో ఉండే సాగుభూమి లక్షలాది ఎకరాల పైన వారు ఈ రోజు స్వాధీనం చేసుకొని జండాలు పాతి, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమి పంచమని గొంతెత్తి అరుస్తున్నారు.ఇది చిన్న విషయం కాదు. ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. కొత్తగా ప్రజలు కోరడం లేదు. మేమూ కోరడం లేదు. ప్రభుత్వం చెప్పిన విషయాలు. వారు ఏమి చెప్పారు, ఎన్నికల ముందు పాదయాత్రలో ఏమి చెప్పారు? ఇక్కడ వారు వెంటనే అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చెప్పారు? వారు చెప్పిన మాటలే. ప్రత్యేకంగా గొంతెమ్మ కోర్కెలు ప్రజలు కోరడం లేదు, అడగడం లేదు. అవి పేదలు అడగడం లేదు. ప్రభుత్వం గమనించాలి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మూడేళ్ల క్రిందట సి.పి.ఐ.యం., సి.పి.ఐ., ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లారు. అయ్యా, మీరు చెప్పారు. ఈ భూముల విషయం చూడండి, పరిష్కారం

చేయండి, పంపిణీ చేయండని చెప్పాము. ఆ తరువాత మావోయిస్టుల చర్చకూ వచ్చారు. వారి ప్రాధాన్యత కూడా భూమి సమస్యఅని చెప్పారు. అప్పుడు రంగారావుగారి కమిటి వేశారు, మంచిది.

మ. 12.20

కోనేరు రంగారావు కమిటి విషయం తరువాత చెపుతాను. దేవేందర్‌గౌడ్‌గారు పట్టణాల్లో ఉన్న పేదలు ఏ విధంగా అవస్థలు పడుతున్నారో తెలియజేశారు. వారికి గుడిసె వేసుకోడానికి స్థలం లేదు. పట్టణాల్లో ఉన్న పేదలు, గ్రామ సీమల్లో ఉండే పేదలు, మన దేశ పౌరులా, లేక విదేశీ పౌరులా అని అడుగుతున్నాను. మన దేశ పౌరులే అయితే, తల దాచుకోడానికి గుడిశ లేకుండా ఉంటే, ఇదేమైనా శ్రేయో రాజ్యమా అని అడుగుతున్నాను. పేద వారికి స్థలం ఇచ్చే అవకాశం ప్రభుత్వానికి లేదా. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించాలి. పాద యాత్రల సందర్భంగా రాజశేఖరరెడ్డి గారు చెప్పిన మాటలకు, ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చెప్పిన అంశాలను ఆధారంగా చేసుకొని పేద ప్రజలు తమకు భూమి వస్తుంది, ఇళ్ల స్థలాలు వస్తాయి, సాగు భూమి వస్తుందని అనుకొన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా ఏమీ చేయలేదు. వారి ఆశలన్నీ అడిఆశలయ్యాయి. పేదలు ఇళ్ల స్థలాలు కావాలంటున్నారు. ఖాళీ స్థలాలను చూపించి మరీ వారు ఇవ్వాలి అంటున్నారు. దీనికి ప్రభుత్వం ఎందుకో ముందుకు రాకుండా ఉంది. భూ ఉద్యమం ఉధృతంగా ముందుకు పోతోందే తప్ప ఎవరో ప్రేరేపిస్తే వచ్చింది కాదని తెలియజేస్తున్నాను. కొంత మంది నాయకులు అసలు మేము ఇళ్లే ఇస్తామంటే, ఇళ్ల స్థలాలు దేనికని అంటున్నారు. పేదవారికి మీరు ఇళ్లు ఇస్తామంటే తీసుకోవడానికి వారికి చేదా. మీరు ఇవ్వడం లేదు. స్థలమే ఇవ్వడం లేదు. మీరు ఇళ్లు ఇస్తారా. మీరు ఎప్పుడైనా పట్టణాల్లో ప్లాన్ చేశారా. మీకు ఉన్న స్కీమ్ అములు చేస్తున్నారా. ఇళ్లు ఇస్తామన్న మాట చెప్పారే కానీ ఇవ్వలేదు. వారు ఎండకి, వానకి తడిసి బ్రతుకుతున్నారు. వారికి వచ్చే రెండు, మూడు వేల రూపాయల జీతంతో వారు జావ, గంజి త్రాగి బ్రతుకుతున్నారు. మీ బ్రతుకింతే అని మీరు చెప్పదలచుకొన్నారా. పేదల గురించి ఏ ఏ పథకాలు ఉన్నాయో చెప్పండి. ఇళ్ల స్థలాలు కావాలని హైదరాబాద్‌లో లక్షన్నర మంది అప్లై చేసి ఉన్నారు. స్లమ్ డెవలప్‌మెంట్ స్కీమ్ క్రింద పట్టణాల్లో ఇళ్లు రాలేదు. ప్రత్యేకించి హైదరాబాదులో. హైదరాబాదు, విజయవాడలో, విశాఖపట్టణంలో జె.ఎన్.ఆర్.ఎమ్. క్రింద పనులు ఎక్కడ ప్రారంభమైనాయి. ఇళ్లు ఇస్తామంటే వద్దంటున్నారని మీరంటే అర్థం ఉందా. ఇటువంటి మాటాలు చెప్పి ఉద్యమంలోకి ప్రజలను రానీయకుండా చేస్తే ప్రజలు హర్షించరు. ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు మీరు చెప్పే మాటలను వినరు. లక్షన్నరమంది అప్లై చేసుకొన్నారు. రెండు లక్షల మంది దాకా ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. ఉద్యమాల్లో వీరంతా పాల్గొంటుంటే, వీరు అంటున్నారు, వీరంతా గ్రామాల్లో ఇందిరమ్మ పథకంలో ఇళ్లు తీసుకొని, మళ్లీ ఇక్కడకు వచ్చి ఉద్యమాల్లో పాల్గొంటున్నారని అంటున్నారు. దీనికేమైనా అర్థం ఉందా. ఆ పేదలపైన ఎంతటి అభాండాలు వేస్తున్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వద్దని ఆలోచన చేస్తే, అది ఊరికే పోతుందా ఆలోచించండి. 'రాజీవ్ గృహకల్ప' పథకం ద్వారా దిగువ, మధ్యతరగతి వారికి ఇల్లు కట్టుకొనే ఆస్కారం ఉందని అన్నారు. ఏమైంది ఈ రాజీవ్ గృహకల్ప పథకమని అడుగుతున్నాను. 65వేల ఇళ్లు హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కట్టాలని అనుకొన్నారు. ఇందులో నాలుగున్నర వేలుమాత్రమే కట్టారు. నాలుగున్నరవేల మందిని మాత్రమే పొండి అంటే, వారు పోవడానికి సిద్ధంగా లేరు. అక్కడ ఇరుకు గదులు ఉన్నాయి. పిల్లా పాపలతో పోయి ఎట్లా సర్దుకోగలము, ఉండగలమని అంటున్న సందర్భంలో మీరు ఈ పథకం ద్వారా కట్టిన ఇళ్లను వారికి ఎప్పుడు ఇస్తారు. మేము ప్రభుత్వానికి ఒక ప్రతిపాదని చేస్తున్నాము. రాష్ట్రంలో సమగ్రమైన హౌసింగ్ పాలసీ ప్రభుత్వానికి లేకపోతే, మీరు ఏమీ చేయలేరు. ఒక్కో రీతిగా వ్యవహారం చేస్తే సరిపోదు. సమగ్రమైన హౌసింగ్ పాలసీ ఉండాల్సిన అవసరం ఉంది. దానిని

నిర్ణయించండి. దాని ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా, పట్టణ ప్రాంతాల్లో హౌసింగ్ వ్యవహారం చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పథకంలో లబ్ధిదారులుగా లేని గ్రామాల వారిని ఉన్నట్లు చూపిస్తున్నారు.

CHAIRMAN: Ramaiah Garu, Short Discussion on the recommendations of 'Koneru Ranga Rao Committee'. I am just advising you not to address the housing issue.

శ్రీ పాటూరు రామయ్య :- షార్ట్ డిస్కషన్ కాబట్టి నేను షార్ట్ గానే చెపుతున్నాను. చిత్తురు జిల్లాలోని వాల్మీకిపురం మండలం ఉంది. అక్కడ ఇంపాలపల్లి అనే గ్రామం ఉంది. అది మన చీఫ్‌విప్‌గారి నియోజకవర్గం అనుకొంటాను. ఆ గ్రామమే లేదు. దానికి ఆ పేరు పెట్టి ఇందిరమ్మ పథకం క్రింద లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇదెక్కడిన్యాయం అండి. ఆ గ్రామమే లేదని చెపుతున్నారు. మొదట 210 మందికి ఇచ్చారుట, అటు తరువాత వెరిఫై చేసి వంద మందికి ఇచ్చారుట. లేని గ్రామానికి ఉన్నట్లు స్కీమ్‌ని ఎట్లా అమలు చేస్తారని కలక్టర్ గారు ఒక బృందాన్ని పంపించి వెరిఫై చేయించారు. ఈ విధమైన పరిస్థితులు ఉంటే, ఇళ్ల స్థాలాలు గానీ, లబ్ధిదార ఎల ఎంపికగాని చేస్తే ఎట్లా. సత్యవేడు నియోజకవర్గంలోని నాగులాపురంలో 726 వేల ఎకరాల భూమిని 30 సంవత్సరాల క్రితం అంటే 1977వ సంవత్సరంలో రెండు దఫాలుగా 250 కుటుంబాలకు పంచారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ఆ భూమి వారిదని అంటున్నారు. నాయకులు, ప్రభుత్వ ప్రతినిధులు ఉన్నారు. ఏమీ చేయలేదు. అటువంటి పరిస్థితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. పట్టణాలకు వస్తే కృష్ణా జిల్లాలోని గుడివాడ పట్టణంలో ఒక మఠం భూమిని తొందరగా ప్రభుత్వం పంచండి, పంచండి అంటున్నది. మమ్మల్ని నమ్మించడానికో ఏమిటో అర్థం కావడం లేదు. ఆ మఠం భూమిని రెండు వేల మందికి ఇస్తామని చెప్పారు. వెయ్యి మందికి అలాట్ చేశారు. వెంటనే బేస్‌మెంట్ వేసుకొంటే తప్ప మీకు సాంక్షన్ పట్టా ఇవ్వలేమని చెప్పారు. దాదాపు 30 వేల రూపాయలు ఖర్చు చేసి బేస్‌మెట్ వేసుకొన్నారు. ఆ భూమి కౌలుదారులదిట. ఎవరికో లీజ్‌కి ఇచ్చారుట. ఆ లీజ్ హోల్డర్స్ కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకొన్నారు. డబ్బు వెచ్చించి బేస్‌మెట్ వేసుకొన్న వారు ఇప్పుడు ఎక్కడకు వెళ్లాలి. వీరి విషయంలో ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా పేద ప్రజలు ,పట్టణ ప్రాంతాల్లో అవస్థపడే పరిస్థితి ఉంది. వీరికి ఇళ్లు ఎప్పుడు ఇస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది. ఇళ్ల లెక్కలన్ని తప్పకుండా మీరు ఆలోచన చేసి త్వరితగతిన ఒక పాలసి నిర్ణయం చేసి చేయాల్సిన అవసరం ఉంది. పట్టణాల్లో చూస్తే,832 మండలాల్లో, 142 పట్టణాల్లో, 10,108 ఎకరాల ఇళ్ల స్థలాల్లో 1,90,616 మంది పాల్గొన్నారు. ఆక్రమించుకొన్న 16,011 మంది అరెస్ట్ అయ్యారు. ఈ విధంగా లెక్కలు ఉన్నాయి. దాదాపు 40లక్ష ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని చెప్పారు. అందులో నాలుగు లక్షల ఎకరాలకు మేము నోటీసులు ఇచ్చామని అంటున్నారు. వారందరూ మూడు నెలల్లో ప్రకటించాలని మీరు చెప్పారు. దానికి వారేమీ చూసుకోవడం లేదు. మరి ఎంత మందికి నోటీసులు ఇస్తారో తెలియదు. నాలుగైదు నెలల్లో మూడు నాలుగు వేల మందికి నోటీసులు ఇస్తే , నోటీసులు ఇచ్చిన వారి భూములు ఎంతవరకు స్వాధీనం చేసుకొన్నారో, పేదలకు ఇచ్చారో చెప్పాలి.

మ.**12.30**

ఒక్కమాటు కాదు పేదలను ఎంత అపహాస్యం చేస్తున్నారు, ఎంత హేళన చేస్తున్నారంటే వాళ్లు గుడిసెలు వేసుకోవటానికి జాగా కావాలంటే మేం గుడిసెల రాజకీయం చేస్తున్నారంటున్నారు. గుడిసె రాజకీయాలు చేసినవారే మహానాయకులైన వారున్నారు. పేదల హృదయాలలో వుండిపోయారు. ఇది వరకు వెంకటస్వామి గారిని గుడిసెల వెంకట స్వామి అనేవారు. మేం పేదల పక్షాన వుండి మాట్లాడితే మాది గుడిసెల

రాజకీయమా? మరి మీది మేడల రాజకీయమా? ఆ విధంగా హేళన చేయటం మంచిది కాదు. గుడిసెలు మీరే వేయించండి. వాళ్ల ఓట్లు మీరే పొందండి. అలాంటి పేద వారికి గుడిసెల కోసం, జాగా కోసం మీరే పోరాడండి. పేదల పక్షాన నిలబడి వాళ్లకోసం జానెడు జాగా అడిగితే, సాగు భూమి అడిగితే అది అరాచకమా? మేం అరాచకం చేస్తున్నామని మాట్లాడతారా? ఎవరినైనా కొట్టామా లేక హింసించామా? చేసింది మీరు, కొట్టింది మీరు. మీరు మాట్లాడే మాటలు ఎట్లా అర్థం చేసుకోవాలో మాకు అర్థం కావటం లేదు. ఒక వైపు గౌరవ హోం మినిస్టర్ గారు మాది మావోయిస్టులు చేసే కార్యక్రమనుంటారు. పోలీసుల చేత అణగదొక్కించాలని చూస్తారు.మరోవైపు మాది బ్రహ్మాండమైన ఉద్యమం అంటారు. పోలీసు లాఠీలచేత పేద ప్రజలను కొట్టిస్తూ వుంటే ప్రభుత్వం ఆలోచించకుండా గమ్మున వుంటామంటారేమిటండీ? ఇట్లాండి కబుర్లు పేద ప్రజల పైన పడితే దానికి ఆ పేద ప్రజలకు కాని, ఉద్యమాలు చేస్తున్న మాకు కాని నష్టం కాదు. అది మీ ప్రభుత్వాకే నష్టం పేద ప్రజలపై జరుగుతున్న హింసను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఉండాల్సిన అవసరమున్నది. కాంగ్రెస్ వాళ్ల దేశవ్యాప్తంగా జరిపిన జరుపుతున్న హింసకు విక్టిమ్స్ మేమే. వేలాది మందిని జైళ్లలో పెట్టారు. వందలాది మంది కాల్చి చంపారు. అవన్నీ మరచిపోతామా?మీరు కూడా మరచిపోవద్దు. అందువల్ల ఏదో మీరు భూమి ఇస్తామంటే అంత తేలిగ్గా పేదలకు భూమి వస్తుందని మేం అనుకోవటం లేదు. అయినా భూమి ఇమ్మని కోరటం మా బాధ్యత. ఎందుకంటే మేం పేద ప్రజల తరఫున వున్నాం . కాబట్టి ఏదో ఒక పోరాటం ఇక్కడ తీసుకొచ్చి పేద ప్రజలకు భూమి ఇప్పించటానికి కృషి చేయటం మా బాధ్యత. మేం ఇప్పుడే చేయటం లేదు. మూడేళ్ల క్రిందట అంతకుముందు తొమ్మిదేళ్లు వాళ్లు వుంటున్నప్పుడు కూడా మేం కదలకుండా లేమే? ఉద్యమాలు చేయకుండా చేతులు ముడుచుకోలేదే? పోరాడకుండా లేమే? ఆ టైంలో కూడా భూపోరాటాలు చేసి నేను నెల రోజుల పాటు జైల్లో వున్నాను. ప్రపంచ బ్యాంకు అడ్జస్ట్‌మెంట్ లోన్ రాటానికి ప్రయత్నం చేస్తూ వుంటే అది రాష్ట్రానికి విపరీతమైన నష్టం, ప్రజలకు హాని జరుగుతుందని, వాటికి వ్యతిరేకంగా పోరాడాం. మీరు కాడా ఆ పోరాటంలో మాతో కలిశారు. ఆ రోజున మీరు ఇక్కడున్నారు. ఆ పోరాటాల ఫలితంగామీరు అక్కడ కూర్చున్నారు. ఇవ్వాళ మీరు అక్కడికి పోయి మేము వేరే వాళ్లను అక్కడ కూర్చోబెట్టటానికి ప్రయత్నిస్తున్నట్లు మాట్లాడుతున్నారు. మేం ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం వుంటే మమ్మల్ని వాళ్లను అక్కడికి తీసుకొచ్చిపెట్టటానికి మేం ఉద్యమాలు చేస్తున్నామని చెబుతున్నారు. మెడకాయ మీద తలకాయ వున్నవాళ్లు అనే మాటలేనా అవి? అట్లాంటి మాటాలు మీకు తగదు. కావాలంటే మీరూ ప్రజల పక్షాన నిలబడండి. ప్రజల దగ్గరకు వెళ్లండి.

(అధికార పక్షం వైపు నుంచి అంతరాయం )

మీరు అటువంటి మాటాలు మాట్లాడితే చాలా బోల్తాపడతారు. మీరు అటువంటి మాటలు మాట్లాడినట్లయితే వుయ్ ఆర్ రెడీ టు డిస్కస్...... వేదిక ఎక్కడో చెప్పండి. మేం వస్తాం. అంతే కాని మీరు వూరికే కబుర్లు చెబితే దేశమంతా చూస్తున్నారు మేధావులు, ప్లానింగ్ కమీషన్ మరియు అంతా చూస్తున్నారు. మీరు ఆ రకంగా మాట్లాడుతూ ఎవర్ని నమ్మిస్తారు? మీరు ఏ మాత్రం మాట్లాడలేరు. మీ మాటాలు వాదనకు నిలబడలేవు. అందువల్ల పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కాని, సాగు భూమి కాని ఇవ్వటానికి కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ విల్ లేదు. ఏమైనా అంటే మేమే చట్టాలు తెచ్చామంటారు. మరి చట్టాలు తెచ్చిన మీరు వాటిని అమలు చేయండి. ఆ చట్టాలైనా వూరికేనే వచ్చాయా? ఎన్ని లాఠీలు విరిగాయో, ఎంతమంది జైళ్లకు వెళ్లారో, ఎంతమందికి కాళ్లూ, చేతులూ విరిగాయో, ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో? ఆఉద్యమాల ఫలితంగా ఆచట్టాలు వచ్చాయి. 1973, 75లో వచ్చిన సీలింగ్ చట్టాలకు ఏగతి పట్టించారో అందరికీతెలుసు. ఆ రోజున 20 లక్షల ఎకరాల మిగులు భూములున్నాయన్నారు. తరువాత అది 10 లక్షలకు మరి కొంత కాలానికి 8 లక్షలకు

అవి దిగిపోయాయి. ఆ విధంగా మీరు అంతా నీరు కార్చి ఒక ఫార్స్ చేయటానికి ప్రయత్నిస్తున్నారు. అలాంటి మీరు అసైన్‌మెంట్ చట్టాన్ని అమలు జరుపుతారా? జరపండి. మంచిదే. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో 1977లో చట్టం తెచ్చామని గుర్తు చేశారు. సంతోషం. మరి అసైన్‌మెంట్ చట్టాలను చేయటానికి ముందుకొచ్చిన మీరు అసైన్డ్ భూములను పంచటమనేది ఆ చట్టానికి గుండెకాయ వంటిది. మరి దానిని అమలు చేయటంలో తూట్లు పొడిచారు. అసైన్‌మెంట్ చట్టాలను అమలు చేస్తూ ఆ భూములను పేదలకు ఇస్తారా? కాని మీరు ఆ చట్టానికి తీసుకొచ్చిన సవరణలు అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇవ్వటానికి వీలుగా లేవు. ఎక్కడ మీకు అవసరమో అక్కడ నోటిఫై చేస్తారు. ఎక్కడ మీకు కావలసిన వారు, పరిశ్రమాధిపతులు వున్నారో అక్కడ నోటిఫై చేస్తారు. ఆ విధంగా మీకు కావలసిన చోట నోటిఫై చేసుకునే ఆస్కారం ఆ సవరణల వల్ల వుంది. అందువల్ల మీరు తెచ్చిన గుండె కాయ వంటి చట్టానికి ఈ సవరణ తూట్లు పొడిచేలా వుంది. అందువల్ల మేము ప్రభుత్వం ముందు కొన్ని ప్రతిపాదనలు పెడుతున్నాము. మేమిచ్చే ప్రతిపాదనలను ఆమోదించండి. ఆ తూట్లు మీరు పూడ్చండి. ఆ సవరణలను ఉపసంహరించుకోండి. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను నిజమైన పేదలకు ఇచ్చే ఆలోచన చేయండి. అదేవిధంగా విజయవాడ, సింహాచలం లాంటి చోట్ల పేదలు ఆక్రమించుకొని గుడిసెలు వేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నదని నేను మనవి చేస్తున్నాను.
**మ.**12.40

రిజిస్ట్రేషన్ చేయడానికి ముందుకు రావడం లేదు. ఆప్రాంతంలో ఉండే వాటిని లొకేట్ చేసి రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ స్థలాల్లో ఇప్పటికే గుడిసెలు వేసుకున్న వారిని సర్వే చేసి అర్హులైన వారికి ఇవ్వాలని కోరుతున్నాను. నేను అనర్హులకు ఇవ్వమని అనడం లేదు. భూ ఉద్యమంలో పేదలను గుర్తిస్తున్నారు. సాగు భూమిని వెంటనే పేదలకు ఇవ్వాలి. గత రెండు, మూడు సంవత్సరాలుగా ఎమ్ఆర్ఒ, ఆర్‌డిఒ, కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఇందిరమ్మ పథకంలో అవినీతిని గురించి పుంఖాను పుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. దాని వల్ల ప్రజలకు ఆశించిన రీతిలో న్యాయం జరగడం లేదు. ఆ పథకాన్ని మూడు దశలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాని ఆ పరిస్థితులు అలా లేవే. ప్రజలు మా పాలిట ఇందిరమ్మ పథకం ఎందుకు వచ్చిందని బాధపడుతున్నారు. ఇళ్ల స్థలం ఇచ్చిన వారికి ఇల్లు కట్టలేదని ఆ స్థలాలను లాక్కుంటున్నారు. ఇందిరమ్మ పథకంలో ఐఎవై క్రింద రు. 25వేలు ఇస్తున్నారు. ఇందులో 80 శాతం సెంట్రల్ గవర్నమెంట్, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఆ విధంగా ఐఎవై క్రింద ఇవ్వకుండా ఇందిరమ్మ పథకంలో కలుపుతున్నారు. అందువల్ల జరిగేది 2006-7లో 1,39,914 మంది , 2007-8లో 1, 92,148 మంది అంటే సుమారు 148 కోట్ల ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు, వరద బాధితులకు చెందిన సొమ్మును నష్టపోయారు. వారికి రావలసిన ఐఎవైని ఇందిరమ్మ పథకంలో కలపడం వల్ల ఈ విధంగా అవుతుంది. ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ అనేది ఎక్కడ అమలు జరుగుతుంది? దానికి లక్ష రూపాయలు ఇస్తారు. 77 మున్సిపాలిటీలకు శాంక్షన్ చేశారని అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ అమలు జరుగుతుందా? ఆ డబ్బులు కూడా ఇందిరమ్మ స్కీమ్‌లో చేర్చి వారికి పురచేయి చూపించారు. అదైనా సక్రమంగా జరుగుతుందా చెప్పండి. ఈ ఇంటెలిజెన్సు వాళ్లు, విజిలెన్సు వాళ్లు విచారణ చేసి ఒక నిర్ధారణకు వచ్చారు. ఒకే ఇంటికి రెండు బిల్లులు ఇచ్చారండీ. పాత ఇంటికి రంగు వేయించి బిల్లు ఇచ్చారు. రేకుల షెడ్‌కు, పశువుల కొట్టానికి కూడా ఇళ్లు కట్టించామని బిల్సు ఇచ్చారు. బినామి పేర్లతో , శాశ్వతంగా వలసలు వెళ్లిన వారి పేరుతో బిల్సు ఇచ్చారు. రాజకీయ వివక్షతతో ఇల్లు నమోదు చేయకుండా అనర్హులైన వారికి ఇచ్చారు. కాంగ్రెసు పార్టీ ఎవరికి చెబితే వారికి ఇచ్చారు. ఆ విధంగా ఇందిరమ్మ పథకాన్ని అబాసుపాలు చేసే పని మీ వాళ్లే చేస్తున్నారు. దానిని కట్టడి చేయండి. రు. 2000 ఆదాయంనకు మించి ఉన్న

కుటుంబానికి కాంగ్రెసు పార్టీ వారికి రెండు ఇళ్లు ఇచ్చారు. దాని యొక్క ఆచరణ ఈ విధంగా ఉంది. దానిని సరిచేయకపోతే ఆ కార్యక్రమం ఇబ్బంది పెట్టే పరిస్థితి వస్తుంది. అదే విధంగా పట్టణాల్లో పేదలు, మధ్య తరగతి వాళ్ల గృహ అవసరాలకు సంబంధించి పట్టణ భూ వినియోగ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలి. దీనికి సమగ్రమైన పాలసీ తీసుకురావాలి. పట్టణ ప్రాంతాల్లో భూమిని ఎలా వినియోగించాలో ఆలోచించకుండా చేస్తే ఇలా జరగడానికి ఆస్కారం ఉంటుంది. భూ వినియోగ విధానాన్ని ప్రకటించవలసిన అవసరం ఉంది. రంగారావుగారి సిఫారసులు అమలు చేయాలని అనుకుంటున్నారు. వెంటనే ప్రారంభించవలసిన అవసరం ఉంది. రంగారావుగారి కమిటీ వాళ్లు ఒక సూచన చేశారు. The Land Committee knows with regret that the land administration for the last decades has gradually weakened to virtually a paralysis. అసలు భూ పరిపాలన విభాగం అనే దానికి పక్షవాతం వచ్చింది. దాని యొక్క చేయి, కాలు, నీరు ఆడదు. ఆ పరిస్థితులలో భూ పరిపాలనా వ్యవస్థ ఉన్నది. అంటువంటి వ్యవస్థను పెట్టుకొని ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంది. అందుకోసం స్వతంత్ర ప్రతిపత్తి గల భూ కమీషన్‌ను వేయండి. భూ సంస్కరణలు అమలు చేయడానికి దానికి ఒక మంత్రిత్వశాఖను, భూ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే ఏమైనా చేయడానికి వీలవుతుంది. ఆ విధంగా చేయకపోతే ఎలా సాధ్యమవుతుందో ఆలోచించండి. కమిటీ సిఫారసుల్లో చట్ట సవరణను ఉపసంహరించాలని చెప్పాను. అన్యాక్రాంతం అయిన అసైండ్ భూములను పేదలకు ఇవ్వడం లేదు. అసైండ్ భూములను తీసుకోవడానికి ఈ చట్ట సవరణ చేశారని ఉంది. 94 చట్టం ఉండగా దీనికి సవరణ ఎందుకు తెచ్చారో అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా వారి పొట్ట కొట్టడానికి తప్ప వేరొకటి కాదు. అసైండ్ భూములు తీసుకుంటున్నారు. పేదలకు ఇచ్చిన భూములను వారి దగ్గర నుండి ఏదైనా పర్పస్ ఉంటే దాని కోసం గవర్నమెంట్ తీసుకుంటుంది. కాని ప్రభుత్వం ఇచ్చిన అసైండ్ భూములను , అది వారికి సంబంధించినవి కావని అది ప్రభుత్వ భూమి అని వారికి నష్ట పరిహారం ఇవ్వకుండా, ఎందుకు నష్ట పరిహారం ఇవ్వాలని అంటున్నారు. అసైండ్ భూములకు నష్ట పరిహారం ఇవ్వలేదని హైకోర్టుకు వెళితే, వారికి కూడా నష్ట పరిహారం ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. కాని మ న ప్రభుత్వం దాని మీద సుప్రీం కోర్టులో అప్పీల్ చేసింది. ఆ అప్పీల్‌ను ఉపసంహరించుకుంటే వారికి నష్ట పరిహారం ఇవ్వడానికి స్కోప్ ఉంటుంది. ఆ విధంగా వారిని ఆదుకోవడానికి ఆస్కారం ఉంటుంది. అందుకని ఆ అప్పీల్‌ను ఉపసంహరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మ.12.50

అధ్యక్షా, ఇందిరమ్మ పథకం గురించి ఇందాకే చెప్పాను కదా. చాలా జరుగుతున్నాయి. వీటిని పరిశీలించడానికి మేము చాలా ఆలోచించే మీ ముందు పెడుతున్నాము. ఒక " ఓంబడ్స్‌మాన్ "ను ఏర్పాటుచేయాలి. ఇది మీకు అప్రతిష్ట కాదు. సి.యం., గారు రివ్యూ చేశారని మీరే చెబుతున్నారు. అక్రమాలు జరుగుతున్నాయని పత్రికలలో అంటున్నారు. అవి కొన్ని ప్రాంతాలలో జరిగాయి. రెండు దఫాలుగా జరిగినటువంటి, రేపు రాబోయే మూడవ దఫా ప్రారంభిస్తారు. ఇప్పుడు రెండవది జరుగుతుంది. ఈ రెండవ దఫాలో కూడా అక్రమాలు జరుగుతున్నాయి. రెండవ దఫాలో ఇరవై లక్షల ఇళ్లు కాదు, అదనంగా పది లక్షల ఇళ్లు చేర్చారు. అసలు గౌరవ ముఖ్యమంత్రి గారికే ఆశ్చర్యం వేసింది. ఇప్పుడు ఇన్ని లక్షల మంది ఎక్కడి నుండి వస్తారు. మేము చేసినవి కాదు, మీ వాళ్లు చేసినవే. అవన్నీ విచారించాలి. అంటే మీరు ''ఓంబడ్స్‌మాన్'' ను వేయండి. ఓంబడ్స్‌మాన్ అంటే ప్రత్యేక అధికారిణిని వేయండి. తేజావులాంటి వారు వున్నారు. నిక్కచ్చిగా వుండేటటువంటి వాళ్లను చేర్చాలి. ఓంబడ్స్‌మాన్‌ను వేయండి. ఆ విధంగా మీరు చేసినట్లయితే ఇందిరమ్మ

పథకంలోని లొసుగులు, లోటుపాట్లు ముందుకు వచ్చి, వాటిని సరిచేయడానికి మీకు ఉపయోగపడతాయి. ఇందిరమ్మ పథకంలోని లొసుగులను విచారించవలసిన అవసరం వుంది.

అదే విధంగా భూసంస్కరణలు అనేవి రెవిన్యూ శాఖలో భాగం కాకుండా చేయండి. తరువాత ఒక ప్రత్యేకమైన మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయండి. భూసంస్కరణల మంత్రిత్వ శాఖలు చాలా చోట్ల వున్నాయి. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా భూసంస్కరణలను చేసే దానికి ఒక ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయండి. అట్లాగే కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలుచేసే దానికి ఒక భూసంస్కరణ కమీషన్‌ను ఏర్పాటు చేయండి. ఈ రకంగా ఈ ఉద్యమంలో పెట్టిన కేసులన్నింటినీ కూడా మీరు ఉపసంహరించుకోండి, ఎత్తివేయండి. ఇప్పటికే చేశారు. సాధారణమైన ప్రజలు, కష్టజీవులు వచ్చి భూములు వున్నాయా, మాకు ఇవ్వండి, ఇక్కడ జాగా వుంది, మాకు ఇవ్వండి అని అడుగుతూ వుంటే వారి తరపున వున్న వారి మాడు పగలకొడుతున్నారు. నెత్తురు కారుస్తున్నారు పేదలు. జైళ్లలో పెడుతున్నారు. ఆ విధంగా కేసులు పెట్టి వున్నారు. ఈ కేసులన్నింటినీ ఉపసంహరించుకోండి. ఎత్తి వేయండి. అందువల్ల మీకేమీ ఇబ్బంది జరగదు. ఈ కేసులు ఎత్తివేయమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీ ముందు పెట్టిన కోర్కెలు, డిమాండ్స్ చాలా మంచి కోర్కెలని నా అభిప్రాయం. మీరూ ఆలోచించండి. మీకు చేయాలనేటటువంటి చిత్తశుద్ధి వుంటే భూములు పంచాలి. ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేటటువంటి చిత్తశుద్ధి వుంటే తప్పకుండా వాటిని ఆమోదించండి. ఆమోదించి, మీరు విరమించి ఇంత కాలంలో ఈ కార్యక్రమాన్ని మేము తప్పకుండా చేస్తామని ప్రకటించండి. ఒక ఆరు నెలలో, తొమ్మిది నెలలో, మూడు నెలలో ఈ లోపల ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేస్తామని చెప్పండి. ఇప్పటికే నాలుగు లక్షలు పంపిణీ చేశామని రెవిన్యూ మినిస్టరు గారు చెబుతున్నారు. కావచ్చు, వివాదంలోకి నేను వెళ్లడం లేదు. కాని ఎవరికిచ్చారండీ? ఎవరికంటే ఇంతకు ముందు సాగులో వున్న వారికి పట్టాలు ఇచ్చారు. ఆ సాగులో వున్నవాళ్లు పెద్దవాళ్లా, అర్హులా, కాదా? ఏమైనా ఆలోచించారా మీరు. ఏమీ ఆలోచించలేదు. అంతకు ముందు ఆక్రమించుకున్న వారికి పట్టాలు ఇచ్చారు. అది భూపంపిణీ అని అందామా? కొత్త పట్టాలు మీరు ఇవ్వలేదు. 15 శాతం మీరు ఇచ్చారు, 85 శాతం మీరు ఆ రకంగా పట్టాలు ఇచ్చారు తప్ప, పట్టాలు పంపిణీ చేశారు తప్ప కొత్తగా ఇచ్చినవి కాదు. అందువల్ల ఈ కార్యక్రమం అంతా కూడా చిత్తశుద్ధితో మీరు కొనసాగించాలంటే నేను పెట్టిన ప్రతిపాదనలను ఆమోదించండి. అట్లా ఆమోదించకుండా వుంటే మాత్రం పేదలు మాత్రం కదలకుండా వుండరు. దీనిని ఇంతటితో ఆపరు. ఉధృతంగా వారి ఉద్యమాన్ని, పోరాటాన్ని కొనసాగించి తీరతారు. మీరు దమనకాండ, జైళ్లు, లాఠీలు ప్రయోగించారంటే అవన్నీ అయ్యే పని కాదు. వాటితో మాత్రం వారి ఉద్యమాలు ఆపే పరిస్థితి ఏ గవర్నమెంటుకూ ఇంతకు ముందు లేదు, ఎప్పుడూ వుండబోదు. అందువల్ల పేదలు వాళ్ల పక్షానే వుంటారు. అందువల్ల మీరు ఎంత దమనకాండ ప్రయోగిస్తారో అంతగా ఈ ఉద్యమం ముందుకు పోతుంది తప్ప, వాళ్ల భూములు సాధించుకోడానికి ముందుకు వస్తారు, తప్పకుండా భూములు సాధించుకుంటారు తప్ప కదలకుండా వుండరు అనే దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అప్పుడు మమ్ములను నిందిస్తే ఉపయోగం లేదు. ఈ భూఉద్యమం అనేది ఏ పరిస్థితికి పోతుందనేది చాలా ఇన్సిడెంట్స్ వున్నాయి. అట్టడుగున వున్న ప్రజలకు కోపం వస్తే, ఆ కోపం కట్టలు తెగితే ఏ విధంగా వుంటుందో మీరు ఆలోచించవలసిన అవసరం వుంటుంది. అందువల్ల ఈ భూపంపిణీ అనేది చాలా సమంజసమైనది. సామాజిక న్యాయంతో కూడుకున్నది. నేను చెప్పిన ఈ సూచనలు ఆమోదించి, ఈ భూమి పంపిణీకి ఒక కాలం పెట్టుకొనేదానికి ముందుకు రావాలని చెప్పి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): ఈ రోజు భూముల పైన చర్చ ముఖ్యమైన అంశము పైన జరుగుతుంది. ఈకాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి నుండీ పేదవారికి భూములు పంచాలని, భూమి వుంటేనే వారికి హోదా వస్తుంది, వారికి గౌరవం వస్తుంది అని అంటుంది. మామూలుగా మనం పల్లెలకు వెళ్లినప్పుడు ఏమీ లేనివాళ్లు చెప్పే మాట అడవిలో నాకు చేను లేదు, ఊరిలో నాకు ఇల్లు లేదనే సామెతను మామూలుగా వాడతారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కి సంబంధించి ఎక్సెస్ ల్యాండ్స్‌ని మొట్టమొదటగా తీసుకువచ్చింది. అప్పుడు పి.వి. నరసింహారావు గారు పెద్దయెత్తున ఇందిరాగాంధీ గారి ఆదేశాల మేరకు ఇక్కడ చేయడం జరిగింది. వాస్తవమేమిటంటే ఈ మధ్యలో ఎక్సెస్ ల్యాండ్స్ వీటితో దారి తప్పిన మాట వాస్తవం. వీటి గురించి మనం ఆలోచన చేయవలసిన అవసరముంది. ఈ రాష్ట్రములో ఎంత భూమిని పేదలకు ఇచ్చారనేది స్పష్టంగా మనం ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఖచ్చితంగా వుంది. ముఖ్యంగా భూమి కూడా ఒక్క ఎకరా, రెండు ఎకరాలు ఇస్తే సరిపోదు. సారవంతం చేయాలి, దానికి నీరు కావాలి. కరెంటు అయితే ఉచిత కరెంటు ఇస్తున్నాము. జలయజ్ఞంలో వాటిని ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఇందిర ప్రభ ద్వారా ఇచ్చిన భూములను సాగుకు అనుకూలంగా రైతుకు ఉపయోగకరంగా వుండే దానికి ఈ ప్రభుత్వం చేస్తుంది. వాటితోబాటు గొర్రె గాని, బర్రె గాని ఆ కుటుంబానికి ఇస్తే వారి జీవనాధారానికి బాగుంటుందనేది ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. వీటితోబాటు పావలా వడ్డీ క్రింద మహిళలకు డబ్బులు ఇస్తున్నారు. ఒక గొర్రెనో, బర్రెనో పెట్టుకోడానికి వారి ఇన్‌కం జనరేషన్‌కి ఉపయోగకరంగా వుండేదానికి చేస్తున్నాము. ఈ భూములలో సర్‌ప్లస్ ల్యాండ్స్ ఎన్ని వున్నాయి ఈరాష్ట్రములో? ఎన్ని ప్రభుత్వం తీసుకుంది అనేది స్పష్టంగా, ప్రజలకు అర్థం అయ్యే విధంగా ఖచ్చితంగా చెప్పవలసిన అవసరం వుంది. ఇప్పటివరకూ ఏవైతే సర్‌ప్లస్ ల్యాండ్స్ వున్నాయో, 8 లక్షల 42 వేల ఎకరాలు వున్నాయని తేల్చడం జరిగింది. వీటిలో 6 లక్షల 51 వేల ఎకరాలు పొసెషన్‌లోకి తీసుకోవడం జరిగింది. ఈ 6 లక్షలా 51 వేల ఎకరాలలో వ్యవసాయానికి అనుకూలంగా వుండే భూమి 5 లక్షల 85 వేల ఎకరాలు డిస్ప్యూట్ చేయడం జరిగింది. వీటిని దగ్గర, దగ్గర 4 లక్షల 43 కుటుంబాలకు ఇవి ఇవ్వడం జరిగింది. ఇదేగాక హౌస్ సైట్స్‌కి ఒక మూడు వేల ఆరువందల ఎకరాల ఎక్సెస్ ల్యాండ్స్‌లో ఇవ్వడం జరిగింది. అంటే ఒక అరవై వేల మందికి ఇంటి పట్టాలు ఈ భూములలో ఇవ్వడం జరిగింది. ఇవన్నీగాక లిటిగేషన్‌లో వున్న భూమి ల్యాండ్ సీలింగ్‌లో సర్‌ప్లస్ అని చెప్పిన భూమి, లిటిగేషన్ వుండేది 1 లక్ష 15 వేల ఎకరాలు వుందని అధికారుల అంచనా. ఇదిగాక మన రాష్ట్రంలో అదృష్టవశాత్తూ ప్రభుత్వానికి పెద్దయెత్తున భూమి వుంది. కాబట్టి అసైన్డ్ ల్యాండ్స్ క్రింద 2004 వరకూ 43,44 లక్షల ఎకరాలు ఈ ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం చాలా కొద్దిగా ఇచ్చి వుంటుంది. 98 శాతం కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ భూములు పంచడం జరిగింది. వీటిలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 4 లక్షల 37 వేల ఎకరాలు మూడు కంతులలో ఇవ్వడం జరిగింది. నాల్గవ కంతుకు రెడీ అయ్యారు. రెవిన్యూ డిపార్టుమెంట్ ఒక 30 వేల ఎకరాల వరకూ వీళ్లు సేకరించారు. ఇంకా ప్రయత్నం చేస్తూ వున్నారు. ఇదీ పరిస్థితి.

మ.1.00

వీటిలో కూడా ఈ ఇచ్చిన 48 లక్షల ఎకరాలల్లో ఇప్పటికి ఈ రాష్ట్రంలో సర్‌ప్లస్ ల్యాండ్ కాక 10 లక్షల ఎకరాలు , 7 లక్షల 80 వేల ఎస్.సి. కుటుంబాలకు, 9 లక్షల 24 వేల ఎస్. టి . కుటుంబాలకు, 4,45 వేల ఎకరాలు 7 లక్షల39 వేల బిసి కుటుంబాలకు ఇతరులకు ఇవ్వడం జరిగింది. అంతా కలసి 48 లక్షల30 వేల ఎకరాలను 33,079 కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. ఇది ఎందుకు చెప్పవలసిన అవసరం వస్తావుంది అంటే మా మిత్ర పక్షం భూపోరాటం అని పెద్ద ఎత్తున చేశారు. దానికి మనకు ఏమి అబ్జక్షన్ లేదు. కాని ఒకసారి ఎంత భూమి ఇచ్చారో ప్రజలకు ఖచ్చింగా తెలియచేయవలసిన అవసరం వున్నది. పోయిన అసెంబ్లీ సెషన్సులో

కొంచెము చట్టం మార్చడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఇదే హౌస్‌లో ఒక హామీ ఇచ్చారు, ఏమని హామి ఇచ్చారు అంటే ఎంత ఎసైండ్‌భూములు లేకుంటే ఎక్స్‌సెస్ భూములు ఉన్నాయి. అది వేరే వాళ్లకి చేతులు మారింది, మారి వుంటే వాటిని వెరిఫై చేసి తీసుకుంటామని ఒక హామి ఈ హౌస్‌కి ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా అంటే పూర్తిగా 54 లక్షల ఎకరాలు పేదలకు ఇచ్చి వుంటే వాటిల్లో ఇప్పటికి వెరిఫికేషన్ అయి 3,4 మాసాలు అయినది. రెవెన్యూ డిపార్టుమెంటు పూర్తిగా 48 లక్షల ఎకరాలు ఫిజికల్‌గా వెరిఫై చేయడం జరిగింది. 5 లక్షల 15 వేల ఎకరాలు అర్హులకు పట్టాలు ఇచ్చారు, వారి నుంచి వేరే వాళ్ల చేతుల్లోకి పోయిందని వారు తేల్చడ ం జరిగింది. ఎన్ని చేశారు, ఏమి చేశారు అన్నారు, పార్టీ తరుపున నేను మాట్లాడుతున్నాను కాబట్టి స్పష్టంగా నేను చెబుతున్నాను, మళ్లీ మంత్రిగారు చెబుతారు.. 5 లక్షల 15 వేల ఎకరాలకు గాను 4 లక్షల ఎకరాలు వాలంటరీగా సరెండరు చేశారు. ఇది గాక 3 లక్షల 52 వేల ఎకరాలకు ప్రభుత్వం వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. 2 లక్షల55 వేల మందికి నోటీసులు రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి ఇవ్వడం జరిగింది. వీటిలో భూములు వేరే వాళ్లకు పోయి ఒర్జినల్ ఓనర్సు రెస్టోర్ చేసి వుండేది 11,800 ఎకరాలు దాక వాళ్లకి రెస్టోర్ చేయడం జరిగింది. ఇదిగాక ఒక 22 వేల ఎకరాలు పాతవారి నుంచి దొరక్కనో లేకనో వేరేకారణాలవల్ల ఎక్స్‌సెస్ ల్యాండ్ వుంటేనో వారి నుంచి తీసి కొత్త పాత వారికి కూడా 22067 ఎకరాలు ఇవ్వడం జరిగింది. పబ్లిక్ పర్పస్ రెజ్యూమ్ చేసింది 12 వేల ఎకరాలు దాకా వాటిలో రెజ్యూమ్ చేయడం జరిగింది. ఇవి అన్ని ఎందుకు చెబుతున్నాను అంటే ఫిగర్సు ట్యాలీ చేయవద్దు అండీ దయచేసి, ఒకరేమో ఒక ఎకరా కూడా ఇవ్వలేదు అంటారు, ఒకరేమో ఒక్క హౌస్ సైట్ కూడా ఇవ్వలేదు అంటారు. మీరు ఎన్ని చెప్పినా కూడా ప్రజలకు వాస్తవాలు తెలుసు. అసత్యాలు మీరు పల్కినా గాని ప్రజలు అంతా నమ్ముతారు అనుకుంటే అది పొరపాటు, మనకంటే తెలివైనా వాళ్లు ప్రజలు ఖచ్చితంగా గమనించాల్సిన అవసరం వున్నది. ఇంత పెద్ద భూపోరాటం జరుగుతావుంటే నేను అనుకున్నా మన సిపిఎం నాయకులు బాగా చేస్తున్నారు, పశ్చిమ బెంగాల్‌కు పోయి స్టడీచేసి వస్తే బాగుంటుందని మా ప్రభుత్వానికి కొన్ని సలహాలు ఇవ్వాలి, వారు చేసిన విధానాన్ని వారు ఏ విధంగా చేస్తున్నారు, మా ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తే బాగుంటుంది ఒక టీమ్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎలు, ప్రస్ వాళ్లను తీసుకొని పోయాము. అక్కడ గమనించవలసిన విషయం ఏమంటే ఇక్కడ 54 లక్షల ఎకరాలు మనం పేదలకు పంచాము, అక్కడ పంచింది 14 లక్షల ఎకరాలు, 14లక్షల ఎకరాలకు పైన పంచనే లే దు. ఆ 14 లక్షల ఎకరాలలో వాళ్ల హోల్డింగ్స్, మొన్న బి.వి. రాఘవులుగారు ఒక ప్రోగ్రాముకు వచ్చారు ఒక ఎకరం 12 మందికి ఇచ్చారు . నేను అనుకొనేది 30 సెంట్లు ఇచ్చారని, 30 సెంట్లు కాదు, 12 మందికి ఒక ఎకరం ఇచ్చామని చెబుతున్నారు. ఇక్క డ రెండు ఎకరాలు సరిపోదని నేను అనుకుంటున్నాను, 2 ఎకరాలు ఇచ్చినా కూడా బ్రతకలేని పరిస్థితి , పశ్చిమ బెంగాల్ అదృష్టం ఏమంటే నీరు బాగుంది, వారికి 2, 3 పంటలు పండే దానికి ఆస్కారం వున్నది. ప్రభుత్వం ఏమి చేయడం లేదు లిటిగేషన్సు అని ఇక్కడ కంటే పశ్చిమ బెంగాల్‌లో లక్షా 82 వేల ఎకరాలు లిటిగేషన్సులోవున్నది. కోర్ట్సు అనేది ప్రభుత్వం క్రిందకు రావు, దాని ప్రొసీజర్ వేరే, ఇక్కడ కంటే ఎక్కువ లిటిగేషన్ అక్కడ వుంటే ఆ సీరియస్‌నెస్ మీ ప్రభుత్వానికి ఆ ల్యాండ్ తీసుకొనే దానికి ఒకసారి మీరు ఆలోచన చేసుకోవాలి. లిటిగేషన్‌లో ప్రభుత్వం ఖచ్చితంగా అన్ని ఫైట్‌చేసి భూములు తీసుకోనే దానికి చేయవలసిన అవసరం ఖచ్చితంగా వున్నది. ఇప్పుడు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడారు ఒక్క హౌస్ సైట్ కూడా ఇవ్వలేదని అయ్యా మీరు ఒక సారి మా ప్రభుత్వం ప్రయారిటీస్ ఏమిటని? రామయ్యగారు చెప్పారు పాదయాత్రలో రాజశేఖర్‌రెడ్డిగారు భూములు పంచుతామని, ఇళ్లు ఇస్తామని మాట ఇచ్చారు, మళ్లీ మర్చిపోయారని, మేము మర్చిపోలేదు, ఒక పద్ధతి ప్రకారంగా, ఒక సైంటిఫిక్‌గా సాట్యురేషన్ విదానం తీసుకొని 1/3 వంతు విలేజస్‌ను తీసుకొని ఒక పద్ధతి ప్రకారం ఈ ప్రభుత్వం హౌస్ సైట్సు కాని హౌసెస్ కాని ఇస్తావున్నది. ఇది ప్రత్యేకంగా ల్యాండ్స్ గురించి హౌస్‌సెట్సు వరకే నేను కన్‌ఫైన్ అవుతాను. ఈ సంవత్సరం తీసుకున్న ఇళ్లు

అంటే ఇందిరమ్మ పథకంలోమొదటి సంవత్సరం తీసుకున్న ఇళ్లు 21లక్షల ఇళ్లు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు 3 సంత్సరాలు పూర్తి అయినది కాబట్టి మేము 18 లక్షల పూర్తి చేశాము . దీంట్లో మీకు డౌట్ అక్కరలేదు. ఈ సంవత్సరం అదనంగా 21 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయి, కళ్లు వుండే చూడలేకపోతే నేను ఏమి చేయలేను. వాస్తవాలను మీరు అంగీకరించుకుంటే మేము ఏమి చేయలేము, ప్రజలకు తెలుసు మేము ఏమి చేస్తున్నామో. వాస్తవాలను వక్రీకరించి చెప్పలేను, వాస్తవం ఏవిధంగా వున్నదో ఆ విధంగా చెబుతున్నాను నేను. వాస్తవాలను వక్రికరించే పద్ధతి మాది కాదు. మీరు వాస్తవాలను వక్రికరించినా కూడా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. ఇందిరమ్మ పథకంలో హౌస్ సైట్సును మూడు కేటగిరిలుగా చేశారు. ఈ కేటగిరిస్‌లో సొంతసైట్ వుంటే ఇళ్లు ఇవ్వడం లేక ఎవరి అనుభంలో వున్నదో వాళ్లకి పొసిషన్ సర్టిఫికెట్ ఇచ్చిన తరువాత ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

మ.1.10

వీటిలో కొన్ని ఇళ్లు ఇచ్చేవారికి సైట్సు కావలసినవి దగ్గర దగ్గర 4లక్షల 90 వేల వరకూ సైట్సు కొత్తగా కొనివ్వాలి. హౌస్ సైట్సు కొనడానికి రూ.500 కోట్లు బడ్జెటు పెట్టామని గమనించాలి. మీరు 10 సంవత్సరాలలో నూరు కోట్లు కూడా ఖర్చు చేయలేదు. మీరు మాట్లాడుతున్నారు. తెలుగుదేశం వాళ్లు ల్యాండ్సు గురించి, హౌస్ ల గురించి మాట్లాడితే హాస్యాస్పదం. ఈ 4 లక్షల 90 వేలల్లో నాకు తెలిసి, ఇప్పటికి అర్బన్ ఏరియాస్‌లో 40 వేల హౌస్ సైట్సు ఇంకా ఇవ్వాలి. రూరల్ ఏరియాస్‌లో 30 వేల నుంచి 35 వేల హౌస్ సైట్సు ప్రొక్యూర్ చేయాలి. దీనిలో రెండవ మాట లేదు. 21 లక్షల ఇళ్లల్లో 65 వేలు లేక 70 వేల ఇళ్లకు హౌస్ సైట్సు మేమింకా ఇవ్వాలి. దీనిలో 12,500 ఎకరాల పైన హౌస్ సైట్సు కోసం ఎక్వయిర్ చేయడం జరిగింది. డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇవన్నీ కూడా, రామయ్య గారూ, మీరు గమనించాలని కోరుతున్నాను. పొద్దున్న చూశాను, సిపిఎం నుంచి ఒకాయన నెత్తిన గడ్డి గుడిసె పెట్టుకుని కౌన్సిల్‌కు పోయారు. అయ్యా, వెస్టు బెంగాల్‌లో మీకు హౌస్ ప్రొక్యూర్‌మెంటు లేదు. కేవలం ఐవైై తప్ప, మీకు హౌసింగ్ ప్రోగ్రాం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పటి వరకూ కిరణ్‌కుమార్ రెడ్డి గారు చాలా మహా మేధావి అని ఊహించాను. ఎందుకంటే, బెంగాల్ చీఫ్ మినిస్టర్ ఇక్కడ లేరు. బెంగాల్ మినిస్టరు ఇక్కడ లేరు. ఆ ప్రభుత్వాన్ని రిప్రజెంట్ చేసే ఎమ్మెల్యేలు లేరు. మీరు మాట్లాడాల్సింది పార్లమెంటులో. పార్లమెంటుకు సంబంధించి మీరు అధికారంలో ఉన్నారు. బెంగాల్ నుంచి గెలిచిన కమ్యూనిస్టు ఎంపిలు మిమ్మల్ని బలపరిస్తేనే మీరు కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని మోస్తూ అధికారంలో ఉన్నారు. గాజుకొంపలో ఉండి రాళ్లు వేస్తే అది ఎంత అజ్ఞానం? అక్కడ, ఇక్కడ భూసంస్కరణలకు సంబంధించి 6 సార్లు అధికారంలోకి వచ్చారు. మొన్న మునిసిపాలిటీలను పోగొట్టుకున్నారు. గ్రామ పంచాయతీలను పోగొట్టుకున్నారు. వాళ్లు నిన్న గాక మొన్న వచ్చి పోగొట్టుకున్నవి రాబట్టుకున్నారు. మీరు ఆకాశం మీద ఉమ్మి వేస్తే ఎట్లా? కౌన్సిల్‌కు సంబంధించి మీ వాళ్లున్నారు. అక్కడ మాట్లాడండి. దానికి సమాధానం చెబుతారు. భూమికి సంబంధించి చర్చిస్తారు. కమ్యూనిస్టుల గురించి మాట్లాడే అర్హత మీకెక్కడిది? 10 లక్షల ఎకరాలను పంచి, 4 వేల ప్రాణాలను బలిదానం చేసిన చరిత్ర కలిగిన వారసత్వం మాది. మీరేం చేస్తారు? మేము గుర్తించడం లేదు అని చెప్పండి. మీ పోరాటం తప్పు అని చెప్పండి. కాని ఇది కాదు మాట్లాడాల్సింది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, నేను ఎందుకు మాట్లాడవలసి వచ్చిందంటే, నేను వెస్టు బెంగాల్ పోకముందు 30 సంవత్సరాలున్నారు, ఇక్కడింత పెద్ద పోరాటం చేస్తున్నారు, ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చారేమో

అనే అభిప్రాయంతో పోయాను. అక్కడ 80 శాతం గుడిసెలే. నో హౌసింగ్ ప్రోగ్రాం. కేవలం ఐఎవై తప్ప స్వంత ప్రోగ్రాం లేదు ప్రభుత్వానికి. ఎందుకు చెప్పాల్సివస్తోందంటే, అధికారంలో ఉంటే పేదవాళ్లు గుర్తుకు రారు. ప్రతిపక్షంలో ఉంటే గుర్తుకు వస్తారని అడగాల్సి వస్తోంది. మీరు 30 సంవత్సరాలలో కట్టిన ఇళ్లు కేవలం ఐఎవై తప్ప, ఇంకో ఇల్లు లేదు. 60 లక్షల 47 వేలు కట్టారు, 30 సంవత్సరాలలో. మేము 3 సంవత్సరాలలో ...

( శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ నాగం జనార్దన రెడ్డి ల నుంచి అంతరాయం)

ఎందుకు చెప్పాల్సివస్తోందంటే, పార్టీ విధానాలు. నేషనల్ పార్టీ. 30 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్నారు. పొలిటికల్ మేనేజ్‌మెంటు బ్రహ్మాండంగా ఉంది. మా ముఖ్యమంత్రి గారికి మేము సజెస్టు చేస్తున్నాము. ప్రభుత్వం లేదక్కడ. కేవలం పొలిటికల్ మేనేజ్‌మెంటు. పార్టీయే ప్రభుత్వాన్ని మేనేజ్ చేస్తోంది. మమ్మల్ని కూడా అట్లా చేయమని మేము అడుగుతున్నాం. కార్యకర్త నుంచి మండల నియోజకవర్గం వరకూ అంతా పార్టీ మయం. నో గవర్నమెంట్.

దీనిలో పెద్ద ఎత్తున హౌసింగ్ ప్రోగ్రాం చేస్తున్నాము. హౌస్ సైట్స్, హౌసింగ్ ప్రోగ్రాం పెద్ద ఎత్తున ఎందుకు చేస్తున్నామంటే, అన్ని మౌలిక సదుపాయాలూ దీనిలో కల్పించాలని. ఎలక్ట్రిసిటీ గాని, త్రాగునీరు గాని, మిగతా రోడ్సు గాని, డ్రెయిన్ గాని అన్నీ కాంప్రెహెన్సివ్‌గా ఒక కాలనీని డెవలప్ చేసి అన్ని సదుపాయాలూ ఉండాలనే ఉద్దేశ్యంతో చేయడం జరుగుతోంది. స్కూలింగ్, అంగన్‌వాడీ సెంటర్సు అన్నీ కూడా ఏర్పాటు చేయాలని.

నేను కొద్దిగా మాట్లాడితేనే ఉలిక్కిపడుతున్నారు. నేను వేరే మాట్లాడితే ఇక్కడ ఉండలేరు మీరు.

(శ్రీ పి. రామయ్య నుంచి అంతరాయం)

అధ్యక్షా, మేము పోరాటానికి వ్యతిరేకం కాదు. ప్రభుత్వాలు ఏవైనా పొరబాట్లు చేస్తే ప్రతిపక్షంలో వారి బాధ్యత ఏమిటంటే, దానిని ఎత్తి చూపించి, ప్రభుత్వాన్ని సరైన మార్గంలో వెళ్లమని చెప్పడం. ఒక అపోజిషన్ ఫెయిల్ అయింది. మీరైనా ఈ ప్రభుత్వాన్ని ...

శ్రీ పి. రామయ్య : అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. నేను తమ ద్వారా చెప్పేది, మీరు వెస్టు బెంగాల్ అడ్మినిస్ట్రేషను గురించి, వాళ్ల పరిపాలన తీరు గురించి, వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీరు చర్చించదలచుకుంటే, మాకేం అభ్యంతరం లేదు. చర్చకు పెట్టగలరా? పెట్టండి. ఎక్కడో పార్లమెంటులో చెప్పాల్సిన ఒక విషయం, ఒక రాష్ట్రం గురించి ఇక్కడ మాట్లాడటంలో అర్థం ఉందా? చర్చ పెట్ట దలచుకుంటే పెట్టండి. మేము ఏం చేశామో చెబుతాము. అక్కడ ఇళ్లు లేవట. లేకపోతే ఎక్కడ ఉన్నారు? అయితే మీరు ఇక్కడ ఇళ్లు క్యాన్సిల్ చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నాకు అర్థం అయింది ఏమిటంటే, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పింది, వారు ఆందోళన చేయడం జరిగింది. ఆ పార్టీ ఎక్కడా అధికారంలో లేని పార్టీ కాదు. గట్టిగా ఒక విషయం ప్రభుత్వానికి చెబుతున్నారు. రామయ్య గారు చెప్పింది, పెద్దలు చెప్పింది, మీకిది మంచిది కాదు, బీదలు వ్యతిరేకిస్తారు, కూలగొట్టేస్తారు అని. ఆ విధంగా అనేటప్పుడు, అలాంటి పని మీరు చేసి, ఆ పని చేసి సక్సెస్‌ఫుల్‌గా చేయగలిగామని న్యాచురల్‌గా అధికార పార్టీని కోరతారు. అలాంటి ఆలోచనతోనే మేము వెస్ట్

బెంగాల్ వెళ్లడం జరిగింది. రామయ్య గారు పెద్దలు, వారంటే నాకు చాలా గౌరవం. ఇందిరమ్మ ఇళ్లలో ఇళ్లు ఎంపిక చేసినపుడు రాజకీయంగా చేస్తున్నారని చెప్పారు. అసలు రాష్ట్రంలో గడచిన 50 సంవత్సరాలలో ఒక ప్రభుత్వ పథకంగా కులం గాని, మతం గాని, రాజకీయ పార్టీ గాని, ధనం గాని, కండబలం గాని, ఏ చొక్కా వేసుకున్నారని గాని, ఇంటి మీద ఏ జెండా ఎగరేశారని గాని చూడకుండా ఇచ్చే విధానాన్ని మొట్టమొదటిసారిగా రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ప్రవేశ పెట్టారు.

మ.1.20

ఇంతవరకూ ఈ రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి ఉందంటే, అది అందరికి తెలుసు. మేము నిస్సహాయులం, మాకు కులం లేదు. కండబలం లేదు, మేము ఓట్లు వేయించలేమనే పరిస్థితి రాష్ట్రంలో ఉండేది. నేడు రాష్ట్రంలో పేదలను ఎంపిక చేసే ప్రక్రియ ఆదర్శంగా ఉంది. దీనిని తప్పు పట్టడం చాలా అసందర్భంగా ఉంది. నా అభిప్రాయం, మీరు ఆందోళన చేయండి, మరింత బాగా చేయాలని ఆందోళన చేయండి, మాకు అభ్యంతరం లేదు. వారి ఆలోచనలను మేము బలపరుస్తున్నాము. వారు కోరినంతగా మేము బాగా చేయాలని చెప్పమనండి. వారు కోరిన ప్రతీ అంశాన్ని ప్రభుత్వం అంగీకరించింది. వారు కమిటి వేయండని అన్నారు. కోనేరు రంగారావుగారి కమిటిని వేయడం జరిగింది. అనేక ప్రోగ్రామ్స్‌ని టేకప్ చేయాలని చెప్పినప్పుడు ప్రతీ అంశాన్ని ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తూనే ఉంది. వారు ఏదైనా అంశాన్ని చెప్పినప్పుడు వారి పార్టీ వారు అక్కడ అధికారంలో ఉన్నారని ఆ రాష్ట్రంలో బ్రహ్మాండంగా అది అమలు చేసి ఉంటారనీ, ఒక తట్టా, బుట్టా పట్టుకొని అసెంబ్లీకి వస్తే మేము ఇన్స్‌పైర్ అవుతామంటే, అక్కడ అది లేదు. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమం అందరికి ఆదర్శంగా ఉంది. ఇది ఎవరూ కాదన లేరు. లోపాలూ ఉన్నాయి. వారనేదేమంటే, ప్రోగ్రామ్‌లో కొంత మంది లబ్ధిదారులలో బోగస్ ఉండవచ్చు. కొంత మంది కట్టకుండా బిల్స్ తీసుకోవచ్చు. ఇంకా ఎంపిక చేయడానికి కొంత మంది మిగిలి ఉండవచ్చు. ఇది కేవలం అనేక మంది వ్యక్తులు నిర్వహిస్తున్న కార్యక్రమం. ప్రభుత్వ విధానాలను తప్పు పట్టడానికి ఈ రాష్ట్రంలో జరుగుతున్న కార్యక్రమాలు దేశంలో ఆదర్శంగా ఉన్నాయి. ఇది ఎవరూ కాదనలేరు. వారిని సూచనలు చేయమనండి. మేము స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎలా వీటిని ఎలిమినేట్ చేయాలో చెప్పమనండి. మేము తయారుగా ఉన్నాము. తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయవద్దంటున్నాను. వారి పార్టీవారు అక్కడ ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఇందాక కిరణ్‌కుమార్ గారు మాట్లాడిన దానిలో తప్పు ఏమి ఉంది? ఇక్కడ మమ్ములను గట్టిగా దండించినా, జైలుకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. మాకు వారు జైలుకి వెళ్లాలన్న కోర్కె లేదు. వారి మీద కేసులు పెట్టాలనే కోర్కె లేదు. వారు అక్కడ ప్రాక్టికల్‌గా చేశారనేది చూడడానికి అక్కడకు వెళ్లినప్పుడు మన వద్ద నుండి విజిట్ చేసిన బృందానికి చాలా ఆశ్చర్యం కలిగించే విషయాలు తెలిసాయి. అంత మాత్రాన వారిని తప్పు పట్టడం లేదు. బహుశా, వారికి అక్కడ అమలు చేయడానికి ఇబ్బందులు ఉండవచ్చు. అదే విధంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వీరు చెప్పిన అంశాలు అమలుచేయడానికి సాధ్యమయినవి కొన్ని ఉంటాయి, సాధ్యం కానివి కొన్ని ఉంటాయి, ప్రభుత్వం కాదనడం లేదు. ఈ కార్యక్రమాలు మానలేదు. ఏనాడూ, ఇళ్ల సంగతి పట్టించుకోలేని పెద్దలు సైతం ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఒకవేళ ఈ రాష్ట్రంలో 50 లక్షల మంది ఇళ్లు లేని వారుంటే, ఇప్పుడు వారంతా కొత్తగా పుట్టుకువచ్చారా? ఈ మూడు సంవత్సరాలలోనే ఈ 50 లక్షల మంది ఉన్నారా? గడచిన 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న పెద్దలు ఒక్కరు కూడా వీరి గురించి అప్పుడు మాట్లాడలేదు. ఈ రోజు చాలా విలవిలలాడిపోతున్నారు. ఈవిధంగా మాట్లాడుతూ ఉంటే, బయట జనాలు మనలను చూసి నవ్వుకుంటున్నారు.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః ఎందుకు ఇది చెప్పవలసిన అవసరం వచ్చిందంటే, ఏదైనా కంపారిజన్ చేసినప్పుడు ఫలానావారు పొడుగ్గా ఉన్నారు కాబట్టి ఎవరు పొట్టిగా ఉన్నారో చూడాలికదా. మా ప్రభుత్వం చేయడం లేదంటరే అక్కడ ఏమి చేస్తున్నారనేది చెప్పకుండా ఉంటే సంపూర్ణంగా ఉండదనే ఉద్దేశ్యంతో చెప్పాను. వారు అపోజిషనల్ ఉంటే ఏ విధంగా రియాక్ట్ అవుతున్నారో, రూలింగ్ పార్టీలో ఉంటే ఏ విధంగా చేస్తారనేది తెలియచెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి ఇది చెప్పడం జరిగింది. ఇది పూర్తిగా దేశంలో 1.50 కోట్ల ఎకరాలు ఇస్తే, మన ఒక్కరాష్ట్రంలోనే 54 లక్షల ఎకరాలు ఇవ్వడం జరిగింది. 1/3వ వంతు ఉందని గమనించాలి. మనమే ఆలోచన చేసుకోవాలి. ఇదంతా మేము చేసినదే. ఇది ఎవ్వరూ ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఇలా ఉంటే, అంతా వేరే చేతుల్లో వెళ్లేది. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో క్రితం సంవత్సరం బడ్జెట్ సెషన్‌లో ఫిజికల్ వెరిఫికేషన్ మూడు, నాలుగు నెలల్లో జరిగింది. ఆ విధంగా ఎవరైనా చేశారా? నోటీస్ సర్వ్ చేశారా? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఈ విధంగా నోటీస్ సర్వ్ చేశారా? ఎంత మంది దగ్గర రెజ్యూమ్ చేశారు. ఒకసారి ఆలోచన చేయాలి. ఇక్కడ వారు మాట్లాడే ముందు అధికారంలో ఉన్నవారే. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ, ఒక్క ఇంటికి కూడా పక్కా పట్టా ఇవ్వలేదన్నారు. ఇవ్వకపోతే 21 లక్షల ఇళ్లు ఈ సంవత్సరం ఎలా కడుతున్నారు?

( అంతరాయం )

ఎవరు సత్యమో, ఎవరు అసత్యమో, నేనూ, వారూ చెప్పవలసిన అవసరం లేదు. చూసే ప్రజలకు తెలుసు. ఎవరు కాకి కబుర్లు చెబుతారో, ఎవరిది ఏ విధంగా ఉంటుందో అందరికీ తెలుసు. మాకొక అవకాశం ఉంది. మా దగ్గర పొరపాటు జరిగితే పొరపాటును సరిదిద్దుకునే ధైర్యం మాకుంది. అది వారికి లేదు. ముఖ్యంగా రంగారావుగారి కమిటి గురించి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏమైనా ఆ కమిటిని వేసిందాఅని నాకు సందేహంగా ఉంది. వారు దీనిని ఇంప్లిమెంట్ చేయాలని అంటున్నారు. మరి గడచిన 9 సంవత్సరాల్లో వారు ఈ కమిటిని వేయలేదే? ఖచ్చితంగా రంగారావుగారికి అభినందనలు తెలియచేయాలి. ప్రభుత్వం నుండి ఒక మంత్రిగారు రిపోర్ట్ ఇచ్చినప్పుడు మామూలుగా అన్ని అపోజిషన్ పార్టీలు అది బోగస్‌అనీ, సక్రమంగా లేదనీ, ప్రభుత్వానికి అనుకూలంగా ఉందనీ కామెంట్ చేస్తారుకానీ ఈ కమిటి రిపోర్ట్‌ను యునానిమస్‌గా ప్రతి ఒక్కరూ ఇంప్లిమెంట్ చేయాలనే కోరుతున్నారు. రంగారావు కమిటిని అభినందించాలి. ఎవరు ఈ కమిటిని వేశారు? మా ప్రభుత్వం వేసింది. ఎందుకు వేసింది. చిత్తశుద్ధితో పేదప్రజలకు సహాయం చేయాలనే, ఇప్పుడు భూములు పంపిణీ చేసిన దానికన్నా మెరుగుగా చేయాలి, వేరే వారి చేతుల్లోకి వెళితే మళ్లీ తీసుకోవాలి. కాంప్రహెన్సివ్‌గా ఒక డెవలప్‌మెంట్ పేదలకు చేయాలనే ఉద్దేశ్యంతో ఇది చేయడం జరిగింది. నన్ను మొన్న మంత్రిగారు పిలిస్తే వెళ్లాను. సిపిఐ., సిపిఐఎమ్., వారూ వచ్చారు. భూ పోరాటంలో వారు ఇచ్చిన అంశాలు, వారి రిజర్వేషన్ మంత్రిగారు చెబుతారు. ఒకటయితే వాస్తవం. హౌజింగ్‌కి సంబంధించి మొదటి ఫేజ్‌లో 'ఇందిరమ్మ ' పథకం క్రింద దాదాపు 70,000 హౌజ్ సైట్స్ ఇవ్వాలి. ప్రభుత్వం వెంటనే దీనిని చేయవలసిన బాధ్యత ఉంది. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని 15 లేక నెల రోజుల్లో పూర్తి చేయాలి. రెండవ ఫేజ్‌లో 20 లక్షల వరకూ ఇళ్లు మనం మళ్లీ టెకప్ చేయాలి. వాటిలో ల్యాండ్ అక్విజిషన్‌కి సమయం తీసుకుంటుంది. త్వరగా చేసే విధంగా ఈ ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు చేపట్టాలి. గ్రామ స్థాయిలో రెవెన్యూ సిస్టం అంతా కూడా బలహీనమయింది. వాటిల్లో భూములు డి.కె.టి., పట్టా మనకు ఎక్సెస్ ల్యాండ్ అమ్ముకుంటూ ఉంటే మనం ప్రేక్షక పాత్ర వహిస్తే ఎం.ఆర్.ఓ., ఆఫీస్‌కానీ, సబ్ రిజిష్ట్రార్ ఆఫీస్‌కానీ ఎక్కడ చూసినా రెవెన్యూ సిస్టం అంతా అస్తవ్యస్తమయింది. దీనిని సరిచేయవలసిన బాధ్యత ఉంది. పూర్తి వెరిఫికేషన్ అయిన తరువాత ఎం.ఆర్. ఓ., కార్యాలయంలో ఒక లిస్ట్ అసైన్‌మెంట్ ల్యాండ్స్‌కి సంబంధించి పెట్టవలసిన అవసరం ఉంది. దానిని సబ్

రిజిస్ట్రార్ కార్యాలయంలో పెట్టి పెద్దగా పబ్లిసిటీ ఇచ్చి మరొకసారి ఈ విధంగా జరగకుండా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అసలు ఎందుకు ఈ భూపోరాటం?

మ. 1.30

కాయలు ఉండే చెట్టుకే రాళ్లు పడతాయి ముందు ఎప్పుడూ మీరు చేయలేదు. చేసినా ఒక అర్థ రోజో, ఒక రోజో చేశారు. అది ఎందుకు చేశారంటే ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఇళ్లు, ఇంటి పట్టాలు, భూములు పంచుతున్నది అధికారంలోకి రావడానికి. మా సహాయం తీసుకున్నారు. కాంగ్రెసు పార్టీకి కీర్తి వచ్చే దానిలో మా సహకారం లేక పోతే వారు చేయలేరు. మేము వెనకపడుతున్నాము. మేము చెబితేనే ఈ ప్రభుత్వం ఈ భూములు ఇచ్చింది. మేము ఒత్తిడి పెట్టాము కాబట్టే ఈ పట్టాలు ఇచ్చారు. మేము ఒత్తిడి చేస్తున్నాం కాబట్టే ఇళ్లు తెస్తున్నాం అన్న ఒక అపోహను కలిగించడానికే. మీరు ఈ విధంగా చేశారని చెప్పడానికి. మీటింగులో మన మినిష్టర్ చెప్పారు. సిపిఎమ్, సిపిఐ పార్టీ గానీ ఎక్కడైతే జెండాలు తీసుకుని పోయి పాతారో, అవి ఎన్ని పంచగలిగామో, ఒక డిస్ట్రిబ్యూషన్ పెట్టి టైం పెట్టి పంచమని చెప్పడం జరిగింది. డిస్ప్యూట్ ల్యాండ్ తీసుకుని పంచడానికి వీలు లేదు. ప్రభుత్వం మీ మాదిరి జెండా పాతి చేయడం సాధ్యం కాదు. ప్రభుత్వానికి కొన్ని రూల్సు, రెగ్యులేషన్సు, పద్ధతులు ఉంటాయి. అపోజిషన్ పార్టీ అయితే అలా మాట్లాడటం కాదు. మేము కూడా అపోజిషన్ పార్టీలో ఉన్నాము. అప్పుడు ఒక విధంగా , ఏ విధంగా అయినా మాట్లాడవచ్చు. మంత్రులు అయినప్పుడు ఏ విధంగా చేయాలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా చేయాలో ఖచ్చితంగా ఒక విధానం , పద్ధతి ఉంటుంది. వాటిలో ప్రతి ఒక్కరికీ ఏదయితే పేద వారికి చెందాలో అది పేదవారికి చెందే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుంది. దానిలో రెండవ విధానం అన్నది లేదు.

CHAIRMAN: We will continue tomorrow.

The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 19th July, 2007.)